

రైతన్నలకు నేడు అందిస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీ,
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల
వడ్డీ రాయితీ మొత్తం రూ. 200 కోట్లను
బటన్ నొక్కి నేరుగా రైతన్నల ఖాతాల్లో
జమ చేస్తున్న గౌ॥ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త





రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ,
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ

గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ
పథకాల ద్వారా ఈ 3 ఏళ్ల 5 నెలల్లో
రైతన్నలకు జగనన్న ప్రభుత్వం
చేకూర్చిన లబ్ధి
రూ. 1,37,975.47 కోట్లు



epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA,NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-11-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 298, పేజీలు : 12 వెల : 6.50



## రైతన్నా, నేనున్నా.. హామీ ఇచ్చా, అమలు చేస్తున్నా...

రైతన్నలకు నేడు అందిస్తున్న "ఇన్ పుట్ సబ్సిడీ",
"వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ"

మొత్తం రూ. 200 కోట్లను బటన్ నొక్కి నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేస్తున్న
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..





ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే
నష్ట పరిహారం చెల్లిస్తామన్న మాట మరోసారి నిలబెట్టుకుంటూ..

## రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ

2022 జూలై-అక్టోబర్ మధ్య (ఖరీఫ్‌లో) కురిసిన అధిక వర్షాలు, వరదలకు
పంట నష్టపోయిన 45,998 మంది వ్యవసాయ, ఉద్యానవన రైతన్నలకు
రూ. 39.39 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని ఖరీఫ్ 2022 ముగియక ముందే
నేడు నేరుగా వారి ఖాతాలకు జమ..

నేడు జమ చేస్తున్న రూ. 39.39 కోట్లతో కలిపి జగనన్న ప్రభుత్వం
అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రకృతి వైపరీత్యాల వల్ల
పంటలు నష్టపోయిన 21.31 లక్షల మంది రైతన్నలకు అందించిన
మొత్తం ఇన్‌పుట్ సబ్సిడీ అక్షరాల రూ. 1,834.78 కోట్లు..

పంటలు వేసే ప్రతిసారి రైతన్న పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీల వలలో చిక్కకూడదన్న ఉద్దేశంతో
సన్న, చిన్నకారు రైతులతో పాటు వాస్తవ సాగుదారులకు పంట రుణాలపై వడ్డీ భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా..

వరుసగా మూడో ఏడాది

## వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు

రబీ 2020-21, ఖరీఫ్ 2021 లో రుణాలు తీసుకుని సకాలంలో
చెల్లించిన 8,22,411 మంది రైతన్నలకు రూ. 160.55 కోట్ల
వడ్డీ రాయితీ సొమ్ము వారి ఖాతాల్లో నేడు నేరుగా జమ..

గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ. 1,180 కోట్లు, నేడు అందిస్తున్న
రూ. 160.55 కోట్లతో కలిపి మన జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి
నుండి ఇప్పటి వరకు "వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు" క్రింద 73.88 లక్షల మంది
రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ. 1,834.55 కోట్లు..

ప్రకృతి విపత్తుల వల్ల
నష్టపోయిన రైతన్నలకు
సత్వర ఉపశమనం
కల్పిస్తూ గతంలో
ఎన్నడూ లేని విధంగా
ఏ సీజన్ లో జరిగిన
పంట నష్టానికి అదే సీజన్
ముగిసేలోగానే నష్ట
పరిహారం పంపిణీ..

### విపత్తుల సమయంలో జరిగిన నష్టానికి ఇప్పటివరకు జగనన్న ప్రభుత్వం రైతులకు అందించిన ఇన్‌పుట్ సబ్సిడీ...

| పంట నష్ట కాలం | పరిహారం అందించిన తేది | రైతుల సంఖ్య | పెట్టుబడి సాయం (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| 2019-20 (భారీ వర్షాలు) | 26th ఏప్రిల్, 2020 | 1.57 లక్షలు | 123.70 |
| ఏప్రిల్ - సెప్టెంబర్, 2020 (భారీ వర్షాలు) | 27th అక్టోబర్, 2020 | 1.74 లక్షలు | 146.24 |
| అక్టోబర్, 2020 (భారీ వర్షాలు) | 17th నవంబర్, 2020 | 1.97 లక్షలు | 132.63 |
| నవంబర్, 2020 (నివర్ తుఫాన్) | 29th డిసెంబర్, 2020 | 8.34 లక్షలు | 645.99 |
| సెప్టెంబర్, 2021 (గులాబ్ తుఫాన్) | 16th నవంబర్, 2021 | 0.35 లక్షలు | 22.10 |
| నవంబర్, 2021 (భారీ వర్షాలు) | 15th ఫిబ్రవరి, 2022 | 5.97 లక్షలు | 542.10 |
| 2018 (గత ప్రభుత్వం) లో తిత్లీ తుఫాన్ వల్ల నష్టపోయిన ఉద్యానవన పంటలకు అదనపు పరిహారం | 22nd జూన్, 2022 | 0.91 లక్షలు | 182.63 |
| జులై - అక్టోబర్, 2022 (భారీ వర్షాలు) | 28th నవంబర్, 2022 | 0.46 లక్షలు | 39.39 |
| మొత్తం సాయం | | 21.31 లక్షలు | 1,834.78 |



అన్నదాతలు
అధిక వడ్డీలతో అప్పుల
ఊబిలో కూరుకుపోకుండా
వారికి అండగా నిలుస్తూ,
ఈ-క్రాప్ డేటా ఆధారంగా
లక్ష రూపాయల లోపు
పంట రుణాలు తీసుకొని
ఏడాది లోపు తిరిగి
చెల్లించిన రైతన్నలకు పూర్తి
వడ్డీ రాయితీని క్రమం
తప్పకుండా అందిస్తున్న
జగనన్న ప్రభుత్వం..

### ఇది జగనన్న ప్రభుత్వం ఈ మూడేళ్ల ఐదు నెలల్లో రైతన్నలకు అందించిన సాయం...

| పథకం | రైతుల సంఖ్య (లక్షల్లో) | ఆర్థిక సాయం (రూ. కోట్లలో) |
|---|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా | 52.38 | 25,971.33 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 44.28 | 6,684.84 |
| ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) | 21.31 | 1,834.78 |
| ధాన్యం కొనుగోలు (నేటి వరకు) | | 48,793.87 |
| ఇతర పంటల కొనుగోలు (నేటి వరకు) | | 7,156.00 |
| ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ | | 27,800.00 |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ | | 2,647.00 |
| పగటి పూట 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపుకు.. | | 1,700.00 |
| శనగ రైతులకు బోనస్ | | 300.00 |
| సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి | 13.58 | 1,264.24 |
| ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | 0.32 | 85.47 |
| వైఎస్సార్ యంత్ర సేవా పథకం | | 690.87 |
| విత్తన సబ్సిడీ | 60.76 | 1,023.52 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు (మనం చెల్లించిన గత ప్రభుత్వ బకాయిలతో సహా ) | 73.88 | 1,834.55 |
| మనం చెల్లించిన గత ప్రభుత్వ ధాన్యం సేకరణ బకాయిలు | | 960.00 |
| గత ప్రభుత్వ కరెంటు బకాయిలు (మనం మన మీద వేసుకున్నది) | | 8,845.00 |
| గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు (మనం చెల్లించింది) | | 384.00 |
| మొత్తం సాయం | | 1,37,975.47 |

శ్రీ. కాకాణి గోవర్ధన రెడ్డి, వ్యవసాయ, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ శాఖామాత్యులు

| గత ప్రభుత్వం | మన ప్రభుత్వం |
|---|---|
| • అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. రైతన్నలు మధ్యదళారులు, క్షేత్రస్థాయి ఉద్యోగుల చుట్టూ ఏళ్ళ తరబడి తిరిగినా పరిహారం అందుతుందో లేదో తెలియని దుస్థితి.. కొన్ని సందర్భాల్లో పూర్తిగా ఎగ్గొట్టి, మరికొన్ని సందర్భాల్లో రెండు మూడు సీజన్ల తరువాతే సాయం అందించేవారు.. అదీ అరకొరగానే.. | • ఈ-క్రాప్ డేటా ఆధారంగా శాస్త్రీయంగా పంట నష్టాలు అంచనా.. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సోషల్ ఆడిట్ కొరకు రైతు భరోసా కేంద్రాల్లో లబ్ధిదారుల జాబితాల ప్రదర్శన.. గ్రామ స్థాయిలోనే రైతులు తమ వివరాలు చూసుకొని, పేర్లు లేకపోతే ఫిర్యాదు చేసుకొనే వెసులుబాటు.. వెరిఫై చేసి పొరపాటు జరిగితే సరిదిద్దే కార్యక్రమం .. |
| • 2014 ఖరీఫ్‌లో వచ్చిన కరువుకు నవంబరు 2015లో, 2015 కరువుకు నవంబరు 2016లో, 2016 కరువుకు జూన్ 2017 లో, 2017 కరువుకు ఆగస్టు 2018 లో, 2018 పెథాయి సైక్లోన్ నష్టాలకు ఫిబ్రవరి 2019 లో సాయం.. అదీ అరకొరగా... <br>• 2015 నవంబరు, డిసెంబర్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు జరిగిన రూ. 260.43 కోట్ల పంట నష్టానికి, 2018లో కరువు వల్ల ఖరీఫ్‌లో జరిగిన రూ. 1,832.28 కోట్ల పంట నష్టానికి, రబీలో రూ. 356.45 కోట్ల నష్టం అంటే మొత్తం రూ. 2,449.16 కోట్ల పంట నష్టానికి గాను అందించిన ఇన్‌పుట్ సబ్సిడీ "సున్నా".. | • ఏ సీజన్ లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా క్రమం తప్పకుండా ఇన్‌పుట్ సబ్సిడీ నేరుగా రైతన్నల ఖాతాల్లోనే జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం.. <br>• మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడేళ్ల ఐదు నెలల్లో 21.31 లక్షల మంది రైతన్నలకు అందించిన ఇన్‌పుట్ సబ్సిడీ రూ.1,834.78 కోట్లు.. |
| • కౌలు రైతులకు ఎలాంటి మేలు జరగలేదు.. | • ఈ-క్రాప్ డేటా ఆధారంగా శాస్త్రీయంగా పంట నష్టాలు అంచనా వేసి కౌలు రైతులతో సహా వాస్తవ సాగుదార్లకు లబ్ధి.. |
| • 2014 నుండి 2019 వరకు మొత్తం రూ.1,180.66 కోట్ల పంట రుణాల వడ్డీ రాయితీ సొమ్ము ఏటేటా బకాయిలు పెట్టిన వైనం.. పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన దుస్థితి.. | • గత ప్రభుత్వ బకాయిలతో కలిపి ఈ మూడేళ్ల ఐదు నెలల్లో 73.88 లక్షల మంది రైతన్నలకు వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల క్రింద అందించిన మొత్తం వడ్డీ రాయితీ రూ.1,834.55 కోట్లు.. |

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 28 నవంబర్, 2022 నాడు ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి "రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ". "వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ" ని వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్‌లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



మంగళగిరి జనసేన కార్యాలయంలో ఇప్పంటం బాధితులకు సహాయంగా చెక్కులు అందజేస్తున్న జనసేనాని పవన్ కల్యాణ్

## మోడీ ప్రశంస

≫ చారు. జి 20 లోగోతో పాటు సదస్సుకు మన దేశం అతిద్యం ఇవ్వడం గర్వించదగ్గ విషయమంటూ ఒక లేఖను ప్రదానికి పంపించారు. వచ్చే ఏడాది జి 20 సదస్సుకు భారత్ అతిథ్యమివ్వడం భారతీయులందరికి గర్వకారణమని లేఖలో పెర్కొన్నారు. తెలంగాణలోని సిరిసిల్లకు చెందిన నేత కళాకారుడు పంపిన జి 20 లోగోను పోటీ ద్వారా ఎంపిక చేశారు. హరిప్రసాద్ పంపిన లోగో అద్భుతమైన బహుమతిని అందుకోగానే ఆశ్చర్య పోయినట్లు మోడీ తెలిపారు. తెలంగాణలోని ఒక జిల్లాలో ఉన్న ఒక నేతన్న కూడ జి 20 లాంటి శిఖరాగ్ర సదస్సుతో ఎంతగా అనుసందానమయ్యాడో చూసి తాను సంతోషించినట్లు మన్ కీ బాత్‌లో ప్రకటించారు. ఇలాంటి పెద్ద సమ్మిట్‌ని దేశం నిర్వహించడం వల్ల హృదయం ఉప్పొంగిపోయిందని హరిప్రసాద్ లాంటి చాల మంది తనకు లేఖలు పంపినట్లు ప్రధానితెలిపారు. నేత కళాకారుడు వెల్లి హరిప్రసాద్ మగ్గంపై అనేక అద్భుతాలు సృష్టిస్తూ ముందుకు సాగుతున్నాడు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ హరిప్రసాద్ పంపిన జి 20లోగో అంశం ప్రస్తావించడంతో జాతీయ స్థాయిలో ఆయన ప్రతిభ మారుమోగుతోంది. జి 20 లోగో మూడు రోజుల పాటు శ్రమించి మగ్గంపై నేసినట్లు హరిప్రసాద్ తెలిపారు. ఇప్పటికే దబ్బనంలో దూరే చీర, సూదిలో దూరే చీరలను తయారు చేసి ప్రశంసలు అందుకున్నాడు. ప్రదాని హరిప్రసాద్ పేరు ప్రస్తావించడంతో బిజెపి నాయకులు ఆయనను సన్మానించడంతో పాటు అనేక మంది అభినందనలు తెలుపుతున్నారు.

హరిప్రసాద్‌ను సన్మానించిన బండి సంజయ్: జి 20 లోగోనునేసి ప్రధానమంత్రి మోడీతో ఆలోచనాత్మాకంగా పంచుకున్నందుకు నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్‌ను బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ ఘనంగా సన్మానించారు. నేత కళాకారుని నైపుణ్యాన్ని చూసి గర్వపడుతున్నట్లు సంజయ్ పెర్కొన్నారు.

## జి20సదస్సు

≫ సమస్యలపైన అయినాసుస్థిర అభివృద్ధి అంశంపై అయినా ప్రపంచదేశాలతో కలిసి భారత్ సమిష్టికృషిచేస్తుందన్నారు. ఈ సమస్యలన్నింటికీ భారత్‌వద్ద పరిష్కారాలున్నాయని మోడీ పేర్కొన్నారు. తెలంగాణలోని సిరిసిల్లా జిల్లానుంచి యెల్ది హరిప్రసాద్ అనే చేనేతన్న తన స్వహస్తాలతో తయారుచేసిన జి20 లోగోను తనకు అందచేసారని ఎంతో అపురూపమైన ఈ లోగో తయారుచేసిన హరిప్రసాద్ అభినందనీయుడని పేర్కొన్నారు. జి20 సదస్సు భారత్‌లోనిర్వహణ ఎంత ప్రతిష్టాత్మకమో తెలంగాణలోని ఒక జిల్లాలోని నేతన్నకు కూడా అవగాహణ పెరిగిందని నిజంగా ఎంతో అభినందనీయమని, శుభసూచకమని ప్రధాని పేర్కొన్నారు. జి20 దేశాల్లో అర్జంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేసియా, ఇటలీ, జసపాన్, కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలున్నాయి. అలాగే మన్‌కీబాత్‌లోప్రధాని భారతీయ సంగీతానికి ఉన్న శక్తిని వెల్లడించారు. భారత సంగీత పరికరాలను ఎన్నోదేశాలకు నేడు ఎగుమతి అవుతున్నాయని భారతీయ సంగీత సాంప్రదాయాలు ఎక్కడోఉన్న గుయానాలో కూడా ప్రకాశిస్తున్నాయని అన్నారు. అలాగే ప్రైవేటు రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపించడం ద్వారా అంతరిక్ష రంగంలోభారత్ చరిత్ర సృష్టించిందని అన్నారు.

# వైద్య రంగంలో సంస్కరణలు

≫550 రకాల మందులను వివిధ రకాల రుగ్మతల నివారణ దిశలో మందులను ప్రభుత్వాస్పత్రుల ఫార్మసీలో అందుబాటులోకి తీసుకుని వచ్చింది. విలేజీ క్లినిక్‌లనుంచి బోధనాస్పత్రుల వరకు పూర్తిస్థాయిలో మందులను వినియోగంలో ఉంచింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దాదాపు అన్ని ఆస్పత్రుల్లో నిర్దేశిత వ్యవధిలో కేటాయించిన మందుల బడ్జెట్‌ను అందజేయాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేరనే మాట రాకూడదన్నారు. వైద్యసేవలు అందడంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకూడదన్నారు. ఇక ఆస్పత్రుల్లో సమర్ధ వంతమైన ఔషధ నియంత్రణ కోసం, పరిపాలన కోసం రెండు కొత్త వెబ్‌సైట్లును అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు.. ప్రజా సంబంధాలుండే ఉద్యోగులు, సిబ్బందికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఆక్సిజన్ కాన్‌సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కోవిడ్ నివారణ చర్యల్లో భాగంగా కొనుగోలు చేసిన కాన్‌సన్‌ట్రేటర్లు. డీ–టైప్ సిలెండర్లు, ఆక్సిజన్ జనరేషన్(పీఎస్ఏ) ప్లాంట్ల నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. దీని కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు జిల్లాల వారికి ఆక్సిజన్ ఆక్సిజన్ ప్లాంట్లు నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. జిల్లా విస్తీర్ణం, ఆస్పత్రుల సంఖ్యను బట్టి తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. అలా నియమించే సిబ్బందికి అవసరమైన శిక్షణను అందించాలన్నారు. ఏపీఎంఎస్ఐడీసీలో ఇందు కోసం ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. శిక్షణ అనంతరం వీరిని ఆస్పత్రి మేనేజ్‌మెంటుకు అప్పగించాలన్నారు. ఆక్సిజన్ ప్లాంట్లు నిర్వహణకు సంబంధించి ఐటీఐ, డిప్లమో కోర్సులో ప్రత్యేకత కల్పించడం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఆక్సిజన్‌ప్లాంటు నిర్వహణ, ఎలక్ట్రికల్, ఏసీరిపేర్, ప్లంబింగ్‌తో పాటు ఇతర అనుబంధ వైద్య విభాగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులసేవల కారణంగా. ఆస్పత్రుల నిర్వహణ మెరుగ్గా ఉంటుందన్నారు. అంతేకాకుండా ఉద్యోగవకాశాలు మెరుగు పడతాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 2021 సెప్టెంబరు నాటికి నాడు, నేడు పనులన్ని పూర్తి చేయాలన్నారు. 2021 డిసెంబరునాటికి ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,. ఆస్పత్రులను ప్రమాణాలతో నడపడం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. ఆరోగ్యశ్రీ అమలు తీరును సీఎం జగన్ సమీక్షించారు. ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో లేకుండా తీసుకుంటున్న చర్యలపై ఆయన అధికారులను ఆరా తీసారు. ఆరోగ్య ఆసరా కింద ఇప్పటి వరకు 836 ప్రొసీజర్లుకు ఆర్ధికసాయం చేస్తున్నామన్నారు. అదనంగా 638 ప్రొసీజర్లుకు సాయంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. చికిత్స అనంతరం రోగి డిశ్చార్జ్ అయ్యే సమయానికి ఆరోగ్య ఆసరా అందుతుందన్నారు. నెట్ వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్య మిత్రలతో హెల్స్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. ఆరోగ్యశ్రీ హెల్ప్‌డెస్క్‌లు రోగులకు సంపూర్ణసేవలు అందించే విధంగా చూడాలని సిఎం జగన్ సూచించారు. అన్ని ఆస్పత్రుల్లో సీసీ కేమెరాలు తప్పని సరిగ్గా ఏర్పాటు కావాలని సీఎం జగన్ ఆదేశించారు. రోగుల పట్ల మనం సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద రోగుల నుంచి డబ్బు వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. డబ్బు వసూలు చేసిన ఆస్పత్రుల ప్యానల్ తొలిగించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే ఆస్పత్రులపైరోగికి అవగాహన కల్పించాలన్నారు. అంబులెన్స్‌ల నిర్వాహణ పూర్తి సమర్ధవంతంగా ఉండాలన్నారు. అంబులెన్స్‌లు కండిషన్‌లో ఉండేలా క్రమంతప్పకుండా పరిశీలించాలన్నారు.



ఆదివారం గోవాలో జరిగిన ఇఫి వేడుకల్లో పాల్గొన్న టాలీవుడ్ నటులు అడివి శేష్, తదితరులు

### ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్..

## ఆరుకు చేరిన మావోయిస్టు మృతులు

**బీజాపూర్, నవంబరు 27:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య ఆరుకు చేరుకున్నది. బస్తర్ ప్రాంతం లోని పోమ్రా..హల్లూరు అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. దాదాపు 50మంది నక్సలైట్లు ఆ ప్రాంతంలో సమావేశమైనట్లు పోలీసులకు సమాచారం అందడంతో సిఆర్‌పి ఎఫ్, జిల్లా రిజర్వ్ బలగాలు, సెంట్రల్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తుం డగా ఈ ఎదురుకాల్పుల ఘటన జరిగింది. మృతి చెందిన నక్సలైట్లలో మావోయిస్ట్ డివిజన్ కమిటీ సభ్యుడు మోహన్‌కడ్తి(40), మట్వారా ఎల్‌ఓఎస్ సభ్యుడు రమేశ్(32), మహిళా నాయకురాలు సుమిత్ర(28), మరో మహిళా మావోయిస్ట్, ఇంకో ఇద్దరు నక్సలైట్లు ఈ ఘటనలో మృతి చెందారు. మరి కొందరు గాయపడగా..వారిని మిగతా నక్సలైట్లు తమ భుజాలపై మోసుకెళ్లినట్లు భావిస్తున్నారు.

## రిపబ్లిక్‌డే ముఖ్య అతిథిగా ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్‌అల్‌ఫతాఎల్‌సిసీ

**న్యూఢిల్లీ, నవంబరు 27 :** జనవరి 26న ఢిల్లీలో జరగనున్న భారత గణతంత్ర వేడు కలకు ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ అల్‌ఫతా ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. విదేశీ వ్యవహారాలమంత్రి జైశంకర్ గత నెల 16న కైరోలో పర్యటించినపుడు అబ్దెల్ ఫతా ఎల్‌సిసి ని భారత్ రావాల్సిందిగా అధికా రికంగా ఆహ్వానించినట్లు విదేశాంగశాఖ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. రిపబ్లిక్ డే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ ప్రధాని మోడీ పంపిన ఆహ్వానాన్ని ఫతాకు జైశంకర్ అందించారు. గణతంత్ర వేడుకలకు ఈజిప్ట్ అధ్యక్షుడిని ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ఇదే తొలిసారి.

# రాష్ట్రపతి చేతుల మీదుగా ఏర్పేడు ఐఐటి!

## వచ్చేనెల 5న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము జిల్లా పర్యటన

**శ్రీకాళహస్తి, నవంబరు 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు వద్ద ఏర్పాటు చేసిన ఐఐటి విద్యాసంస్థలు జాతికి అంకితం చేయటానికి డిసెంబర్ 5న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రానున్నారని జిల్లా రెవెన్యూ అధికారులు ఆదివారం ఐఐటి పరిసరాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డి ఇతర అధికారులతో కలసి పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ ఐఐటి మంజూరు చేసారు. అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు, సంబంధిత శాఖ మంత్రి స్మృతి ఇరాని ఇక్కడకు వచ్చారు. ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో ఐఐటి విద్యాసంస్థలు ఏర్పడ్డాయి. ఇక్కడ సుమారు 560 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. సుమారు ఐదేళ్లపాటు ఐఐటి తిరుపతి సమీపంలోని ఓ ప్రైవేటు కళాశాల ఆవరణలో నిర్వహించారు.

**అందమైన క్యాంపస్:**
శ్రీకాళహస్తికి సుమారు 15కిలో మీటర్ల దూరంలోని ఏర్పేడు ధార్మిక కేంద్రానికి సమీపంలో 560 ఎకరాలలో ఐఐటి విద్యాసంస్థలను ఏర్పాటుచేసారు. యుద్ధ ప్రాతిపదికపై ఐఐటి భవన నిర్మాణం చేపట్టారు. ఇక్కడ మూడేళ్ల నుంచిఐఐటి తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విద్యాసంస్థలో సుమారు 500 మంది ఉద్యోగులు రెగ్యూలర్, తాత్కాలికం, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పని చేస్తున్నారు. ఇక్కడ తరగతి గదులతో పాటు చక్కటి ప్రయోగశాలలు, గ్రంధాలయాలు, విద్యార్థులకుహాస్టల్ సదుపాయాలు కల్పించారు. సుమారు 2500 మంది విద్యార్థులకు సరిపడ్డ మౌళిక సదుపాయాలతో భవన నిర్మాణాలు చేపట్టారు.

**జాతికి అంకితం చేస్తారా?**
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని ఏర్పేడుమండల కేంద్రానికి సమీపంలో ఏర్పాటు చేసిన ఐఐటిని జాతికి అంకితం ఇవ్వాల్సిఉంది. ఈ కార్యక్రమాలకు ఒక వేళ రాష్ట్రపతి తిరుపతి పర్యటనలో భాగంగా రప్పించుటకు అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజి, ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు స్థానిక అధికారులు పర్యవేక్షించారు.

**తిరుమల వెంకన్న దర్శనానికి రాష్ట్రపతి**
రాష్ట్రపతి ద్రౌపదీముర్ము డిసెంబర్ మొదటి వారంలోఏడుకొండల వెంకన్న దర్శనానికి విచ్చేస్తున్నారు. 15వ రాష్ట్రపతిగా జులై 25న ప్రమాణస్వీకారం చేసిన ముర్ము తొలిసారిగా ఆమె శ్రీవారి ఆశీస్సులందుకునేందుకు వస్తున్నారు. ఆమె పర్యటనకు సంబంధించి పూర్తి సమాచారం అధికారికంగా వెలువడకపోయినా అధికారులకు అందిన సమాచారంతో తిరుమల, తిరుపతిలో రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి అధికారయంత్రాంగం అప్రమత్తమైంది.

# రాప్తాడు రాజకీయం

≫ స్తుండగా వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు సికెపల్లికి రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీ కార్యకర్తలు కూడా సికెపల్లికి చేరుకోవడంతో టిడిపి, వైఎస్సార్సీ కార్యకర్తల మధ్య వివాదం చోటు చేసుకుంది. రెండు వర్గాలు సవాళ్ల ప్రతిసవాళ్లు కూడా చేసుకున్నారు. అయితే పోలీసు అధికారులు చాకచక్యంగా రెండు వర్గాలను చెదరగొట్టడంతో వివాదం సమిసిపోయింది. అదే సమయంలో పెనుకొండ డిఎస్పీ సికెపల్లికి చేరుకుని ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో టిడిపి నాయకులు పరిటాల సునీత, బికె.పార్థసారధి తదితరులు సికెపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఇదే సమయంలో సికెపల్లిలో జరిగే టిడిపి నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, రాయదుర్గం నుంచి బయల్దేరారు. ఈ విషయం రాయదుర్గం పోలీసులు తెలుసుకుని కాలవ శ్రీనివాసులును అరెస్టు చేసి సొంత పూచీ కత్తుతో విడుదల చేశారు. కాగా బత్తలపల్లి టీడీపీ నాయకుడు గంటాపురం జగ్గును సికెపల్లి పోలీసులు కోర్టుకు హాజరు పర్చగా కోర్టు రిమాండ్‌కు పంపింది.

**తల్లిని దుర్భాషలాడటం ఎంత వరకు సబబు : ఎంపి గోరంట్ల మాధవ్**
రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తల్లిని ఇష్టం వచ్చినట్లు గంటాపురం జగ్గు తిట్టాడని అలాంటి కిరాయి హంతకునికి మహిళ అయి ఉండి, మాజీ మంత్రి పరిటాల సునీత ఏవిధంగా మద్దతు ఇస్తుందని హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ విమర్శించారు. సాటి మహిళను విమర్శించినా పరిటాల సునీత, ఇతర టిడిపి మహిళలు వెనకేసుకు రావడం, సికెపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా చేయడం ఎంత వరకు సబబని ఎంపి ప్రశ్నించారు.

**పరిటాల సునీత, బికెలపై పోలీసులు సుమోటో కేసులు :**
సికెపల్లి పోలీస్‌స్టేషన్ దగ్గర ధర్నా నిర్వహించి పోలీస్‌స్టేషన్‌లోకి ఎవరూ రాకుండా విధులకు ఆటంకం కలిగించారన్న నెపం (పోలీస్ 30 యాక్ట్ ఉల్లంఘించారని)మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాలశ్రీరామ్, బికె.పార్థసారధిలపై సికెపల్లి పోలీస్‌స్టేషన్‌లో సుమోటో కేసు నమోదు. పోలీస్‌స్టేషన్‌లోకి ప్రజలు రాకుండా విధులకు ఆటంకం కలిగించారన్న కారణంతో ఈ కేసులు పెట్టినట్లు తెలుస్తోంది.

**ఎమ్మెల్యే సోదరులపై కేసులు నమోదు :**
రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరులు తోపుదుర్తి చందు, రాజశేఖర్‌రెడ్డిలపై సికెపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సికెపల్లికి చెందిన మరికొందరు వైఎస్సార్సీ నాయకులపై కేసులు నమోదు చేశారు. వైకాపా నాయకులపై కేసు నమోదులో కూడా పోలీసులు అనుకూలంగా వ్యవహరించారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. టిడిపి కార్యకర్త గంటాపురం జగ్గుపై దాడి చేసిన వైఎస్సార్సీ నాయకులపై బెయిలబుల్ కేసులు, అక్రమ అరెస్టు బాధితుడు జగ్గుపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టి జైలుకు పంపించారు. దీంతో డిసెంబర్ 9వరకు ధర్మవరం కోర్టు రిమాండ్ విధించింది.

# రాహుల్ బుల్లెట్ సవారీ

### ఇండోర్ పార్టీశ్రేణుల్లో ఉత్సాహం

**ఇండోర్, నవంబరు 27:** కన్యాకుమారినుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రలో ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహు ల్‌గాంధీ తనదైనశైలిలో ప్రజలను ఆకట్టుకుం టున్నారు. మొన్నటికి మొన్న రోడ్డుపై పుషప్‌లు చేసిన రాహుల్ నిన్న హర్యానా క్రీడాకారుడు కాంగ్రెస్‌నేతతో కలిసి మీసం మెలేసారు. ఇపుడు ఉత్సాహంగా బుల్లెట్‌బైక్ ఎక్కి రయ్‌రయ్ అంటూ దూసుకుపోయారు. యాత్ర ప్రారంభం అయినప్పటినుంచీ రాహు ల్‌ఫోటోలు సోషల్‌మీడియాలోహల్‌చల్ చేస్తున్నాయి. మధ్యప్రదేశ్ జోడో యాత్రలో ఆదివారం రాహుల్ మో ప్రాంతంలో రాయల్‌ఎన్‌ఫీల్డ్ బైక్‌ను నడుపుతూ కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్‌నింపారు. రాహుల్‌బైక్ నడుపుతుండగా పార్టీశ్రేణులు సెక్యూరిటీ సిబ్బంది అక్కడ పెద్ద ఎత్తున గుమికూడారు. వారిని సెక్యూరిటీ పక్క కు జరుపుతూ కనిపించారు. రాహుల్ ఎంతో ఉత్సాహంగా కాంగ్రెస్ యాత్రను కొనసాగిస్తున్నారు. ఆయనతోపాటు సామాన్యులేకాకుండా సెలబ్రిటీలుకూడా జతవుతున్నారు. రాహుల్ గాంధీ తనతో నడుస్తున్నవారిని ఉత్సాహపరుస్తున్నారు. గత సెప్టెంబరు ఏడున కన్యాకుమారిలో జోడోయాత్రను ప్రారంభించిన రాహుల్ ఏడురాష్ట్రాల్లోని 34 జిల్లాల్లో విజయవంతంగా పూర్తిచేసారు. రాహుల్ యాత్ర మధ్యప్రదేశ్‌లో కొనసాగుతోంది. 12 రాష్ట్రాలమీదుగా సాగుతూ కాశ్మీర్‌లో ముగుస్తుంది. ఈ యాత్ర సందర్భంగా మోడీసర్కార్‌పైనా, మోడీ పాలన వైఫల్యాలను, విధానాలను రాహుల్ తూర్పారబడుతున్నారు. స్థానిక ప్రజాసమస్యలను తెలుసుకుంటున్నారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:27/11/22

| DAY - SINGAM SERIES Dr No:162 | DAY - KUIL SERIES Dr No:162 |
|---|---|
| 1st Prize Rs.100000/- 786582 | 1st Prize Rs.100000/- 623965 |
| 2nd Prize Rs.7000/- 37517 | 2nd Prize Rs.7000/- 79073 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05362 09234 14804 37232 49910 | 07251 45582 60451 61521 71760 |
| 61314 83827 93634 95779 98922 | 74356 87988 88780 99734 99973 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2517 2951 3291 4643 4660 5739 6974 | 0537 4338 4660 5270 5312 6116 7334 |
| 9342 9779 9893 | 8597 8956 9855 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1096 1289 1699 1762 3103 4762 5270 | 0673 2374 2587 3003 3024 8976 9169 |
| 7738 8298 9713 | 9908 9923 9960 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 0806 2152 3625 5594 7293 8700 | 0024 1122 2952 4136 5705 6706 8698 |
| 0023 0817 2156 3693 5744 7308 8974 | 0107 1434 3207 4319 5961 6902 8701 |
| 0074 0914 2452 3787 5847 7395 9024 | 0169 1462 3316 4423 5962 7209 8842 |
| 0276 1071 2611 3877 5875 7524 9232 | 0245 1608 3354 4448 6072 7279 9033 |
| 0278 1139 2724 3918 6167 7550 9534 | 0290 2076 3363 4496 6086 7579 9046 |
| 0328 1196 2745 4183 6245 7652 9671 | 0302 2137 3375 4933 6114 7649 9119 |
| 0423 1247 2753 4350 6385 7832 9894 | 0306 2150 3394 4978 6134 7739 9468 |
| 0483 1368 2760 4661 6674 8159 9923 | 0385 2217 3568 5148 6239 7862 9532 |
| 0543 1427 3110 4721 6730 8344 9932 | 0388 2275 3643 5164 6268 7889 9605 |
| 0587 1431 3252 4755 6757 8351 9953 | 0522 2302 3659 5210 6350 7915 9976 |
| 0666 1462 3347 5037 6889 8414 | 0620 2427 3779 5281 6497 8068 |
| 0673 1984 3398 5178 7139 8433 | 0670 2504 3963 5341 6601 8319 |
| 0695 2010 3401 5240 7153 8558 | 0719 2591 3976 5454 6615 8387 |
| 0768 2013 3414 5292 7203 8597 | 0890 2708 4036 5647 6623 8452 |
| 0772 2027 3499 5543 7261 8623 | 1046 2800 4042 5677 6637 8497 |

### ROSA DEER SILVER SUNDAY
DrawDate on:27/11/22

| DAY - ROSA SERIES Dr No:162 | DAY - DEER SERIES Dr No:162 |
|---|---|
| 1st Prize Rs.100000/- 329418 | 1st Prize Rs.100000/- 467327 |
| 2nd Prize Rs.7000/- 55080 | 2nd Prize Rs.7000/- 41455 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00506 12403 23558 43622 48203 | 06676 09473 14836 32192 35393 |
| 49664 59087 75181 94584 99167 | 52301 52958 55698 95712 99638 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0025 5866 6059 7699 7860 9030 9156 | 1020 1095 1522 4676 5605 6605 7254 |
| 9210 9375 9391 | 7564 7701 8038 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1401 2052 2098 2270 2809 2899 4201 | 0673 1291 1628 3092 4369 4649 5148 |
| 6043 6510 8557 | 6649 7778 9196 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1661 3665 5363 6495 7763 8930 | 0119 1114 2163 4524 5856 6916 9060 |
| 0055 1717 4042 5393 6521 7917 8937 | 0130 1168 2490 4685 5952 7133 9078 |
| 0444 1750 4150 5419 6553 7948 9022 | 0227 1203 2572 4863 5968 7511 9103 |
| 0457 1786 4236 5461 6778 7970 9305 | 0369 1283 2797 5014 6022 7618 9139 |
| 0600 1800 4253 5507 6970 8050 9333 | 0403 1345 3051 5123 6057 7628 9267 |
| 0791 1826 4445 5566 6995 8118 9337 | 0448 1389 3177 5163 6153 7652 9624 |
| 0958 2422 4530 5803 7041 8291 9446 | 0514 1582 3455 5203 6234 7691 9760 |
| 1021 2424 4688 5818 7187 8375 9549 | 0518 1706 3671 5220 6264 8193 9806 |
| 1066 2621 4770 5865 7188 8397 9692 | 0550 1762 3792 5299 6428 8418 9810 |
| 1092 2697 4974 5943 7296 8493 9817 | 0631 1779 3863 5312 6509 8485 9873 |
| 1109 2936 5064 6045 7401 8723 | 0762 1790 3982 5358 6599 8578 |
| 1383 2974 5095 6133 7471 8732 | 0786 1979 4007 5462 6637 8786 |
| 1449 3151 5136 6213 7493 8736 | 0879 2024 4080 5580 6727 8856 |
| 1567 3383 5207 6395 7539 8778 | 0965 2129 4226 5671 6795 9046 |
| 1579 3594 5255 6478 7730 8916 | 1003 2141 4351 5845 6842 9055 |

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:27/11/22

| DAY - THANGAM SERIES Dr No:162 | DAY - VAIRAM SERIES Dr No:21 |
|---|---|
| 1st Prize Rs.100000/- 136793 | 1st Prize Rs.50000/- 962834 |
| 2nd Prize Rs.7000/- 65524 | 2nd Prize Rs.7000/- 63559 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11869 23666 30537 30906 44242 | 01400 07575 14555 17571 41951 |
| 55346 63623 75799 94490 94825 | 52811 60020 63099 75460 81451 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1483 1676 2409 2569 3901 5254 5612 | 0137 1244 1763 1819 2496 3939 4429 |
| 5729 6670 9695 | 6128 8324 8836 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0129 0895 1301 2103 2620 4160 4698 | 0357 0601 3275 4419 6178 7226 8459 |
| 5159 5316 7145 | 8770 8800 9807 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0131 1484 2701 4568 6283 7887 9166 | 0267 1652 3196 5094 6502 8348 9206 |
| 0160 1567 2810 4673 6568 7896 9328 | 0475 1656 3290 5102 6635 8432 9225 |
| 0272 1593 2816 4890 6586 8037 9335 | 0834 1737 3426 5141 6925 8443 9368 |
| 0567 1708 2853 5069 7080 8270 9379 | 0842 1748 3493 5296 7006 8455 9465 |
| 0645 1811 2983 5173 7330 8555 9458 | 0874 1889 3567 5383 7190 8579 9488 |
| 0704 1834 3136 5253 7385 8586 9516 | 1029 2142 3936 5597 7321 8628 9506 |
| 0812 1868 3187 5281 7452 8672 9580 | 1069 2153 4205 5864 7460 8650 9721 |
| 0860 1917 3322 5376 7478 8689 9696 | 1102 2273 4242 5936 7558 8709 9891 |
| 0952 2214 3517 5574 7528 8735 9788 | 1112 2399 4261 5998 7766 8764 9990 |
| 0975 2255 3522 5670 7585 8762 9934 | 1115 2481 4299 6016 8049 9038 9991 |
| 1029 2299 3594 5704 7586 8862 | 1248 2523 4310 6022 8051 9040 |
| 1133 2325 3668 5850 7621 8867 | 1405 2601 4705 6200 8112 9046 |
| 1158 2473 3714 6013 7667 9041 | 1409 2634 4790 6269 8173 9121 |
| 1182 2539 3984 6071 7807 9062 | 1489 2855 4857 6297 8183 9151 |
| 1355 2628 4166 6129 7855 9063 | 1650 2984 4890 6340 8262 9169 |

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:27/11/22

| DAY - NALLANERAM SERIES Dr No:162 | DAY - MANI SERIES Dr No:21 |
|---|---|
| 1st Prize Rs.50000/- 527256 | 1st Prize Rs.50000/- 492505 |
| 2nd Prize Rs.7000/- 77389 | 2nd Prize Rs.7000/- 60889 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06884 23881 33914 40404 47475 | 04134 12512 15977 21100 29038 |
| 60780 63207 81107 87812 95293 | 46243 67453 70276 74408 88740 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0988 3063 4385 4637 5243 6132 6211 | 2913 3039 3844 5390 5657 7477 8423 |
| 7582 8364 9829 | 9331 9588 9689 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0124 0519 3355 3624 6026 6282 6979 | 0923 1446 2535 4068 4600 5052 6132 |
| 7005 8834 9035 | 6698 7279 7480 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0052 2184 3424 4977 6571 7568 9103 | 0218 1565 2608 3952 5798 7439 9119 |
| 0112 2257 3457 5107 6576 7627 9315 | 0262 1738 2635 3965 5987 7846 9259 |
| 0122 2323 3507 5164 6594 7764 9340 | 0473 1808 2755 4395 6048 7881 9261 |
| 0206 2329 3540 5407 6785 7940 9352 | 0645 1816 2845 4406 6184 7913 9318 |
| 0265 2367 3893 5884 6797 8163 9533 | 0803 1909 2917 4517 6428 8040 9381 |
| 0394 2438 4038 6047 6837 8192 9603 | 0915 1918 3008 4537 6706 8178 9498 |
| 0459 2451 4060 6092 6926 8441 9629 | 0938 1932 3010 4683 6801 8275 9515 |
| 0502 2581 4202 6108 6983 8526 9633 | 1089 2016 3240 5016 7011 8378 9802 |
| 0612 2810 4292 6126 7168 8667 9704 | 1107 2057 3293 5057 7027 8524 9853 |
| 0865 2853 4338 6275 7199 8682 9911 | 1115 2060 3318 5507 7142 8532 9946 |
| 1337 3040 4371 6325 7207 8746 | 1124 2063 3728 5527 7152 8662 |
| 1398 3077 4513 6349 7333 8763 | 1283 2121 3744 5597 7165 8683 |
| 1446 3223 4725 6495 7344 8918 | 1317 2139 3752 5629 7203 8801 |
| 1521 3298 4813 6507 7471 8949 | 1514 2405 3843 5634 7222 8921 |
| 2170 3311 4893 6560 7509 8969 | 1550 2527 3881 5789 7306 9032 |

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:27/11/22

| DAY - KUMARAN SERIES Dr No:162 | DAY - VISHNU SERIES Dr No:162 |
|---|---|
| 1st Prize Rs.50000/- 926244 | 1st Prize Rs.50000/- 237903 |
| 2nd Prize Rs.7000/- 73123 | 2nd Prize Rs.7000/- 53131 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 30556 30619 31971 33006 60886 | 21798 30866 46309 53120 56276 |
| 68799 71328 76733 83585 87743 | 67948 83221 90556 93305 97681 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0254 3428 4299 4712 5034 5377 8120 | 1000 1469 1574 1605 3950 5928 6393 |
| 8684 9249 9296 | 6469 7088 9383 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1028 1091 1942 3236 4718 5278 6781 | 0567 0784 1240 2367 3442 3524 4664 |
| 7113 7843 8398 | 4704 5411 8713 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 1007 2970 4324 6228 7390 9154 | 0002 1471 2417 3843 5308 6899 9145 |
| 0108 1178 3208 4391 6237 7668 9319 | 0096 1512 2490 4047 5391 7006 9159 |
| 0207 1243 3343 4501 6266 7738 9435 | 0140 1578 2599 4048 5392 7081 9311 |
| 0432 1458 3432 4607 6358 7824 9448 | 0203 1650 2621 4083 5401 7108 9312 |
| 0487 1478 3463 4682 6457 7964 9492 | 0253 1655 2885 4187 5722 7181 9545 |
| 0546 1705 3526 4767 6470 7968 9497 | 0292 1667 3036 4243 5775 7470 9602 |
| 0601 1750 3546 4880 6559 8006 9618 | 0424 1677 3111 4355 5851 7481 9745 |
| 0602 1778 3553 4920 6774 8269 9752 | 0743 1737 3277 4616 6171 7575 9809 |
| 0666 1866 3727 5131 6805 8488 9912 | 1011 1926 3353 4640 6292 7968 9842 |
| 0784 1873 3739 5236 6844 8645 9928 | 1053 1950 3368 4672 6422 8003 9980 |
| 0798 2218 3814 5830 6987 8691 | 1171 1985 3416 4793 6453 8067 |
| 0846 2598 3873 5895 7019 8746 | 1262 2015 3563 4831 6596 8082 |
| 0874 2636 3911 5970 7055 8916 | 1364 2046 3686 4898 6622 8680 |
| 0888 2676 3925 6011 7186 9134 | 1405 2157 3747 5008 6623 8966 |
| 0939 2776 4099 6142 7242 9135 | 1408 2286 3811 5282 6683 8973 |

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:27/11/22

| SWARNALAXMI SERIES Dr No:162 | DAY - LION SERIES Dr No:21 |
|---|---|
| 1st Prize Rs.50000/- 351294 | 1st Prize Rs.50000/- 948139 |
| 2nd Prize Rs.7000/- 84840 | 2nd Prize Rs.7000/- 94149 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16808 27342 38104 49608 51554 | 15681 26372 37633 48745 59360 |
| 62411 73217 73740 84432 95425 | 59800 61987 72206 83636 94831 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0765 0922 1162 1343 4984 5420 5586 | 0986 1022 2810 3035 3917 4860 6054 |
| 7375 7810 8991 | 6344 9376 9508 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1022 1655 2155 2263 3207 3656 5670 | 1027 1046 1451 1464 1616 8546 9024 |
| 7345 7450 9707 | 9083 9579 9937 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0115 1645 3085 4764 6059 7730 9080 | 0144 2225 4780 5595 6691 7914 9009 |
| 0221 1935 3344 4838 6087 7930 9197 | 0165 2453 4796 5856 6696 7954 9046 |
| 0240 1967 3369 4916 6498 7945 9246 | 0191 2670 4848 5877 6781 8032 9199 |
| 0303 1995 3382 4919 6741 8093 9395 | 0224 2802 4890 5904 6784 8060 9409 |
| 0334 2020 3646 5122 6789 8195 9430 | 0321 2856 4925 5967 6879 8086 9486 |
| 0374 2153 3651 5188 7182 8251 9439 | 0371 3085 4945 5992 6913 8232 9497 |
| 0379 2212 3728 5374 7217 8408 9606 | 0682 3160 4959 6119 7158 8240 9537 |
| 0447 2216 3915 5398 7251 8579 9616 | 0864 3189 4962 6152 7285 8461 9778 |
| 0501 2319 3930 5418 7297 8594 9943 | 1285 3203 5085 6163 7298 8510 9792 |
| 0660 2336 3983 5578 7308 8752 9998 | 1472 3233 5149 6172 7394 8544 9794 |
| 0815 2465 4141 5734 7446 8766 | 1568 3293 5232 6194 7664 8589 |
| 0837 2593 4156 5755 7462 8791 | 1755 3600 5243 6198 7755 8716 |
| 0906 2604 4192 5794 7477 8840 | 1901 3835 5331 6418 7784 8754 |
| 1372 2692 4486 5997 7505 8911 | 1950 4182 5499 6587 7790 8859 |
| 1399 2700 4549 6021 7625 8968 | 2065 4385 5558 6636 7794 8967 |

## వారం - వర్జ్యం

**28-11-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ
పంచమి సా.05-51; ఉత్తరాషాఢ మ.03-07
వర్జ్యం రా.09-07 ల 10-25
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. ఊహించని వార్తలు వింటారు.

**వృషభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. ప్రయాణ సూచన.

**కర్కాటకం:** వివాదాలు సమసిపోతాయి. రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** కుటుంబంలో మనస్పర్థలు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** వృథా ఖర్చులు నియంత్రించడంలో విఫలం. కోర్టు వ్యవహారాలు వాయిదా.

**తుల:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** శత్రువులు మిత్రులవుతారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మకరం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు. ప్రముఖులతో పరిచయం.

**కుంభం:** బాల్య మిత్రుల సహాయ సహకారాలు అందుతాయి. వాహన యోగం.

**మీనం:** స్త్రీలకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.61కోట్లు
మరణాలు-66.36 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 343
మరణాలు - 4

**తెలంగాణలో**
తాజా కేసులు- 4
మృతులు -0

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-11-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 298, పేజీలు : 12 వెల : 6.50

జైలు గదిలో ఆప్ మంత్రి సత్యేంద్రకు పదిమంది సేవలు 5లో

కొవిడ్ ఆంక్షలపై చైనాలో నిరసనలు

# వైద్య రంగంలో సంస్కరణలు

## • సేవల్లో అలసత్వం కన్పించకూడదు • ప్రభుత్వ ఆస్పత్రులపై పూర్తి స్థాయిలో నిఘా • ప్రతి ఆసుపత్రిలో సిసి కెమెరాల ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యరంగంలో ప్రభుత్వం తీసుకుని వచ్చిన ప్రతి సంస్కరణ కచ్చితంగా అమలు జరిగి తీరాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారుల కీలకాదేశాలు జారీచేసారు. విలేజీ క్లినిక్ నుంచి బోధనాస్పత్రి వరకు రోగులకు వైద్యసేవలను అందించడంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ, ఐ అండ్ పీఆర్ అధికార యంత్రాంగంద్వారా సమాచారాన్ని అనుసరించి విలేజీ క్లినిక్కుల్లో అత్యవసరంగా అందించే మందులు 26కు తగ్గకుండా ఉండాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకంగా ఆదేశించారు.వీటితో పాటుగా ప్రతి 104 సంచార వైద్యశాలల్లోను మందులను అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.రోగులకు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.వీటిలో నాసిరకం మందులు లేకుండా జాగ్రత్త పడాలన్నారు.ఈ విషయంలో ఎటువంటి తేడా రాకుండా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసారు.ప్రభుత్వ ఆస్పత్రులంటే అక్కడ వినియోగించే మందుల నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీవుండదనే నమ్మకం ప్రజల్లో కలగాలన్నారు. ఎప్పటికప్పుడు మందుల ప్రామాణికత, నాణ్యతపై నివేదికలుండాలని అధికారులను సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఏయే ఆస్పత్రుల్లో ఏయే సేవలు అందుబాటులో ఉంటాయో వివరించే సమాచారాన్ని గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా జగన్ అన్నారు.విలేజీ క్లినిక్‌లో ప్రాథమికంగా అందుబాటులో ఉండే సేవలు, మందులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉండే సేవలు,అక్కడ కనీసంగా ఉండే ఇద్దరు డాక్టర్ల ద్వారా లభించే సేవలు, ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ వైద్య ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రులు జీజీహెచ్‌లు,బోధనాస్పత్రుల్లో అక్కడ లభించే ఆధునీక,మెరుగైన వైద్యం గురించి తెలియచేయాలన్నారు.మన ఆస్పత్రుల్లో ఎటువంటి సేవలు అందుబాటులో ఉన్నాయో ప్రతి గ్రామ సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాల్లో డిస్ప్లేలు ఉండాలన్నారు. వైద్య ప్రతి ఆస్పత్రి జిఎంపి ప్రమాణాలు పాటించాలన్నారు.ఈ విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కోసం నిరంతర తనిఖీలు కొనసాగాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు,పీడియాట్రిక్ సింప్టమ్స్(పిల్లల్లో కరోనా లక్షణాలు)ను గుర్తించడానికి ఆశావర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణను ఇవ్వాలన్నారు.ఇందుకు అనుగుణంగా తక్షణం చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రు(టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక, సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్సను అందించాలన్నారు. పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో ఉపాధ్యాయులందరికి వ్యాక్సినేషన్ జరిగిందా!, లేదా అనే అంశంపై పర్యవేక్షణ జరగాలన్నారు.రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో వైద్యసేవలను అత్యంత పారదర్శకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది, నాడు, నేడు కింద ప్రభుత్వ ఆస్పత్రుల్లో పూర్తిగా రూపురేఖలు మారుస్తోంది, వైద్యసహాయంతోగా ఆయా రక్త, ఇతర పరీక్షలకువిలుగా ఆధునీక ల్యాబ్‌లు, స్కానింగ్, క్యాన్సర్ స్కినింగ్, డయాలసిస్ తదితర సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చింది, ముఖ్య మంత్రి ఆదేశాలకనుగుణంగా ప్రతి ఆస్పత్రిలో సేవల తీరుపై నిఘా ఉంచింది. సిసి కేమేరాలను ఏర్పాటు చేస్తోంది. ఫార్మసీల్లో సీసీ కేమేరాలను తప్పని సరిచేస్తోంది. ఆస్పత్రుల్లో నాణ్యమైన మందులను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది, దాదాపు ≫2

భారత్ ప్రతిష్ఠను పెంచుతున్న

# జి20 సదస్సు



## ప్రపంచ శాంతికి భారత్ కృషి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 27:** భారత్‌లో జి20 సదస్సు నిర్వహణ అవకాశం రావడం ప్రపంచదేశాల్లో భారత ప్రతిష్ట మరింత ఇనుమడింపచేస్తుందని, ప్రపంచదేశాల మంచికోసం భారత్‌లో జరిగే జి20 సదస్సు కీలకం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రధానిమోడీ పేర్కొన్నారు. నెలవారీ మన్‌కీబాత్ కార్యక్రమంలో ఆదివారం ప్రధాని మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత అధ్యక్షదేశం ఇండోనేసియానుంచి భారత్‌కు అధ్యక్షస్థానం వచ్చేనెల ఒకటవ తేదీనుంచే వస్తోందని జి20 సదస్సుద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న విభిన్న సవాళ్లకు పరిష్కారాలు ఈ సదస్సులోనే అన్వేషించేందుకు భారత్ అవిరళ కృషిచేస్తుందని,పరిష్కారాలుసైతం కనుగొనగలమన్న విశ్వాసం ఆయన వ్యక్తంచేసారు. జి20 దేశాలకు అధ్యక్షస్థానంలోభారత్ డిసెంబరు ఒకటవ తేదీనుంచి పనిచేస్తుందని, ఇదొక గొప్ప అవకాశమని ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రపంచశాంతి, అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడేందుకు భారత్ కృషిచేస్తుందన్నారు. అది శాంతిఅయినా సమైక్యత అయినా పర్యావరణ ≫2

# సిరిసిల్ల నేతన్నకు మోడీ ప్రశంస



జి 20 లోగోతో వెల్ది హరిప్రసాద్

## మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావన జి 20 లోగోను తయారు చేసి ప్రధానికి పంపిన హరిప్రసాద్

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 27, ప్రభాతవార్త:** దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నోట సిరిసిల్లకు చెందిన యువ నేత కళాకారుని ప్రతిభ గురించి ప్రస్తావించడం అందరికి ఆసక్తిని రేపింది. నేత కళాకారుడు నేసి పంపిన జి 20 లోగో గురించి మాట్లాడడంతో జాతీయ స్థాయిలో ప్రాదాన్యత సంతరించుకుంది. ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన యువ నేత కళాకారుడు వెల్ది ప్రసాద్ గురించి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపిం ≫2

# పనిచేయని ఎమ్మెల్యేలకు ఝలక్ పనితీరు ఆధారంగానే టిక్కెట్లు

జగన్ వ్యూహాత్మక ఎత్తుగడ 7లో

# రాజుకున్న రాప్తాడు రాజకీయం

## పరిటాల వర్సెస్ తోపుదుర్తి వర్గాల ఢీ
## సికె పల్లి పోలీస్ స్టేషన్ ఎదుట టిడిపి భారీ ధర్నా
## పరిటాల సునీత, బికె పార్థసారథిపై పోలీసు కేసులు
## రాయదుర్గంలో మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అరెస్టు



సికెపల్లి పోలీస్ స్టేషన్‌వద్ద ధర్నా నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్తబ్యూరో :** అనతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం రాజకీయాలు వేడెక్కాయి. టిడిపి, వైఎస్సార్సీ మధ్య వివాదం రాజుకుంటోంది. ఆ నియోజకవర్గంలో పరిటాల కుటుంబం, తోపుదుర్తి కుటుంబాల మధ్య సవాళ్లు.. ప్రతిసవాళ్లతో వివాదం ముదురుతోంది. ఇటీవల కాలంలో రాప్తాడు నియోజకవర్గంలో జాకీ పరిశ్రమ పెట్టకుండా తరలిపోవడానికి కారణం నువ్వంటే.. నువ్వని.. మాజీ మంత్రి పరిటాల సునీత, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం నడిచింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు వైసీపీ నేత అయిన తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి అలియాజ్ చందు తనను కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ.. టిడిపి అధినేతలు చంద్రబాబునాయుడు, లోకేష్‌లపై విరుచుకుపడ్డారు. తోపుదుర్తి చందు మాట్లాడిన దానిపై బత్తలపల్లి మండలం టిడిపి నాయకుడు గంటాపురం జగ్గు తనదైన శైలిలో తోపుదుర్తి చందు కుటుంబంపై విరుచుకు పడ్డారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తల్లినే ఇష్టానుసారంగా టిడిపి నాయకుడు గంటాపురం జగ్గు మాట్లాడారన్న కారణంతో వైఎస్సార్సీ నాయకులు జగ్గును, అనుచరులపై దాడి చేశారు. సికెపల్లి పోలీసుల సమక్షంలోనే జగ్గుపై వైఎస్సార్సీ నాయకులు దాడి చేశారని టిడిపి నాయకుల ఆరోపణ. సికెపల్లి వైఎస్సార్సీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంటాపురం జగ్గును సికెపల్లి పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారని, అతన్ని వెంటనే విడిచిపెట్టాలని, వైఎస్సార్సీ నాయకులు తోపుదుర్తి చందుపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉదయం సికెపల్లి పోలీస్‌స్టేషణ్ దగ్గర టిడిపి పెద్ద ఎత్తున ధర్నా చేసింది. సికెపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే టిడిపి నిర్వహించిన ధర్నాలో మాజీ మంత్రి పరిటాల సునీత, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారధి, టిడిపి యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించి టిడిపి కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో సికెపల్లికి తరలిరావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గంటాపురం జగ్గుపై దాడికి కారకులైన వైఎస్సార్సీ నాయకులపై చర్యలు తీసుకోవడంతోపాటు సికెపల్లి, రామగిరి సిఐ, ఎస్‌ఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు. తోపుదుర్తి సోదరులు తమనేతలపై ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడటంతోపాటు నోటికివచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఇది ఇలాగే కొనసాగితే చూస్తూ ఊరుకోమని టిడిపి నేతలు హెచ్చరించారు.

కాగా ఒకవైపు టిడిపి నాయకులు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహి ≫2



# ఎపి సిఎస్‌గా జవహార్ రెడ్డి!

**విజయవాడ.నవంబరు27.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రధాన కార్యదర్శి తిరిగి ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ జవహార్‌రెడ్డిని ఎంపికచేసింది.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవిలో ప్రస్తుతం కొనసాగుతున్న డాక్టర్ సమీర్ శర్మ ఎక్స్‌టేన్షన్‌పై కొనసాగుతున్నారు. ఈ క్రమంలో వైద్య ఆరోగ్యశాఖలోను, టీటీడీలోను , ఇతర ప్రభుత్వపరంగా కీలక బాధ్యతలు నిర్వహించి. ప్రస్తుతం సీఎంవో కీలక బాధ్యతను వ్యవహరిస్తున్న డాక్టర్ జవహర్‌రెడ్డి అవుతారని ప్రచారం జరిగింది.అయితే ఆయన స్థానంలో గిరిధర్ అరుణిమేకు సిఎం అవకాశం కల్పించినట్లు బలీయమై కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే చివరి నిమిషంలో జవహర్‌రెడ్డికి ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు రానున్నాయంటున్నారు.



రిపబ్లిక్‌డే ముఖ్య అతిథిగా ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్‌అల్‌ఫతా 2లో



మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సమీపంలో సాగుతున్న భారత్ జోడో యాత్రలో బుల్లెట్ నడిపిన రాహుల్

రాహుల్ బుల్లెట్ సవారీ 2లో

# పారదర్శకంగా జగన్ పాలన

## విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ

## శానిటరీ సిబ్బందికి వీక్లీఆఫ్: మంత్రి ఆదిమూలపు

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అవినీతి రహిత, పారదర్శక పరిపాలనను సిఎం జగన్ అందిస్తున్నారని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.ప్రతి విషయంలో ప్రజలకు జవాబుదారీతనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.అందుకే అన్ని విషయాల్లో అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తున్నామన్నారు. ఏ ప్రభుత్వంలోనైనా అవినీతి జరిగితే ఉద్యోగులే కాదు ముఖ్యమంత్రితో సహా మంత్రులంతా తలదించుకోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు.ఆ పరిస్థితి తమ ప్రభుత్వంలో లేదన్నారు. విజయవాడ తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో వార్డు,గ్రామ సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి తొలి మహాజనసభ జరిగింది.ఈ సభకు మంత్రి బొత్సాతో పాటుగా పట్టణాభివృద్ధ,పురపాలకశాఖా మంత్రి ఆదిమూలపు సురేష్‌తో పాటు, ఏపీజెఎసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వరరావు, పలువురు ఉద్యోగుల సంఘం నాయకులు హాజరయ్యారు,ఈ సభలో మంత్రి బొత్స సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసారు. సంఘం లోగోను ఆవిష్కరించారు.

అనంతరం ఆయన సభలో కీలక ప్రసంగం చేస్తూ ఉద్యోగులు ప్రభుత్వ పథకాలను విజయవంతంగా ముందుకు తీసుకుని వెళ్తున్నారన్నారు.రాష్ట్రాన్ని సంక్షేమాభివృద్ధికి ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. వారంటే ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అపారాభిమానం అన్నారు.వారంటే ప్రభుత్వానికి వ్యతిరేకభావం ఉందనే విషయంలో నిజం లేదన్నారు.ఏ అంశమైనా కూర్చొని పరిష్కరించుకోవాలన్నదే తమ ప్రభుత్వ విధానం అన్నారు.సర్వీస్ రూల్స్ సహా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావాలని ఉద్యోగులకు మంత్రి సూచించారు.అవసరమైతే కాళ్ళుపట్టుకునైనా సమస్య పరిష్కరించుకునే నేర్పు ఉద్యోగ సంఘాలకు ఉండాలన్నారు. సమస్యలకు సంబంధించి మీరో పరిష్కారం ఆలోచిస్తారు.ప్రభుత్వం మరో దిశలో ఆలోచిస్తుందన్నారు. అయినప్పటికి సమస్య పరిష్కారం జరిగి తీరాల్సిందేన్నారు.సమస్యల పరిష్కారంలో సామ,దాన,బేద దండోపాయాలు సహజమేనన్నారు.ఉద్యోగ సంఘాలు నేరుగా దండోపాయానికి వెళ్ళడం సరికాదన్నారు.సమస్యల పరిష్కారానికి మంత్రుల కమిటీ అండగా ఉంటుందని స్పష్టం చేసారు.మంత్రి ఆదిమూలపు సురేష్ మాటా్లడుతూ గ్రామీణ ప్రగతిలో అత్యంత ప్రతిభావంతమైన ఫలితాలు సాధించడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి జగన్ గ్రామీణ వ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణ సచివాలయ వ్యవస్థ వలన ఇది సాధ్యమైందన్నారు. సచివాలయాల ద్వారా 500లకుపైగా పౌరసేవలను అందిస్తున్నా మన్నారు. ఈ వ్యవస్థలో ఉద్యోగులకు స్పష్టమైన సర్వీస్ రూల్ ఇస్తూ పదోన్నతులు కల్పిస్తామన్నారు. పదోన్నతులు కల్పించేందుకు రోడ్ మ్యాప్ సిద్ధం అవుతోందన్నారు. శానిటేషన్ ఉద్యోగులకు త్వరలో వారంతపు సెలవు (వీక్లీఆఫ్) ప్రకటిస్తామన్నారు.

# రాజ్యమేలుతున్న ల్యాండ్ మాఫియా

## వైఎస్సార్సీ, టిడిపిలు కుటుంబ పార్టీలు
## మోడీ నాయకత్వంపై అగ్రదేశాలు మొగ్గు
## బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ ధ్వజం



**ప్రభాతవార్త-ఏలూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవున్న ప్రాంతీయ పార్టీలైన వైఎస్సార్సీ, టిడిపిలు కుటుంబ పార్టీలుగా మారాయని, ఈ పార్టీలకు ఆంధ్రరాష్ట్ర ప్రజల ప్రయోజనాలు పట్టవని బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. ఏపిలో మైనింగ్ మాఫియా, ల్యాండ్ మాఫియా రాజ్యమేలుతోందని విమర్శించారు. ఆదివారం ఏలూరులోని జరిగిన బిసి గర్జనసభలో రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ పెట్టుబడి, ఆదాయాన్ని సుముఖం చేసుకుని అధికారాన్ని చేతుల్లో వుంచుకుని రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బిజెపి దోహపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను మిత్రపక్షమైన జనసేన పార్టీతో కలిసి ప్రజలకు వివరిస్తామన్నారు. రాష్ట్ర విభజన అనంతరం గత రెండు పర్యాయాలు ఏపి ప్రజలు రెండు ప్రాంతీయ పార్టీలకు అధికార అవకాశంఇచ్చారన్నారు. గత ఎన్నికల్లో ఏపి ప్రజలు ఆదరించలేకపోయినప్పటికీ బిజెపి నిధులు మాత్రం ఎక్కడా నిలుపుదల చేయకుండా ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తూనే వుందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క కర్నాటక రాష్ట్రం మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లో బిజెపి పార్టీకి మంచి ఆదరణ పెరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు పెద్దపీట వేస్తూ బిజెపి 25 వేల కోట్లు నిధులు వెచ్చించి తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు.

ఇందులో భాగంగానే ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల పర్యటించిన సందర్భంగా పిఎం నరేంద్ర మోదీ 10 వేల కోట్లు నిధులు కేటాయించారని వివరించారు. విశాఖపట్నం రైల్వే జోన్‌కు రూ.450 కోట్లు నిధులు మంజూరు చేయగా మరో రూ.150 కోట్లు విశాఖ హార్బర్‌కు మంజూరు చేశారన్నారు. అలాగే రాయఫీల్డ్ 6 లైన్ జాతీయ రహదారికి రూ.3,750 కోట్లు కేటాయించగా నర్సన్నపేట-పాతపట్నం జాతీయ రహదారికి రూ.200 కోట్లు, న్యూ ఫీల్డ్ ఆన్ షోర్ డీప్ వాటర్ పథకానికి రూ.2900 కోట్లు నిధులు మంజూరు చేసిజాతికి అంకితంచేశారన్నారు. ఎపిలో బిజెపి ప్రభుత్వం అనేక అభి ≫7



# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్.. ఆరుకు చేరిన మావోయిస్టు మృతులు

2లో

వార్త

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.

–సెనెకా

# చైనాకు హిందీ 'మక్కువ'!


ఇరుగు పొరుగుదేశాల సరిహద్దులను ఆక్రమించుకుని తమ జెండాలు పాతేయడం, అక్కడి ప్రాంతీయులకు చైనాభాషను అలవాటుచేసి తమ పౌరసత్వం ఇవ్వడంతోపాటు చిన్నచిన్న దేశాలను మచ్చికచేసుకుని భారత్‌పై తనపట్టును కొనసాగించే దుర్బుద్ధి చైనాను ఇప్పటికీ వీడటంలేదు. అందుబాటులో ఉన్న అన్నివనరులను ఉపయోగించుకునేందుకే శాయశక్తులా కృషిచేసే చైనా నిరంతరం ఏదోఒక కుయుక్తితోనే భారత్‌కు వ్యతిరేకంగా కొనసాగుతుంది. ఐక్యరాజ్యసమితిలో కూడా భారత్‌ప్రతిపాదించిన ఏ ఒక్క తీర్మానానికి సానుకూలంగా ముందుకురాలేదు. అలాగే చైనాలో అంతర్భాగం అంటూ అరుణాచల్‌ప్రదేశ్ మొత్తం తమదేనని చెపుతూవస్తున్న చైనా ఆగడాలకు అంతే లేకుండాపోతోంది. తూర్పులడక్ ప్రాంతంలో కొనసాగిన సైనిక ప్రతిష్టంభన మనందరికీ తెలిసిందే. ట్రైజంక్షన్‌లో 73 రోజులపాటు తిష్టవేసిన చైనా సైన్యాన్ని భారత్ తిప్పికొట్టింది. గాల్వాన్ లోయలో జరిగిన ప్రతిష్టంభనలో చైనా సైన్యం తుపాకులు కాకుండా ఇతర ఆయుధాలను వినియోగించి దాడులకు దిగినా భారత సైన్యం ప్రాణాలొడ్డి ప్రతిఘటించింది. గాల్వాన్‌లోయలో సైనిక ప్రతిష్టంభన కొనసాగినప్పటినుంచి చైనా ఒక్కసారిగా తనవైఖరిని మార్చుకుంది. భారత్ రెప్పపాటులో తమ వ్యూహాలను దెబ్బతీస్తూ తూర్పులడక్ ప్రాంతంలో మరింత దూకుడుగా చొచ్చుకుని రావడాన్ని జీర్ణించుకోలేకపోతోంది. అందుకోసం ఇపుడు మరో కొత్త ఎత్తుగడను తెరపైకి తీసుకురావడమే తరువాయి తక్షణమే అమలుకు కూడా నడుంబిగించింది. భారత్‌లో దేశవ్యాప్తంగా వాడుకలో ఉన్న హిందీభాష తెలిసిన, ఆభాషపై పట్టున్న నేపాల్, టిబెట్‌ప్రాంతాల్లోని యువతను ఇపుడు తమదేశ ఆర్మీలోకి చేర్చుకుంటున్నది. వారికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ క్షేత్రస్థాయిలో విధులపై శిక్షణనిచ్చి కేవలం సరిహద్దు గస్తీకే వీరిని వినియోగించాలనిచూస్తోంది. లడక్‌నుంచి అరుణాచల్ ప్రదేశ్‌వరకూ ఉన్న సరిహద్దు 3488 కిలోమీటర్ల వెంబడి చైనా తన కుట్రలను ముమ్మరం చేస్తోందనే చెప్పాలి. ఇందులో భాగంగా భారత్ సైన్యానికి ఊపిరాడకుండా చేయాలంటే స్థానిక భాషలపై పట్టున్న యువతను నియమించుకునేందుకు యోచిస్తోంది. అందులో భాగంగానే టిబెట్ స్వయం ప్రతిపత్తిప్రాంతం (టార్)నుంచి కొందరిని, భారత్‌కు పొరుగుననే ఉన్న నేపాల్‌యువతను కూడా భారీసంఖ్యలో నియామకాలు చేస్తోంది. ఓపక్క సరిహద్దుల్లో ప్రతిష్టంభన తొలగించేందుకు చర్చలద్వారా తాము సుముఖమేనంటూ 12వ విడత చర్చలు కొనసాగించిన చైనా మరోపక్క ఈ తెరవెనుక కుట్రలను రచిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. అంతేకాకుండా టిబెట్‌లోని ప్రతి కుటుంబం నుంచి ఒక యువకుడిని చైనా సైన్యంలోకి పంపించాలన్న నిర్బంధ ఆంక్షలు కూడా విధిస్తోంది. ఇప్పటికే భారత్‌వైపుఉన్న సరిహద్దుల్లో సైనిక స్థావరాలను నిర్మించింది. కొన్ని చోట్ల గ్రామాలనే ఏర్పాటుచేసి చైనా జెండాలను పాతింది. అంతేకాకుండా అక్కడి ప్రజలకు పౌరసత్వంకూడా ఇచ్చేప్రక్రియను షురూ చేసింది. ఇదంతా దేనికి? భారత్‌ను దిగ్బంధం చేయాలన్న కుతంత్రమే. ప్రపంచంలోనే అతిపెద్దప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్‌పై పట్టుసాధించడంద్వారా ఆనాడు బ్రిటిష్ వలసవాదుల పాలనతరహాలో తమ పాలన సాగించేందుకు కుత్సితతంత్రాన్ని ప్రయోగిస్తోందా అన్నఅనుమానాలు కలుగక మానదు. కేవలం సరిహద్దుల పరిరక్షణకే అయితే ఏదేశం తన సొంతవ్యూహాలు అమలు చేసినా ఎవ్వరికీఇబ్బందులు రావు. అయితే చైనా మన సరిహద్దుల్లో అనుసరిస్తున్న వైఖరివల్ల భారత్ ఇకపై మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. తూర్పులడక్ ప్రాంతంలోనే ప్యాగ్యాంగ్ సరస్సు వెంబడి స్థావరాలు, ఆయుధడంప్‌లు, హెలిపాడ్‌లు, భూమి నుంచి గగనతలంలోకి ప్రయోగించి క్షిపణిబ్యాటరీ కేంద్రాలను లడక్‌సరిహద్దు వెంబడి ఏర్పాటు చేసేసింది. అంతే కాకుండా భారత సైన్యం కదలికలు అనుక్షణం తెలుసుకునేందుకు ఇపుడు హిందీ తెలిసిన సైనికులను నియమిస్తోంది. ఇప్పటికే టిబెట్ విద్యార్థుల్లో కొందరిని నియమించుకుంది. వాస్తవాధీనరేఖ పై మంచి అవగాహన ఉన్న యువతను తీసుకుంటూ వారిని సరిహద్దుగ్రామాల్లోనే నియమిస్తోంది. అంతేకాకుండా వారున్న చోటే విధులు నిర్వర్తించేవిధంగా ఏర్పాట్లుచేసింది. వీరంతా భారతసైన్యం కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టి క్షేత్రస్థాయిసమాచారాన్ని ఏరోజుకారోజు ఉన్నతాధికారులకు నివేదించాలి. తద్వారా చైనా తనసైనిక ప్రణాళికలను మార్చుకునేందుకు వీలుకలుగుతుంది. మీమాంగ్‌చేతన్‌గా పిలుస్తున్న ఈ మిలీషియా అమలుకు వస్తే మరింత దుష్పరిణామాలను ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఇప్పటికే టిబెట్‌లోని యాతుంగ్ కౌంటీ చుంబిలోయలో ఇలాంటి మిలీషియానే ఏర్పాటు చేసిన చైనా రానున్న కాలంలో సిక్కింకు సమీపంలోనే ఉన్నయాతుంగ్, చీమా, రించెంగాంగ్, పిబి తాంగ్, ఫారి వంటి సరిహద్దు పోస్టుల్లో ఈ యువకులను నియమించి భారత్‌సైన్యం కదలికలను తెలుసుకుని ఆదిశగా పట్టుసాధించే లక్ష్యంతోఉంది. అందుకోసమే ఇపుడు టిబెట్, నేపాల్ ల్లోనిచురుకైన యువతను ఎంపికచేసుకుంటున్నది. టిబెట్ స్వయంప్రతిపత్తిప్రాంతం లడక్‌నుంచి నేపాల్ వరకూ విస్తరించింది. మధ్యలో భారత భూభాగాలుఅనేకం వస్తుంటాయి. వీటిలో పాగా వేసేందుకు చైనా ఈ కొత్తతంత్రాన్ని అమలుచేస్తోంది. ఇప్పటికే నేపాల్ భారత్‌సరి హద్దుల్లోని కాలాపానీ, లిపులేక్, లింపియాధురా ప్రాంతాలను తమవిగా నేపాల్‌తో వివాదాన్ని రెచ్చగొట్టి ఈ ప్రాంతాలను నేపాల్ విలీనం చేసుకోవడంద్వారా ఈ భూభాగంలోకి ప్రవేశించవచ్చన్న కుట్రలు కూడాచేసింది. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టిన భారత్ ఇపుడు చైనా అనుసరిస్తున్న ఈ కొత్త కుట్రలపైనా నిఘానేత్రం విస్తరించకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ప్రతి ఒక్కరూ ఇది చెడు అని చెప్పగలరు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు. కాని నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం.



జాన్‌గే

## ప్రజావాక్కు



### రాత్రి బస కేంద్రాలు ఏర్పాటు చేయాలి

రాత్రివేళలోనగరాలు, పట్టణాల్లోనిబస్టాండ్లు, దుకాణాల ముందు భాగాల్లో ఫుట్‌పాత్‌లపై ఎందరో నిరాశ్రయులు చలికి వణుకుతూపడుకొని కనిపిస్తున్నారు. వివధ పనుల నిమిత్తం నిత్యం అనేకమంది పల్లెలనుంచి నగరాలకు వస్తున్నారు. తమ పనులు ముగిసేసరికి స్వగ్రామాలకు వెళ్లే బస్సులు వెళ్లిపోవడంతో విధి లేని పరిస్థితుల్లో ఎంతో మంది రాత్రివేళ్లలో పడుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు. పనుల నిమిత్తం నగరాలకు వచ్చేవారే కాక అనాధలు, అభాగ్యులు రాత్రివేళ్లలో నిద్రకు పడరాని పాట్లు పడుతున్నారు. కడుపునిండా తిండిలేకపోవడం, దోమల బెడద, పెరిగిన చలి తీవ్రత, కప్పుకోవడానికి దుప్పట్లు లేకపోవడంతో పాట్లుపడుతున్నారు. స్వచ్ఛందసంస్థలు, దాతలు అందించే భోజనంతో కడుపు నింపుకుంటున్నారు. వీరి కోసం ప్రభుత్వం రాత్రి బస కేంద్రాలు ఏర్పాటు చేసి భోజన వసతి కూడా కల్పించాలి.

–చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వలసలు ఆందోళనకరం!

మత్స్యకారుల వలసలనరికడతామని ముఖ్యమంత్రి పశ్చిమ గోదావరిజిల్లా పర్యటనలోచెప్పారు. ఒక్క మత్స్యకారులే కాదు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో ఉపాధి కరవై వ్యవసాయం, గిట్టుబాటు కాక ఊళ్లకు ఊళ్లే బతుకుతెరువు కోసం తరలిపోతున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. పాఠశాలల నుంచి ఇంజినీరింగ్ కళాశాలల వరకు సీట్లు భర్తీ కావడం లేదు. ఉన్న పరిశ్రమలు పలు కారణాలతో మూతపడుతున్నాయి. రాజధాని వివాదం కూడా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. ఈ పరిణామాలపై పాలకులు లోతైన పరిశీలన చేయాలి. వలసల నివారణకు ఆచరణ సాధ్యమైన గట్టి చర్యలు చేపట్టాలి. పాలకులు ఎటువంటి భేషజాలానికి పోకుండా లోపభూయిష్ట తిరోగమన విధానాలను వీడాలి.

–జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ర్యాగింగ్‌ను అరికట్టాలి

విద్యాలయాల్లో వికృత ప్రవర్తనకు పరాకాష్ట ర్యాగింగ్ నిరోధానికి చట్టాలు చేసినా సంఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయంటే అది ఆయా సంస్థల యాజమాన్యాల నిర్లక్ష్యమే కారణం. ఎన్నో ఆశలతో కాలేజీలలో చేరుతున్న పేద, మధ్య తరగతి విద్యార్థులుకొందరు ధనికపై తరగతి రాజకీయ పలుకుబడి ఉన్న విద్యార్థుల చేతుల్లో ర్యాగింగ్ పేరు వికృత చేష్టలకు బలవుతున్నారు. ముఖ్యంగా వృత్తి విద్యా కళాశాలలో ఎక్కువగా జరుగుతుంది. అలాంటి సందర్భాలలో బాధ్యులైన విద్యార్థులతోపాటు ప్రిన్సిపాల్‌న్ కూడా శిక్షించాలి.

–డాక్టర్ తండు మురళీమోహన్, హైదరాబాద్

### ప్రజలకు కునువిప్పు కావాలి!

జాకీ బ్రాండ్‌తో మార్కెట్‌లో మంచి పేరున్న ప్రసిద్ధ రెడీమెడ్ దుస్తుల తయారీసంస్థ పేజ్ ఇండస్ట్రీస్‌కు వారి వ్యాపార విస్తరణలో భాగంగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో గత ప్రభుత్వం భూములు కేటాయించి అనుమతులు మంజూరు చేయగా ఇప్పుడు ఆసంస్థ పక్కన తెలంగాణ రాష్ట్రానికి తరలిపోయింది. ఆ సంస్థ లూటీ సంస్థ అంటూ ఇక్కడి అధికార పార్టీ నేతలు అసత్య ఆరోపణలు చేయడంతగదు. ప్రసిద్ధ కార్ల తయారీ కంపెనీ కియాపైకూడా ఇలాంటిఅసత్య ఆరోపణలుచేసిన ఘనాపాటీలు ఈ వైకాపా నేతలు. ఇప్పుడు ఆ సంస్థ అనంతపురం కర్మాగారం నుంచిప్రపంచ దేశాలన్నింటికి వాహనాలు ఎగుమతి చేయడం చూస్తున్నాం. అక్కడ పాలకపక్ష నేతలు జులుంతో ఆ పరిశ్రమకు అనుబంధంగా రావాల్సిన అనేక అనుబంధ పరిశ్రమలు రాకుండాపోయాయి. ప్రజలు తమ ఓటు హక్కు వినియోగంలోప్రలోభాలకు లోబడకుండా అభివృద్ధికాముకులకు పట్టం కడితే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు.

–జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సమాన అవకాశం కల్పించాలి

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన దళితబంధు పథకంలో లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికే అందేలా చూడాలి. వారి ఎంపికలో ఎమ్మెల్యేల సిఫారసు అక్కర్లేదన్న హైకోర్టు సూచన సరైనదే. అయినప్పటికీ నియోజకవర్గం, జిల్లాస్థాయిలో దళిత బంధు కమిటీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సమాలోచనలు జరుపుతోంది. అయితే ఇక్కడ మాత్రం కచ్చితంగా ఎమ్మెల్యేల అధికార చెలాయింపు ఉంటుంది. ఎందుకంటే కమిటీలను నియమించడంలో ఎమ్మెల్యేల పాత్ర ఎంతో కొంత ఉంటుంది. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే ఆన్‌లైన్ విధానంలోనే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలి. పార్టీలకు అతీతంగా ఎంపిక ప్రక్రియ జరగాలి. అప్పుడే అసలైన వారికి పథకం లబ్ధి చేకూరుతుంది.

–తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### బాల్య వివాహాలను నిర్మూలించాలి

బాల్య వివాహాలు చట్టరీత్యానేరమని తెలిసినా కొంత మంది తల్లిదండ్రులుఆడపిల్లలకు చదువు ఎందుకని చిన్న వయసులోనే వివాహాలు చేస్తున్నారు. ఇలా బాల్యవివాహాలు చేయడం వల్ల వారు వివిధరకాల శారీరక మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు. బాల్యవివాహాల వల్లకలిగే కష్టనష్టాల గురించి వివిధ ప్రసారమాధ్యమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలి.

–తూలుగు రమణారావు, విజయనగరంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పేదవాడికి సొంత ఇల్లు ఇక కలేనా?

**రాష్ట్ర ప్రజలు త్యాగాలు చేయడానికి, ఉద్యమాలు చేయడానికి పుట్టారనే భావజాలం నుండి ప్రభుత్వాలు బయటకు రావాలి. వారి సంక్షేమం పట్ల అంకితభావంతో పనిచేయాలి. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించామని గర్వంగా చెబుతున్న ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రతి పేదవానికి ఇల్లు కట్టించామని చెప్పగలరా సచివాలయం ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు పార్టీ ఆఫీసులు యుద్ధ ప్రాతిపదికన నిర్మించిన ప్రభుత్వం పేదల ఇళ్ల విషయంలో అదే వేగం ఎందుకు ప్రదర్శించలేకపోయింది. దేశంలో పేదరికంలో 13వస్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రం పేదరిక నిర్మూలనా కార్యక్రమాలలో భాగమైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరి పేదలకి వ్యతిరేకంగా ఉందని భావించాలి.**



డాక్టర్ తిరునవారి శేషు

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నప్పటికీ దేశంలోని పేదల సొంత ఇంటికల కలగానే మిగిలిపోవడం ఆశ్చర్యమేస్తుంది. ఈ 75 సంవత్సరాల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఇళ్ల నిర్మాణం కోసం అనేక ప్రత్యేక పథకాలు ప్రకటించినప్పటికీ లక్ష్యాలను సాధించడంలో ప్రభుత్వాలు ముందడుగు వేయలేకపోయాయనే చెప్పాలి. ఇందిరాగాంధీ ఇందిరా ఆవాస్ యోజన, వాజపేయి వాల్మీకి ఆవాస్ యోజన, మోడీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన, రాష్ట్రస్థాయిలో రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖరరావులు డబుల్ బెడ్ ఇళ్ల పథకాలు తీసుకువచ్చినా పేదవాడి సొంతింటి కలను నెరవేర్చలేకపోయాయి. పథకాల అమలులో అవినీతి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడం అధికారుల నిర్లిప్తత కలగలిపి ఆవాస్ యోజన పథకాలు లక్ష్యసాధనలో వెనుకబడిపోయినాయి. సమైక్య ఆంధ్ర ప్రదేశ్‌లో ఇందిరమ్మ పథకం ద్వారా ప్రభుత్వం కట్టిస్తున్న ఇందిరమ్మ ఇల్లు అగ్గిపెట్టెలు మాదిరిగా ఉన్నాయని ఎద్దేవా చేస్తూ తెలంగాణరాష్ట్రం ఏర్పాటైన తరువాత పేద ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన వారు రాష్ట్రం ఏర్పాటైన తరువాత అధికారంలోకి వచ్చారు. కానీ హామీ ఇచ్చిన మేరకు పేద ప్రజలకి ఇల్లు నిర్మించి ఇవ్వడంలోనూ, పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసే విషయంలోనూ విఫలమయ్యారనే చెప్పాలి. 2017లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం 28 లక్షల మంది ఇల్లు లేని పేద ప్రజలు ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకుంటే ఈ 8సంవత్సరాల కాలంలో ప్రభుత్వం లెక్కల ప్రకారంగా నిర్మించిన ఇల్లు రెండు లక్షలు మాత్రమే కానీ వాస్తవంగా రాష్ట్రంమొత్తం లక్షఇళ్ల నిర్మాణం కూడా జరగలేదనేది వాస్తవం. ప్రభుత్వం నిర్మించిన ఇల్లు తక్కువే లబ్ధిదారులకు అందించిన ఇల్లు కూడా తక్కువనే చెప్పాలి. పట్టణాల్లో గ్రామాల్లో నిర్మాణం పూర్తయిన ఇళ్ల కేటాయింపులలో కూడా అవకతవకలు నిర్మాణ నాణ్యతాలోపాలు నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం వలన పథకం అసలులక్ష్యం దెబ్బతిన్నదనే చెప్పాలి. రాజకీయ నాయకుల జోక్యం వలన నిజమైన లబ్ధిదారులు ఇల్లు పొందలేకపోతున్నారు. మరికొన్ని ప్రదేశాల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి అయినా లబ్ధిదారులకు అందచేయడంలో జాప్యం వలన లబ్ధిదారులు కొన్నిచోట్ల ఇళ్లను ఆక్రమించుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొమ్మిది బడ్జెట్‌లలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులను కేటాయించారు కానీ ఏ ఒక్క సంవత్సరంలోనూ నిధులను పూర్తిగా ఖర్చుచేయలేదు. ఇళ్లనిర్మాణ లక్ష్యాలను చేరుకోలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి 2021-22బడ్జెట్‌లో 11916 కోట్ల రూపాయలను 2022-23 బడ్జెట్‌లో వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం కోసం 12వేల కోట్ల రూపాయలను కేటాయించారు. 2022-23 బడ్జెట్‌లో వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం కోసం 12వేల కోట్ల రూపాయలను కేటాయించారు. 2022-23 బడ్జెట్‌లో ప్రతి నియోజకవర్గానికి మూడువేల ఇళ్లను రాష్ట్రం మొత్తం నాలుగులక్షల ఇళ్లనిర్మాణం చేపడతామని లక్ష్యంగా నిర్ణయించుకున్నప్పటికీ ఒక్క వ్యక్తిగత ఇల్లుని కూడా నిర్మించలేకపోయినారు. 2018ఎన్నికలలో సొంత భూమి ఉన్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని హామీఇచ్చారు. కానీ ఆ హామీని కూడా తుంగలో తొక్కుతూ ఇప్పుడు కేవలం మూడులక్షల రూపాయలు మాత్రమే ఇస్తామని మాట తప్పారు.



2022 నాటికి దేశంలోని పేదలందరికీ ఇళ్లునిర్మించాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పెద్దఎత్తున రాష్ట్రాలకు నిధులను ఇళ్లను కేటాయిస్తుంది. 2022-23 సంవత్సరానికి గాను ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పట్టణప్రాంతాలలో 80లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇళ్లను నిధులను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకి మళ్లిస్తున్నారనేది వాస్తవం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద లబ్ధిపొందిన లబ్ధిదారుల జాబితాను అందించలేకపోవడం వలన 1120 కోట్ల రూపాయల నిధులనుకేంద్రప్రభుత్వం నిలుపు చేసింది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇళ్ల నిర్మాణ పథకాలను సమన్వయం చేసుకొని పేదలకి ఇల్లునిర్మించాలి కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో పేదలకు కష్టాలు తప్పడం లేదు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిధులన్నీ గడపగడపకే కేటాయిస్తూ తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారని విమర్శించిన వారు ఇప్పుడు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లనుగజ్వేల్ సిద్ధిపేట సిరిసిల్ల నియోజకవర్గాలతోపాటు మరికొంత మంది మంత్రుల నియోజకవర్గాలకే ఎక్కువ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించి మిగతా నియోజక వర్గాలను నిర్లక్ష్యం చేయడాన్ని ఎలా సమర్థించుకుంటారు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు చాలా తక్కువగా ఉండటమే కాదు కేటాయించిన ఇళ్లను కూడా పూర్తి చేయకపోగా పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందచేయడం లేదు. కానీ మిగతా నియోజక వర్గాలతో పోల్చితే గజ్వేల్ సిద్ధిపేట సిరిసిల్ల నియోజకవర్గాలలో పెద్దఎత్తున డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం జరుగుతుందనేది వాస్తవం. తెలంగాణ సంక్షేమానికి స్వర్ణయుగమని ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు ఎక్కడ అమలు కావడం లేదని తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుందని భాకాలు ఊదుతున్న ప్రభుత్వం ప్రభుత్వపెద్దలు ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వడంలో ఎందుకు విఫలమవుతున్నారో చెప్పగలరా? అన్నింటికంటే అత్యంత ఆవశ్యకమైన డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు లాంటి సంక్షేమ కార్యక్రమాన్ని ఎందుకు ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయలేకపోతుందో ప్రజలకి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్రప్రభుత్వం మూడు కోట్ల ఇళ్లను నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న ఇళ్లపథకం పేరుతో 31 లక్షల ఇళ్లను నిర్మించే కార్యక్రమం చేపట్టి మొదటి దశలో పది లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణం దశలో ఉన్నాయి. కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పేదలు ఇళ్లపట్టాల కోసం, ఇళ్లకోసం కళ్లలో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నా ప్రభుత్వం ఆ దిశగాఅడుగులు వేయడం లేదనే చెప్పాలి. నిర్మాణంలో వేగం మందగించడంతో పాటు పథకంలో మార్పులు చేర్పులు పేదల సొంత ఇంటి కలపై నీళ్లు చల్లుతున్నాయి. వందల ఎకరాలు ఉన్నపెద్ద రైతులకు లక్షల రూపాయల రైతుబంధు ద్వారా లబ్ధి పొందడానికి అర్హులే కానీ ఒకే ఇంటిలోని ఇద్దరు వృద్ధులలో మరొకరు పెన్షన్ పొందడానికి అనర్హులు కొద్దిగా ర్యాంకు ఎక్కువ వచ్చిన విద్యార్థులు పూర్తిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందడానికి అనర్హులు. కొత్తగా వృద్ధాప్యపు పెన్షన్లు ఆహార భద్రత కార్డులు పేదలకు ఇవ్వడానికి సంవత్సరాలు ఎదురుచూడటమే సంక్షేమానికి స్వర్ణయుగం అవుతుందా? పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే పేదలు ఎవరికి మొరపెట్టుకోవాలి అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఈ రాష్ట్ర ప్రజలు త్యాగాలుచేయడానికి ఉద్యమాలు చేయడానికి పుట్టారనే భావజాలం నుండి ప్రభుత్వాలు బయటకు రావాలి. వారి సంక్షేమం పట్ల అంకితభావంతో పనిచేయాలి. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించామని గర్వంగా చెబుతున్న ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రతి పేదవానికి ఇల్లు కట్టించామని చెప్పగలరా సచివాలయం ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు పార్టీ ఆఫీసులు యుద్ధ ప్రాతిపదికన నిర్మించిన ప్రభుత్వం పేదల ఇళ్ల విషయంలో అదే వేగం ఎందుకు ప్రదర్శించలేకపోయింది. దేశంలో పేదరికంలో 13వస్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రం పేదరిక నిర్మూలనా కార్యక్రమాలలో భాగమైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరి పేదలకి వ్యతిరేకంగా ఉందని భావించాలి. ●

# విశాఖ ఉక్కును రక్షించుకోవడం అందరి బాధ్యత

సి.హెచ్. ప్రతాప్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం 600 రోజులకుపైగా నిర్విఘ్నంగా సాగుతోంది. విశాఖ ఉక్కు ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం కాకుండా ఉండేందుకు వివిస్‌పి ఉద్యోగులు, యూనియన్ నాయకులు గత ఏడాదిన్నరకుపైగా పోరాడుతున్నారు. మరోవైపు వీరికి లొంగకుండా కేంద్రం తన ప్రయత్నంతాను చేస్తున్నది. విశాఖ ఉక్కు ఉద్యమం 600రోజులకు చేరినప్పటికీ, కేంద్రప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునే సూచనలు మాత్రం కనిపించడంలేదు. విశాఖ ఉక్కు ప్లాంటును అమ్మేయాలన్న కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. ఇలా ఉండగా, ప్రైవేటీకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఇప్పటికే ఢిల్లీలో లావాదేవీల సలహా కమిటీ, న్యాయసలహా కమిటీని ఏర్పాటు చేశారు. కాగా ఇటీవలి ప్రధాని విశాఖ పర్యటనలో విశాఖఉక్కు ప్రైవేటీకరణ అంశంలోఎలాంటి ప్రకటన చేయకపోవడం వలన కేంద్రం తన ప్రైవేటీకరణ దిశగా వడివడిగా అడుగులు వేయనున్నట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. దేశంలోని ప్రతిష్టాకరమైన తొమ్మిది నవరత్న ప్రభుత్వరంగ సంస్థలలో విశాఖ ఉక్కు కర్మాగారం ప్రఖ్యాతి గాంచింది. స్థాపించిన మొదటి సంవత్సరం నుండి వేల కోట్లల్లో లాభాలు గడించింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పించింది. దేశంలోనే అన్ని ఉక్కు కర్మాగారాల కంటే అత్యున్నతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి




పలుమార్లు భద్రతా అవార్డులు, ప్రొడక్టివ్ అవార్డులను అందుకున్న గొప్ప చరిత్ర కలిగిన సంస్థను నేడు నడపలేమనే సాకుతో అమ్మివేయాలని నిర్ణయించడం దురదృష్టకరంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు భావిస్తున్నారు. విశాఖ ఉక్కుప్లాంట్ నేడు నష్టాల్లో కొనసాగడానికి ప్రధాన కారణం సొంతంగా గనులను కేంద్ర ప్రభుత్వం కేటాయించకపోవడమే. గనుల కేటాయింపు కోసం గత కొన్నేళ్లుగా ఈప్రాంత ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాలు, ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నా, అనేకరూపాల్లో ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోంది. ప్రైవేట్ స్టీల్ ప్లాంట్‌లతో సహా దేశంలోని అన్ని స్టీల్‌ప్లాంట్‌లకు సొంతంగా గనులను కేటాయించిన కేంద్రప్రభుత్వం ఇంతటి ప్రతిష్టాకరమైన ప్లాంట్‌కు కేటాయించకపోవడమే కాకుండా ఇప్పుడు ఏకంగా అమ్మాలని చూడడం ఉత్తరాంధ్రప్రజల ఆత్మాభిమానానికి చెంపపెట్టు వంటిది. ఆంధ్రుల హక్కైన విశాఖ ఉక్కురికార్డుల దుమ్ము దులిపింది. నష్టాలు వస్తున్నాయని ప్రైవేటీకరణకు పూనుకున్న కేంద్రానికి షాకిస్తూ గతంలో ఎన్నడూలేనంతగా అన్ని విభాగాల్లో టర్నోవర్ సాధించింది వైజాగ్ స్టీల్‌ప్లాంట్. ఏడాదికాలం నుంచి నిరంతరం పోరాటం చేస్తూనే ఉక్కుసంకల్పంతో ఉత్పత్తిపెంచారుకార్మికులు. ఉక్కు ఉత్పత్తి అమ్మకాలు, ఎగుమతులు ఇలా అన్ని విభాగాల్లో దుమ్మురేపింది విశాఖ స్టీల్‌ప్లాంట్. ముడి ఉక్కు, హాట్ మెటల్, అమ్మకం ఉక్కు ఇలా అన్నిరకాల స్టీల్ ఉత్పత్తి పెరిగింది. గత యేడాదితో పోలిస్తే కళ్లుచెదిరే అమ్మకాలు సాగించింది. నేడు ప్రపంచవ్యాప్తంగా ఉక్కుపరిశ్రమ కోలుకొంటున్న సమయమిది. ఉక్కుకు మార్కెట్‌డిమాండ్ పెరుగుతున్న పరిస్థితుల్లో ఇటువంటి నిర్ణయాలు చేయడం ఏవిధంగాచూసినా సముచితంకాదు. ●

# ఆర్థిక అసమానతలను తొలగించేదెలా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) పెరుగుదల కాని, నికర జాతీయోత్పత్తి పెరుగుదల కానీ, జాతీయ ఆదాయము పెరుగుదల కానీ ఆర్థిక అభివృద్ధికి కొలమానమా? కానేకాదు. ఆర్థిక వృద్ధికి కొలమానం మాత్రమే. దేశ ఆదాయం పెరుగుతుంది. కానీ ప్రజల అందరి ఆదాయాలు పెరగడం లేదు. ఆర్థిక అభివృద్ధిలో ప్రజలు పొందే ఆదాయాలు, ప్రజలు చేసే వినియోగం వారి విద్యా, వైద్య సౌకర్యాలు వారి ఉపాధి అవకాశాలు కనీస అవసరాలు లభ్యత ఇలా ఎన్నో ఉంటాయి. జిడిపి పెరుగుదలలో ఇలా ఆర్థిక అభివృద్ధి కాకుండా ఆర్థిక వృద్ధి మాత్రమే ఉంటుంది. అంటే దేశంలో వస్తుసేవల ఉత్పత్తి మాత్రమే పెరుగుదల ఉంటుంది. ఈ వస్తుసేవలు ఎంత పెరిగాయి అనేది ముఖ్యమా ప్రజలకు అది అందుతున్నాయి అనేది ముఖ్యమా? పెరిగిన వృద్ధికి ప్రక్రియలో జిడిపి అందరికీ చెందితే ప్రజలందరూ పొందగలిగితే అప్పుడు జిడిపి వల్ల ప్రజలు శ్రేయస్సు పెరుగుతుంది. అమెరికా జిడిపిపరంగా ప్రపంచంలో మొదటిస్థానంలో ఉన్నప్పటికీ మానవ వనరుల అభివృద్ధిలో మాత్రం 17వస్థానంలో ఉంది ఎందుకు? ఆ దేశ జిడిపి అందరికీ అందలేదు. మరోవిధంగా చెప్పాలంటే సమ్మిళిత వృద్ధి (ఇంక్లూజివ్‌గ్రోత్) జరగాలి. పెరిగిన ఆదాయాలు ప్రజలందరూ పొందితే ప్రజల భాగస్వామ్యంతో ఉత్పత్తులు జరిగితే ఉపాధి ఉంటుంది. ఉద్యోగాలు వస్తాయి. ఆదాయాలు పెరుగుతాయి పేదరికం పోతుంది ఆదాయ అసమానతలు ఉండవు. ఉన్నత ఆదాయ వర్గాల ఆదాయాలు పెరిగే కొలదీ అల్పాదాయ వర్గాల ఆదాయాలు కూడా పెరిగే విధంగా సంపద ట్రిక్‌ఇల్డౌన్ అంటే పై నుంచి కిందికి ఆదాయాలు మళ్లించగలిగితే భూమిపై ఉన్న నీళ్లు భూమిలోకి పోయినట్లుగా సంపాదన క్రమంగా పేదల దగ్గరికి మరల్చగలిగితే పేదరికం ఉండదు. ఆదాయ అసమానతలు ఉండవు. సంపద ధనికుల దగ్గర మాత్రమే కుప్పలు తెప్పలుగా మిగిలిపోదు. సహజ వనరులపై పెట్టుబడులతో పెరిగిన సంపాదన స్థానిక ప్రజలుకూడా పాలుపంచుకోగలిగితే ఆ పెరిగిన సంపద అందరికీ అందుతుంది. అలా కాకుండా ప్రభుత్వ విధానాలు ధనికులకు, కార్పొరేషన్లకు పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఉంటే పేదలు నిరుపేదలుగాను మిలియనీర్స్ బిలియనీర్స్‌గా మారుతారు. దేశంలో జిడిపి పెరుగుతున్నప్పటికీ అది అందరికీ అందక సామాజిక న్యాయంతో వృద్ధి జరగకుండా ఆర్థిక వృద్ధి మాత్రం జరుగుతున్నది. పెరుగుతున్న జిడిపిలో తమ వాటా ఎంత అనేది సగటు మనిషి సందేహం. 1980-1990 మధ్య కాలంలో పెరుగుతున్న జిడిపి రేట్లో ప్రతి ఒక్క పాయింట్ పెరిగిన శాతానికి రెండు లక్షల ఉద్యోగాలు సంఘటిత రంగంలోనే పెరిగాయని ఆనాడు భారత రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా తెలియ చేసింది. సంఘటితరంగంలో అనగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో జరిగిన ఉద్యోగ కల్పన రిజర్వ్‌బ్యాంకు అంచనా వేసింది. 1980లో 14 శాతం జిడిపి పెరిగితే తద్వారా 28 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. తర్వాత 1990-2000 మధ్యకాలంలో ఉద్యోగాలు పెరుగుదల రేటు జిడిపి పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది. 2000-2010 మధ్యకాలంలో ఒక శాతంజిడిపి పెరుగుదల రేటుకు 52వేల కొత్తఉద్యోగాలు మాత్రమే వచ్చినాయి. ఇలా వరుసగా సగంసగం ఉద్యోగాలు జిడిపి పెరుగుదల రేటుకు తగ్గిపోయినాయి. కాబట్టి జిడిపి పెరుగుదల రేటు ఉద్యోగ కల్పనకుగాని ప్రజాశ్రేయస్సుగాని సూచిక మాత్రం కాదు. ఆ తర్వాత ఈ అంచనాలు రిజర్వ్‌బ్యాంకు వేయడం ఎందుకోమానేసింది. మనదేశంలో 1970 ఆఖరి వరకు కూడా జిడిపి వృద్ధిరేటు 3.6 శాతం జనాభా పెరుగుదల రేటు 2.2 శాతం తలసరి ఆదాయ పెరుగుదలకేవలం 1.4 శాతం మాత్రమేనని దీనివలన ఆర్థిక అభివృద్ధి జరగలేదని ఒక వాదన ఉంది. 1980నుంచి జిడిపి వృద్ధి 5.6శాతం పెరుగుదల జరిగినప్పటికీ 1990 ప్రారంభం నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉందని, సరళీకృత ఆర్థిక విధానాలైనా ప్రైవేటైజేషన్ గ్లోబలైజేషన్, లిబరైజేషన్ వైపుగా మన పాలకులు ఆర్థిక విధానాలను చేపట్టి తద్వారా 1992-93 నుంచి 2000-2001 మధ్యలో జిడిపి వృద్ధిని 6.20 శాతానికి, ఆ తర్వాత 2001-2002 నుంచి 2012-13 మధ్యకాలంలో 7.4శాతానికి పెంచుకోగలిగాం. 2013-14 నుంచి 2019 నుంచి 2020 మధ్యకాలంలో 6.7 శాతంగా జిడిపి వృద్ధిరేటు నమోదు అయింది. అయితే పేదరికం, నిరుద్యోగం ఎన్నడూ లేనంత విధంగా పెరిగిపోయాయి. ప్రపంచ బ్యాంకు ఇటీవల రూపొందించిన పేదరికం, సంపద పంపిణీ 2022 నివేదికలో మనదేశంలో 2.15డాలర్లలో లేదా 177 రూపాయలు రోజుకి ఖర్చుపెట్టలేని వారు 9.3శాతానికి పెరిగారు. ఆర్థిక శాస్త్రవేత్తల ప్రకారం మనదేశ తలసరి ఆదాయం 13వేల డాలర్లు లేదా 10లక్షల 40వేల రూపాయలుంటే తప్ప అభివృద్ధి చెందిన దేశంగా మారలేదు. అయితే నేడు మనదేశ తలసరి ఆదాయం కేవలం ఒకలక్ష యాభైవేల రూపాయలు మాత్రమేఉన్నది. అయితే జాతీయ ఆదాయాన్ని జనాభాతో భాగించపేసి ఇంత తలసరి ఆదాయం మనప్రజలకు ఉన్నదంటే దేశ సంపదను ఆ మేరకు ఎవరు పంపిణీ చేశారు? ఆదాయాలు పెరిగితే పేదరికం, నిరుద్యోగం సహజంగా పోతుందని అందరి అభిప్రాయం. అయితే ప్రపంచ బ్యాంకు ప్రకారం 2020లో మనదేశంలో 9.3శాతం మంది రోజుకు 177 రూపాయలు మాత్రమే ఖర్చు చేయగలుగుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఆదాయ అసమానతలు దేశంలో పెరిగిపోవడం. 1960-70 మధ్యకాలంలో అల్పాదాయ వర్గాలుగా ఉన్న 50 శాతం జనాభాకు 12.29 శాతం సంపద ఉండగా అది 2011-2020 నాటికి 6.12 శాతానికి తగ్గిపోయింది. 1991లో మనదేశంలో ఉన్న బిలియనీర్ల సంఖ్య కేవలం తొమ్మిది. నేడు 1600 మందికి పెరిగారు. పెరిగిన సంపద ఎవరికిపోయింది. 1990లో మనదేశ జిడిపిలో ఒకే ఒకశాతం కలిగి ఉన్న బిలియనర్ల సంపద నేడు 25 శాతానికి పెరిగింది. మన పాలకులు మాత్రం మనదేశ ఆర్థికవ్యవస్థఅమెరికా చైనా తర్వాత మనదే పెద్దదైనా పొడవైన ఆర్థిక వ్యవస్థని గొప్పలు చెప్పుతున్నారు. అంతేకాకుండా అంతర్జాతీయ జిడిపిలో 85 శాతం కలిగిన అగ్రరాజ్యాల కూటమి జి20. దీనికి భారత్ అధ్యక్ష స్థానం లోఉంది. భారత్ ప్రజాస్వామ్యానికి ప్రపంచంలో ఆదర్శప్రాయంగా ఉంది. భారత సంతతికి చెందిన రిషిసునాక్ బ్రిటన్‌ప్రధాని అయ్యారు. ప్రపంచమే వసుదైక కుటుంబంగా మారింది. ఇంటా, బయటా అంతమనదే పైచేయి. అయితే మనదేశంలో మాత్రం పేదరికం, నిరుద్యోగంతో ఉన్న ప్రజలను పట్టించుకోకపోవడం శోచనీయం. అంతా తమతమ రాజకీయ స్వార్థ పరిపాలన విధానాలు. వీటికి పెద్దదిక్కు కార్పొరేటర్స్ వారికి మన రాజకీయ నాయకులు దేశాభివృద్ధికి పెట్టుబడులుఅప్పగించడం, వారు మనదేశ జిడిపిని పెంచడం అది ఏమాత్రం ప్రజలకు అందుబాటులో లేకపోవడం, పేదరికం నిరుద్యోగం ప్రబలిపోవడం, ఆదాయ అసమానతలు పెరగడం చివరికి ప్రభుత్వాలు ఇచ్చేఉచితలతోనే పేదలు జీవించడం శోచనీయం. ●



## సింగపూర్ చేరిన లాలూ ప్రసాద్

**సింగపూర్, నవంబరు 27:** కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం బీహార్ మాజీ సీఎం లాలూప్రసాద్‌యాదవ్ ఆదివారం సింగపూర్ చేరుకున్నారు. డిసెంబర్ 5న లాలూకు కిడ్నీ మార్పిడి జరగనున్నది. లాలూ కుమార్తె రోహిణీ ఆచార్య ఆయనకు కిడ్నీ దానం చేయనున్నారు. లాలూ సింగపూర్ చేరుకోగానే రోహిణి భావోద్వేగానికి గురై ఓ ట్వీట్ చేశారు. 'తండ్రి పేదవ ఉన్న ప్రతిక్షణం సంతోషం సమీపంలోనే ఉంటుంది. ప్రతి సమస్యతో పోరాడటం ఆయన నాకు నేర్పించారు. సమాజంలోని పేద,అణగారిన, దోపిడీకి గురవుతున్నవారికి సహాయం చేయమందించారు' అంటూ ట్వీట్ చేశారు. లాలూ సింగపూర్ చేరుకున్న వీడియోను ఈ ట్వీట్‌కు జత చేశారు. వీల్‌చైర్‌లో కూర్చున్న లాలూకు రోహిణి పాదాభివందనం చేస్తున్న దృశ్యం ఆ వీడియోలో ఉంది. ఇప్పటికే తన తండ్రికి కిడ్నీ దానం చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ రోహిణి పలు ట్వీట్లు చేశారు. తాను ఓ చిన్న కండరం ముక్కను మాత్రమే తన తండ్రికి ఇస్తున్నానని, ఆయన కోసం తాను ఏమైనా చేస్తానని, తన నాన్న పూర్తి ఆరోగ్యంతో రావాలని ప్రార్థించాలని ఆమె ట్విట్టర్ ద్వారా లాలూ అభిమానులను కోరారు.




## జమాతే ఇస్లామీకి చెందిన రూ.90 కోట్ల ఆస్తుల జప్తు

**శ్రీనగర్, నవంబరు 27:** నిషేధిత జమాతే ఇస్లామీకి చెందిన రూ.90 కోట్ల విలువైన 11 ఆస్తులను జమ్మూకాశ్మీర్‌లోని స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎస్ఐఏ) స్వాధీనం చేసుకుంది. జమ్మూకాశ్మీర్‌లో ఈ సంస్థకు చెందిన 200 ఆస్తుల్ని ఎస్ఐఏ గుర్తించింది. తాజాగా జప్తు చేసిన ఆస్తులన్నీ అనంత్‌నాగ్ జిల్లాలోవే. ఆ రాష్ట్రంలో ఉగ్రవాదం, వేర్పాటు వాదాలను జమాతే ప్రోత్సహిస్తున్నదని ఎస్ఐఏ అభియోగాలు మోపింది. జప్తు చేసిన ఆస్తుల్లోకి ప్రవేశాన్ని నిషేధిస్తూ బ్యానర్లను ఏర్పాటు చేసింది. ఈ నెల ప్రారంభంలో షోపియాన్ జిల్లాలో జమాతేకు చెందిన తొమ్మిది ఆస్తుల్ని ఎస్ఐఏ సీజ్ చేసింది. వీటిలో రెండు పాఠశాలల భవనాలను కూడా ఉన్నాయి. యుఏపీఏ, ఉగ్రవాద వ్యతిరేక చట్టాల కింద ఈ ఆస్తుల జప్తుకు జిల్లాల న్యాయమూర్తుల నోటిఫై చేశారు. జమ్మూకాశ్మీర్‌లో జమాతే ఇస్లామీ అతిపెద్ద రాజకీయ,మతపరమైన సంస్థ అన్నది గమనార్హం. 2019లో ఈ సంస్థపై నిషేధం విధించడానికి ముందు ఆ రాష్ట్రంలో భారీగా పాఠశాలల నెట్‌వర్క్‌ను ఆ సంస్థ నిర్వహించింది. ఓవైపు విద్యా సంస్థలు నిర్వహిస్తూనే ఆ ప్రాంతంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్టు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. కాశ్మీరీ ఉగ్రసంస్థ హిజ్బుల్ ముజాహిద్దీన్ భావజాల వ్యాప్తికి ఈ సంస్థ మూలస్తంభంగా ఉన్నట్లు అభియోగాలున్నాయి.



## ఎన్నికల విధుల్లో జవాన్ కాల్పులు
## ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**అహ్మదాబాద్, నవంబరు 27:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల విధులకు నియమితులైన భారతీయ రిజర్వ్‌బెటాలియన్ జవాన్లు ఇద్దరు సహచర జవాను కాల్పుల్లో మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. మణిపూర్ ఐఆర్‌బికి చెందిన ఎస్ఐ నౌమహన్‌సింగ్ సహచరులపై కాల్పులు జరపడంతో ఈ ఘోరం జరిగింది. గుజరాత్‌లోని పోర్బందర్‌లోని గోసా సైక్లోన్‌సెంటర్‌లో ఈ సంఘటన జరిగింది. మృతులు తోయిబా సింగ్, జితేంద్రసింగ్‌లుగా అధికారులు గుర్తించారు. వీరిని అసెంబ్లీ విధులకు నియమించారు. రాత్రి ఏడు గంటలకు ఈ కాల్పులఘటన జరిగింది. ఇద్దరు పారామిలిటరీసిబ్బంది పోర్బందర్ అసెంబ్లీ ఎన్నికల డ్యూటీకి నియమితులయ్యారని విధుల్లో ఉండగానే వారు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. తీవ్ర గాయాలపాలయిన మరో ఇద్దరిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వారిని జామ్‌నగర్ మెడికల్‌కాలేజ్ ఆసుపత్రికి తరలించారు. అదనపు బలగాలను నియమించామని ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని పోర్బందర్ జిల్లామెజిస్ట్రేట్ అశోక్‌శర్మ తెలిపారు. గాయాలపాలైన జవానులు చోరాజిత్ కానిస్టేబుల్‌గా ఉన్నారు. అలాగే రోహిదాస్ నాలాగే రిజర్వ్‌బెటాలియన్‌లోనే పనిచేస్తున్నారు. తక్షణమే పోర్బందర్ ఆసుపత్రిలోప్రాథమిక చికిత్స చేయించి అతర్వాత జామ్‌నగర్‌కు మార్చినట్లు కలెక్టర్ వివరించారు. ఇద్దరిలో ఒకరిపరిస్థితి విషమంగా ఉంది. జవానమధ్య ఘర్షణ ఈ కాల్పులకు దారితీసినట్లు చెపుతున్నా కారణం తెలియరాలేదు.

## హిందీ నిర్బంధం చేయడాన్ని నిరసిస్తూ
## తమిళనాడులో రైతు ఆత్మాహుతి



**చెన్నై, నవంబరు 27:** తమిళనాడుపై హిందీని రుద్దితే దేశ రాజధానిలో బిజెపి నేతృత్వంలోని కేంద్రానికి వ్యతిరేకంగా పార్టీ నిరసన చేపడుతుందని తమిళనాడు అధికార పార్టీ డీఎంకె యువజనవిభాగం కార్యదర్శి సీఎం స్టాలిన్‌కుమారుడు ఉదయనిధి స్టాలిన్ హెచ్చరించారు. రాష్ట్రంలోని సేలం జిల్లాకు చెందిన 85 ఏళ్ల రైతు డీఎంకె కార్యకర్త హిందీ తప్పనిసరిని నిరసిస్తూ డీఎంకె కార్యాలయంవద్ద ఆత్మహత్యకు పాల్పడ్డాడు. డీఎంకె మాజీ వ్యవసాయ సంఘం ఆర్గనైజర్ తంగవేల్ శనివారం ఉదయం మెట్టూరుపక్కనే ఉన్న తలైయూర్‌లోని డీఎంకె కార్యాలయం ముందు హిందీని నిర్బంధంచేయడాన్ని నిరసన తెలిపారు. ఉదయం 11 గంటలప్రాంతంలో తన శరీరాన్ని పెట్రోలుపోసుకుని నిప్పంటించుకున్న తంగవేల్ అక్కడికక్కడే మృతిచెందారు. ఆత్మాహుతికి ముందు తంగవేల్ ఒక బ్యానర్ పట్టుకున్నారు. మోదీ ప్రభుత్వం, కేంద్రం ప్రభుత్వం, మాకు హిందీ వద్దు, మాతృభాష తమిళం, హిందీ విదూషకులభాష, హిందీభాషను నిర్బంధంచేయడం విద్యార్థుల జీవితాలను ప్రభావితంచేస్తుంది. హిందీని వదిలించుకోండి. హిందీని వదిలించుకోండి అని రాసిన బ్యానర్‌చేతబట్టి మరీ ఆయన చనిపోయినట్లు తెలిసింది. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లోని ఐఐటి వంటి సాంకేతిక, సాంకేతికేతర ఉన్నత విద్యాసంస్థల్లో బోధనా మాధ్యమం హిందీ. దేశంలోని ఇతర ప్రాంతాల్లోకూడా ఉండాలని పార్లమెంటరీ ప్యానెల్ సిఫారసుచేయడంతో నిరసన చెలరేగింది.

# ముంబయివాసులను కలవరపెడుతున్న 'మీజిల్స్'
## 300కిపైగా కేసులు నమోదు: వ్యాక్సినేషన్ ముమ్మరం

**ముంబయి, నవంబరు 27:** ముంబయి మహానగరంలో తట్టువైరస్ తీవ్ర స్థాయికి చేరుతోంది. మరో 32 మంది చిన్నారులు ఈ వైరస్‌బారినపడ్డారు. బృహన్‌ముంబై మున్సిపల్‌కార్పొరేషన్ వైద్య అధికారులు మీజిల్స్ వైరస్ వ్యాప్తిని ధృవీకరించారు. మొత్తం 300కిపైగా కేసులుపెరిగినట్లు తేలింది. రెండునెలల్లోనే 200 వరకూ కేసులు నమోదయినట్లు వైద్య అధికారులు తెలిపారు. భారీ స్థాయిలో కేసులునమోదుకావడం ఆందోళన కలిగిస్తోంది. మీజిల్స్ బారినపడిన గోవిండిలోని మురికివాడలో నివసిస్తున్న ఎనిమిదినెలల బాలుడు చనిపోయాడు. దీనితో మీజిల్స్‌తో నగరంలో మొత్తం 13 మందిచిన్నారులు చనిపోయినట్లు తేలింది. బిఎంసిపరిధిలోని ముంబై, మాలేగావ్,భివాండి, థాణె, నాసిక్, అకోలా, కళ్యాణ్ తదితర ప్రాంతాల్లో ఈమీజిల్స్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆరోగ్యసిబ్బంది ఆ ప్రాంతాల్లో వ్యాక్సినేషన్ ముమ్మరంచేసారు.1,34,833మంది తొమ్మిది నెలలనుంచి ఐదేళ్లమధ్య వయసున్న చిన్నారులకు మీజిల్స్ రుబెల్లా ప్రత్యేకడోసులను పంపిణీచేస్తున్నారు.



మహారాష్ట్రలోనే కాదు ఇతర రాష్ట్రాల్లోనూ ఈకేసులు పెరుగుతున్నాయి. బీహార్, గుజరాత్, హర్యానా, జార్ఖండ్; కేరళ లోనూ మీజిల్స్ కేసులు నమోదవుతున్నాయి. అంటువ్యాధివంటి ఈ వైరస్‌సోకిన వ్యక్తి శ్వాస తీసుకున్నా, దగ్గినా, తుమ్మినా బైటకు వచ్చే తుంపర్ల ద్వారా కూడా వ్యాప్తి చెందుతుంది. తర్వాత వైరస్ వాతావరణంలో రెండు గంటలపాటు యాక్టివ్‌గా ఉంటుంది. వయసుతో సంబంధం లేకుండా ఈ వ్యాధి ఎవరికైనా సోకుతుంది. సాధారణంగా చిన్నపిల్లలకు ఎక్కువ వస్తుంది. దగ్గుతోపాటు జ్వరం జలుబు కళ్లు ఎర్రగా మారడంవంటి లక్షణాలుంటాయి. చర్మంపై కురుపులు వస్తాయి. తల భాగం నుంచి శరీరంలో ప్రతిభాగంలోనూ ఏర్పడతాయి. ఈ వ్యాధి నుంచి ఏడు, పది రోజుల్లో కోలుకుంటారు. చకానీ పిల్లల్లో కొంచెం తీవ్ర స్థాయికి వెళ్లే అవకాశాలున్నాయి. టీకా ద్వారానే ఈ వ్యాధిని నియంత్రించాలి. చిన్నపిల్లలకు ఏడాదిలోపే ఇవ్వాలి. పూర్తి రక్షణకోసం రెండుడోసుల వ్యాక్సిన్ అవసరం అవుతుంది. రోగనిరోధకశక్తి తక్కువ ఉన్నవారికి ఈ వైరస్ వెంటనే సోకుతుంది.

# సిఏఏను బెంగాల్‌లో అమలు చేస్తాం

## ధైర్యముంటే అడ్డుకోవాలని మమతాబెనర్జీకి బిజెపి సవాల్

**కోల్‌కతా, నవంబరు 27:** బెంగాల్ రాజకీయాల్లో పౌరసత్వ సవరణ చట్టం(సిఏఏ)పై మరోసారి సవాళ్లు, ప్రతిసవాళ్లు మొదలయ్యాయి. బెంగాల్‌లో సిఏఏను అమలు చేసి తీరుతామని, ధైర్యం ఉంటే దానిని అడ్డుకోవాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీకి ప్రతిపక్ష బిజెపి నేత సువేందు అధికారి సవాల్ విసిరారు. తమ రాష్ట్రంలో సిఏఏను అమలు కానివ్వమని ఇప్పటికే పలుమార్లు మమత హామీ ఇచ్చారు. బంగ్లాదేశ్ మూలాలున్న మతువా వర్గం ప్రజలు అధికంగా ఉన్న నార్త్ 24 పరగణాల జిల్లాలోని ఠాకూర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో సువేందు ఈ వ్యాఖ్యలు చేశారు. బెంగాల్‌లో సిఏఏను అమలు చేయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని కేంద్రమంత్రి శాంతను ఠాకూర్ అన్నారు. మరోవైపు మతువా వర్గానికి పౌరసత్వం కల్పిస్తామని సువేందు హామీ ఇచ్చారు. బెంగాల్‌లోని నదియా,నార్త్,సౌత్ 24 పరగణాల జిల్లాల్లో మతువా వర్గానికి చెందిన 30 లక్షలమంది ఉన్నారు. వీరి ప్రభావం ఐదు లోక్‌సభ, 50 అసెంబ్లీ స్థానాలపై ఉంటుంది.

బిజెపి నేతల వ్యాఖ్యలపై టిఎంసి సీనియర్ నేత, బెంగాల్ మంత్రి ఫిర్హాదద్ హాకీం స్పందించారు. 2023లో పంచాయతీ ఎన్నికలు, 2024లో లోక్‌సభ ఎన్నికల్లో ఓటుబ్యాంక్ రాజకీయాలపై కన్నేసిన బిజెపి నేతలు సిఏఏకార్డును అందుకు ప్రయోగిస్తున్నారని ఆయన విమర్శించారు. అయితే, తమ ప్రభుత్వం దానిని రాష్ట్రంలో అనుమతించదని హాకీం అన్నారు. అఫ్ఘానిస్థాన్,బంగ్లాదేశ్, పాకిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన హిందూ, సిక్కు, బౌద్ధ, పార్సీ, క్రిష్టియన్ మతాలకు చెందినవారికి భారత




పౌరసత్వం కల్పించేందుకు సిఏఏను కేంద్రం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. సిఏఏను 2019,డిసెంబర్ 11న పార్లమెంట్ ఆమోదించింది. ఆ తర్వాత రోజే దానిని నోటిఫై చేసింది. అయితే, సిఏఏ నిబంధనలను రూపొందించనందున ఇప్పటివరకు ఆ చట్టం కింద ఎవరికీ పౌరసత్వం కల్పిం చలేదు. ఆ తర్వాత దేశంలో కరోనా కేసులు పెరగడం, సిఏఏకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు తలెత్తడంతో అమలు ప్రక్రియ ఆగిపోయింది. ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా సిఏఏను అమలు చేస్తామని మరోసారి హామీ ఇచ్చారు.

# మసీదును పోలిన బస్టాప్‌ను కూల్చేయాలని ఎంపి డిమాండ్

## డిజైన్ మార్చి పూర్తిచేసిన యంత్రాంగం

**మైసూరు, నవంబరు 27:** కర్ణాటకలోని రాచనగరి మైసూరులో మసీదును పోలిన బస్‌స్టాప్ వ్యవహారం మలుపుతిరిగింది. బిజెపి ఎంపి హెచ్చరికలతో మసీదును పోలిన బస్టాప్ ఇపుడు రూపం మార్చాల్సి వచ్చింది. కేరళ కర్ణాటక సరిహద్దుల్లోని మైసూరు ఊటీ జాతీయ రహదారి 766పై బస్టాప్‌ను తొలుత మసీదు ఆకారంలో మూడు డోమ్‌లతో నిర్మించారు. మధ్యలోపెద్దది, ఇరు వైపులా డోమ్‌లు చిన్నవిగా ఉండి బంగారురంగువేసారు. ప్రస్తుతం మధ్యలోని పెద్ద డోమ్ మాత్రమే ఉంచి రెండువైపులా వాటిని తొలగించి ఎరుపురంగును వేయడం గమనార్హం. బస్టాప్ మసీదును పోలి ఉండటంపై బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇందుకు సంబంధించిన ఫోటోను సోషల్‌మీడియాలో చూసానని అన్నారు. బస్టాండ్‌ను వెంటనే కూల్చేయాలని లేదంటే తానే జెసిబి తెచ్చి కూల్చేస్తానని ఇంజనీర్లను హెచ్చరించారు. ఇదికేవలం సీదు మాత్రమేనని గుంబజ్‌వంటినిర్మాణాలు మైసూరులోని



చాలాప్రాంతాల్లో ఉన్నాయని, మూడునాలుగురోజుల్లోనే కూల్చివేయాలని ఇంజనీర్లను హెచ్చరించినట్లు చెప్పారు. ఈట్వీట్‌పై విపక్షాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాయి. బిజెపి ఎమ్మెల్యే రామ్‌దాస్ తన సొంత డబ్బులతో దీనిని కట్టించారు. ఎంపి వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ మైసూరు ప్యాలెస్ స్ఫూర్తితో డిజైన్ రూపొందించినట్లు చెప్పారు. అనంతరం స్థానిక ప్రజలనుద్దేశించి లేఖరాసిన ఎమ్మెల్యే అందుకు క్షమాపణలుచెప్పారు. కేవలం మైసూరు వారసత్వాన్ని దృష్టిలో పెట్టుకుని ఈనిర్మాణం చేసినట్లు చెప్పారు. భిన్నస్వరాలు రావడంతో డోమ్స్ తొలగిస్తున్నట్లు చెప్పారు. మసీదును పోలిన బస్టాండ్ కొత్తరూపు సంతరించుకుంది. బస్టాండ్ మార్పులకు సంబంధించిన ఫోటోలు ఎంపి సిన్హా తన ట్విట్టర్‌లో షేర్‌చేసారు. బిజెపి ఎమ్మెల్యే రామ్‌దాస్ స్థానిక యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిన్హా ట్వీట్ పరిగణనలోనికి తీసుకున్న హైవే అథారిటీ బస్టాప్‌ను కూల్చేయాలని మైసూరు కార్పొరేషన్, కర్ణాటక గ్రామీ ణమౌలిక వసతుల అభివృద్ధి సంస్థలకు నోటీసులు జారీ చేసింది. అయితే ఈలోపే బస్టాండ్ ఆకృతిని మార్చివేయడంతో వివాదం సద్దుమణిగింది.

# వారసురాలితో ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్, వారంలో రెండోసారి దర్శనం

## క్షిపణి శాస్త్రసవేత్తలతో గ్రూప్ ఫొటో




**సియోల్, నవంబరు 27:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ తన వారసురాలిగా రెండో సంతానం, మొదటి కుమార్తెగా భావిస్తున్న జు అయేను పరిచయం చేస్తున్నట్లుగా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వారం వ్యవధిలో తన కుమార్తెతో కిమ్‌జోంగ్ రెండుసార్లు దర్శనమీయడంతో ఊహాగానాలు బలపడుతున్నాయి. తన భార్యను మాత్రమే ఆయా ప్రత్యేక సందర్భాల్లో బయటకు తోడ్కొని వచ్చిన కిమ్‌జోంగ్ ఇటీవల కూతురిని వెంట తీసుకురావడం చర్చకు తావిచ్చింది. గతంలో ఎన్నడూ తన వారసుల గురించిన సమాచారాన్ని లీక్ చేయకుండా కిమ్ జాగ్రత్తపడ్డారు. వారసురాలిగా భావిస్తున్న జు అయేకు 9 లేదా 10 ఏళ్ల వయసుంటుందని అంచనా. తాజాగా క్షిపణి శాస్త్రవేత్తలతో సమావేశానికి జు అయేను కిమ్ వెంటతీసుకెళ్లిన ఫోటోలను ఉత్తరకొరియా అధికారిక మీడియా కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ విడుదల చేసింది. దాంతో, కిమ్ తర్వాత ఉత్తరకొరియా అధికారిక పగ్గాలను చేపట్టేది జు అయే అన్న చర్చ జరుగుతోంది. తాజాగా విడుదల చేసింది గ్రూప్ ఫోటోగా కనిపిస్తోంది. ఈ ఫోటోలో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులతో కిమ్, తన కూతురితో కనిపిస్తున్నారు. ఉత్తరకొరియా ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న హస్వాంగ్ 17 బాలిస్టిక్ ఖండాంతర క్షిపణికి తుదిమెరుగులు దిద్దుతున్నట్లు తెలుస్తోంది. ఇది అమెరికా ప్రధాన భూభాగాన్ని తాకగలదని అంచనా వేస్తున్నారు. 2009లో వివాహమైన కిమ్‌కు మొత్తం ముగ్గురు సంతానమున్నట్లు దక్షిణ కొరియా మీడియా చెబుతోంది. మొదట 2010లో కుమారుడు, రెండో సంతానంగా 2013లో కుమార్తె(వారసురాలిగా భావిస్తున్న బాలిక),2017లో మరో కుమార్తె జన్మించినట్లు మీడియా కథనం.

# జైలు గదిలో ఆప్ మంత్రి సత్యేంద్రకు పదిమందితో సేవలు!

**న్యూఢిల్లీ, నవంబరు 27:** ఢిల్లీ మంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సత్యేంద్రజైన్ తీహార్ జైలులో వివిఐపి సౌకర్యాలు పొందుతున్న వీడియోలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. బిజెపి విడుదల చేసిన ఈ వీడియోలు ఆప్ పార్టీని ఇరకాటంలో పెట్టాయి. జైల్లో ఉన్న వ్యక్తికి ఇలాంటి సౌకర్యాలు లభించడంపై ఢిల్లీ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పుడు ఈ విషయంలో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. జైలు గదిలో సత్యేంద్రజైన్‌కు అన్ని సేవలను అందించటానికి పది మంది వ్యక్తులను నియమించినట్లు తెలుస్తోంది. ఇందులో ఎనిమిది మంది జైన్ అవసరాలను చూసుకుంటున్నారు. ఆయన గదిని శుభ్రం చేయడం, మంచం వేయడం, బయట నుంచి ఆహారం, మినరల్ వాటర్, పండ్లు, బట్టలు అందించడం వంటి సేవలు చేస్తున్నారు. ఆయన పర్యవేక్షకులుగా మరో ఇద్దరు వ్యక్తులు పనిచేశారని తీహార్ జైలు వర్గాలు చెప్పినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనం ప్రచురించింది. మరోవైపు జైలులో ప్రత్యేక ఆహారం కోరుతూ సత్యేంద్ర జైన్ వేసిన పిటిషన్ రోస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. తనకు జైన్ ఆహారం ఇవ్వలేదని, ఆలయ ప్రవేశం లేదని పేర్కొన్నారు. తాను ఆలయానికి వెళ్లకుండా సాధారణ ఆహారం తిననని చెప్పారు. కొన్ని రోజులుగా తనకు సరైన ఆహారం అందడం లేదని ఆప్ నేత చేసిన ఫిర్యాదుపై తీహార్ జైలు అధికారులను కోర్టు సమాధానం కోరింది. తనకుజైలులో పండ్లు, డ్రైఫ్రూట్స్ కావాలంటూ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి వికాస్ ధుల్ తోసిపుచ్చారు.





# పొట్టకోస్తే 187 కరెన్సీ నాణేలు!

## కర్ణాటక వ్యక్తికి సర్జరీచేసి విస్తుపోయిన వైద్యులు

**బెంగళూరు,నవంబరు 27:** కర్ణాటకలోని ఒక వ్యక్తి కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరితే వైద్యుల పరీక్షల్లో ఆయన పొట్టలో కరెన్సీ నాణేలను గుర్తించి విస్తుపోయారు. బాగల్‌కోట్ ప్రాంతంలోని హెచ్ఎస్‌కె ఆసుపత్రిలో 58 ఏళ్ల వ్యక్తి కడుపునొప్పితో చేరాడు. ఆతడికి వైద్యులు ఎండోస్కోపీ నిర్వహించారు. అప్పుడు స్కానింగ్ రిపోర్టులో షాకింగ్ అంశాల బయటపడ్డాయి. ఆవ్యక్తి కడపులో నాణేలు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సర్జరీచేసి ఆతని పొట్టనుంచి ఐదురూపాయల నాణేలు 56, రెండురూపాయల నాణెలు 51, ఒకరూపియా నాణేలు 80 లభించాయి. మొత్తం 187 నాణేలను వెలికితీసిన వైద్యులు విస్తుపోయారు. వైద్యులు డా.ఈశ్వర్ కలబురాగి, డా.ప్రకాష్ కట్టిమాని, ఆంక్యుపంక్చరిస్ట్ డాక్టర్ అర్చన, డాక్టర్ రూపా హులకుండే బృందం విజయంతంగా శస్త్రచికిత్స చేసారు. కడుపులో ఇన్ని నాణేలెందుకు బయటపడ్డాయలో తెలియలేదు. దేశ విదేశాల్లో కూడా వైద్యులకు ప్రశంసలు లభించాయి. అత్యంత అరుదుగా కడుపులో వెంట్రుకలు లభిస్తుంటాయి. కొందరైతే చిన్నచిన్న ఆట వస్తువులు కూడా మింగేస్తుంటారు. కడుపులో రాళ్లు, ఇతర బరువైన వస్తువులు ఉన్న సంఘటనలు కూడా వెలుగులోకివచ్చాయి. ఈసారి ఏకంగా 187 కరెన్సీ నాణేలు కడుపులోనుంచి బయటపడటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.



# విస్తరిస్తున్న మహమ్మారి కరోనా
## 64.61 కోట్లకుపెరిగిన కేసులు
## 66.36 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, నవంబరు 27:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ మళ్లీ విస్తరిస్తోంది. చిన్న దేశాలు మరీ భయపడిపోతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 64.61కోట్లమందిక కరోనాసోకి 66.36 లక్షలమంది చనిపోయారు. మరో 36,410 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.77 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.60లక్షలమందిచనిపోయారు. 7616 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 11.90 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.63లక్షలమందిచనిపోయారు. మరో 8134 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.69లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.86 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.97 లక్షలమంది చనిపోయారు.మరో 9504 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 69.87లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.35 లక్షలమందిచనిపోయారు. మరో 10,167 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.46 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనాకేసులు 1.27 కోట్లవరకూ ఉన్నాయి. 2,58,073 మరణాలు నమోదుకాగా రికవరీలు 1.20 కోట్లకుపైబడ్డాయి. 4,30,799 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.29 కోట్లమందికికరోనాసోకి వారిలో 22,157 మంది చనిపోయారు. రికవరీలు 1,27కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,99,180 మంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లో చేరి సతమతం అవుతున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 343, మృతులు 4
## దేశంలో మొత్తం బాధితులు 4,46,71,562

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 343 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,71,562కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41, 35,687 మంది కోలుకోగా 5263మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,30,612కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 81,35,620కి చేరగా, 79, 86,710మంది వరకు కోలుకున్నారు.1,48,406మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,913కి చేరింది. అందులో 67,52,658 మంది కోలుకున్నారు.71,490మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,104కి చేరింది.అందులో 40, 29,183మంది కోలుకున్నారు. 40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,062కి చేరింది. అందులో 35,55,720 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఫుట్‌బాల్‌పై అభిమానంతో కేరళ నుంచి ఖతార్‌కు కారులో మహిళ ప్రయాణం




**తిరువనంతపురం, నవంబరు27:** భారత ప్రజలు క్రికెట్‌ను ఎంతగానో అభిమానిస్తారు. క్రికెటర్లను దేవుళ్లుగా ఆరాధిస్తారు. పశ్చిమ బెంగాల్, గోవా, కేరళలో మాత్రం మెజారిటీ ప్రజలు ఫుట్‌బాల్‌ను ఇష్టపడతారు. పలువురు సాకర్ మేటి క్రీడాకారులకు ఎంతో మంది వీరాభిమానులు ఉంటారు. అర్జెంటీనా సాకర్ దిగ్గజం లియోనల్ మెస్సీకి భారత్‌లో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. కేరళకు చెందిన అలాంటి ఓ మహిళా అభిమాని అతని కోసం పెద్ద సాహసమే చేసింది. అయిదుగురు పిల్లలకు తల్లి అయిన 33 యేళ్ల నాజి నౌషి అనే సదరు వీరాభిమాని ఫిఫా ప్రపంచకప్‌లో మెస్సీ ఆట చూసేందుకు కేరళ నుంచి ఖతార్ వెళ్లింది. ఇందులో విశేషం ఏముందని అనుకుంటున్నారా? ఆమె కారులో ఒంటరిగా ఖతార్‌కు చేరుకుంది. ఫిఫా ప్రపంచకప్, మెస్సీ ఫొటోలతో ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసిన ఓ ఎస్‌యువికారులో అక్టోబరు 15న మొదలైన ఆమె ప్రయాణం దేశ తీరాలు దాటి ఖతార్ చేరింది. అయితే అర్జెంటీనా జట్టు ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఓడిపోవడంతో అందరు అభిమానుల మాదిరిగానే ఆమె కూడా షాక్‌కు గురైంది. కానీ, మెస్సీ సేన పుంజుకుంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. తను చెప్పినట్లుగానే అర్ధరాత్రి జరిగిన మ్యాచ్‌లో అర్జెంటీనా 2-0 గోల్స్ తేడాతో మెక్సికోను ఓడించి ప్రపంచకప్ నాకౌట్ రేసులో నిలిచింది.

## చంద్రబాబు కంట్లో ఆనందం కోసం పవన్ చూస్తున్నారు

# పవన్ కల్యాణ్ శాపనార్థాలు సిఎం జగన్‌ను ఏమీ చేయలేవు

### మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:**రాజకీయాల్లో కులాల ప్రస్తావన తీసుకుని వస్తూ,తమను ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన పవన్ కల్యాణ్ ఇప్పుడు తనపై తన సామాజిక వర్గ నాయకులతో విమర్శలు చేయిస్తున్నారంటూ ప్రసంగించడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు.ఆయన తమను ప్రస్తావిస్తేనే తిరిగి కౌంటర్ ఇచ్చామని గుర్తించలేని స్థితిలో ఉన్నాడా ?అని ప్రశ్నించారు. మా వాళ్ళు జగన్‌కు వెనుక ఉన్నారంటూ తమను అవమానకరంగా మాట్లాడిన ఘటనలు ఆయన గుర్తులేవా అన్నారు.ఎంత నీతిమాలిన తనంతో ఆయన వ్యవహరించారో.మంగళగిరి సమావేశంలో తమపై విమర్శలు చేసినప్పుడు తాను తన సామాజిక వర్గీయులపై రెచ్చిపోతున్నానే విషయం గుర్తులేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు కళ్ళలో ఆనందర కోసం తమని అవమానపరిచిన సంగతి గుర్తులేదా పవన్ అంటూ ఏద్దేవా చేసారు.జనసేన అధినేత పవన్ కల్యాణ్ సీఎం జగన్‌పై చేసిన ఆరోపణలపై మాజీ మంత్రి నాని తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు.జనసే అధినేత మాట్లాడితే చంద్రబాబు ఆనందం కోసం ఇష్టవచ్చినట్లు పవన్ సవాళ్ళు చేస్తున్నాడన్నారు.ఈ విషయంలో ఆయనకు విక్షచణ ఉండదు,కాని ఇతరులకు ఉండాలన్నారు. ఆయన గతంలోను,ఇప్పుడు ఒక్కటే నినాదం చేస్తున్నారని జగన్‌ను గెలవనీయమంటే కేకలు వేస్తాడన్నారు.మమ్మల్ని గెలిపించేది.ఓడించేంది ప్రజలు అన్నారు.అసలు తమను ప్రశ్నించడానికి పవన్ కల్యాణ్ ఎవ్వరు అని ప్రశ్నించారన్నారు.చంద్రబాబు కళ్ళలో ఆనందం కోసం తమపై పవన్ విమర్శలు చేసారని పేర్నినాని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.తమ ప్రభుత్వాన్ని కూల్చుతానని పవన్ పదే, పదే అంటున్నాడన్నారు.పవన్ నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని చెప్పారు. ప్రధాని మోదీని వైజాగ్‌లో కలిసొచ్చిన తరువాత.204 తరువాత ప్రధానిని కలిసి 8 ఏళ్ళు అయ్యిందని పవన్ కల్యాణ్ చెప్పాడన్నారు.ఇవాళేమో 2014 తరువాత ప్రధానిని వివిధ సందర్భాల్లో కలిసినా చెబుతున్నారన్నారు.ఏదీ నిజమన్నారు.2014లో వైకాంగ్రెస్ పార్టీని వ్యవస్థాపించిన అతి స్వల్పకాలంలోనే నిజాలను నిక్కచ్చిగా చెబుతూ తమ పార్టీ అధినేత జగన్ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చారన్నారు.తమ పార్టీకి 67సీట్లు వచ్చాయన్నారు.చంద్రబాబు 23 మంది ఎంఎల్‌ఏలను తమ పార్టీ నుంచి కొనుగోలు చేసినా జంకలేదన్నారు.ధైర్యంగా ప్రజల్లోకి వెళ్ళి చేయగలిగిన వాగ్దానాలు వివరించారన్నారు.రు.151 సీట్లు ప్రజలు ఇచ్చారన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు 97శాతం అమలు చేసారన్నారు. ప్రజాభిమానంతో 175 సీట్లు గెలవగలమని ముందుకు వెళ్తున్నామన్నారు.పవన్ కల్యాణ్ నోట్లో వేసుకుని చూస్తాడన్నారు. ఆయన శాపనార్థాలు సీఎం జగన్‌ను ఏమీ చేయలేవన్నారు.





## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్27,ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను ఆదివారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి దూపాల వెంకటరమణ శ్రీశైలంకు మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు.కాగా వారికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ సహాయ కార్య నిర్వహణాదికారి మోహన్,ప్రజాసంబందాల అదికారి టి.శ్రీనివాసరావు అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా సాదర స్వాగతం పలికారు.తదుపరి వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకొని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్థప్రసాదాలును అందించారు.తదుపరి దేవస్థానం ఆదికారులు శేషవస్త్రలతో సత్కరించి,లడ్డూప్రసాదాలు అందజేసారు.

## కాచిగూడ - తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 27 ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కాచిగూడ-తిరుపతి-కాచిగూడల మధ్య పలు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07473 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ మాసంలో 2, 09, 16, 23, 30 తేదీల్లో ప్రతిశుక్రవారం సాయంత్రం 5:20 గంటలకు కిచిగూడ నుంచి బయల్దేరి, శనివారం ఉదయం 7:20 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07474 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 3, 10, 17, 24, 31 తేదీల్లో ప్రతి శనివారాల్లో సాయంత్రం 7:30 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 9:10 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు మల్కాజిగిరి, జనగాం, ఖాజీపేట, వరంగల్లు, మహబూబ్‌బాద్, డోర్నకల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడేరు, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు స్వామివారి లడ్డూప్రసాదం విక్రయాలకు సంబంధించి, భక్తులకు మరింత సులభంగా లడ్డూలు అందించేందుకు వీలుగా 95మంది ఉద్యోగులను డిప్యూటేషన్‌పై తిరుమలకు పంపారు. వివిధ విభాగాల్లో జూనియర్ అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహిస్తున్న ఈ ఉద్యోగులందరూ 10 రోజులపాటు డిసెంబర్ 6వతేదీ వరకు లడ్డూ కౌంటర్లలో సేవలందిస్తారు. ఈ సిబ్బందిని డిప్యూటేషన్‌పై పంపి పోటు ఎఇఓ వీరి సేవలను అందుకునేలా చూస్తారు. ఇప్పటికే తిరుమలలో వారాంతం భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగినపుడు లడ్డూలు విక్రయాలు ఆలస్యమవుతోంది. అంతేగాక ఏజెన్సీ ద్వారా సిబ్బంది పై వీరి అజమాయిషీ ఉంటుంది.

## రాష్ట్రానికి పట్టిన చీడను వదిలించుకోవాలి

## టిడిపి పరిశీలకుడు యర్రా వేణుగోపాలరాయుడు

**రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రానికి పట్టిన చీడను వదిలించుకోవడానికి టిడిపి శ్రేణులు రాబోయే ఎన్నికల్లో సమిష్ఠిగా పనిచేయాలని అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజక వర్గ టిడిపి పార్టీ పరిశీలకులు యర్రా వేణుగోపాలరాయుడు అన్నారు. ఆదివారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు అద్యక్షతన భాదుడే.బాధుడు, రాష్ట్రానికి ఇదేం ఖర్మ అవగాహన కార్యక్రమం జరిగింది. జెడ్డంగిలో మూడు రోడ్ల కూడలిలో టిడిపిపార్టీ జెండాను నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఎగురవేసారు. జెడ్డంగి వారపుసంత, గ్రామవీధులు గుండా ర్యాలీని నిర్వహించారు. తదుపరి జరిగిన పార్టీ సమావేశంలో వేణుగోపాలరాయుడు మాట్లాడుతూ విప్లవవీరుడు అల్లూరిసీతారామరాజు నడయాడిన గడ్డలో నేడు గిరిజనుల అభివృద్ధికి కేటాయించాల్సిన ఎస్సీ ఎస్టీ నిధులు వివిధ పథకాలకు దారిమళ్ళించడంపై ప్రభుత్వం గిరిజనుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గొర్లె సునీత మాట్లాడుతూ ఒక్క చాన్స్ అని రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసారన్నారు. వంతల రాజేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబునాయుడుని విమర్శించే అర్హత ఎమ్మెల్యేకు లేదన్నారు. టిడిపి కార్యకర్తలు, నాయకులు జోలికి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. ల్యాండ్ సాండ్, వైన్ మైన్ పై మాత్రమే ఈప్రభుత్వం దృష్టి సారించిందని అరకు టిడిపి పార్టీ ఉపాద్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బాబూరమేష్ మాట్లాడుతూ కుంటిసాకులుతో ప్రభుత్వ పథకాలను తొలగిస్తున్నారన్నారు.

ఈప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా నిర్మాణం జరుగలేదని మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు వెల్లడించారు. ఈకార్యక్రమంలో వంతల రాజేశ్వరి, గొర్లె సునీత, మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూరమేష్, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, యంపిటిసిలు మీనవల్లి సుబ్బారావు, నల్లా సత్యనారాయణ, నియోజకవర్గ తెలుగు యువత అద్యక్షులు మఠం విజయ్‌బాస్కర్, కొప్పిలి తిరుమలనాగిరెడ్డి, నిరంజనీదేవి, తీగల ప్రభ, ముప్పన కేశవ్, మనువర్తి రామకృష్ణచౌదరి, వెంకట్రావు చౌదరి, నాగబాబు, కాళ్ళకూరి సుందరం, బారంగి అనుదీప్, పులిమెట్ల వెంకటరమణ, చెక్కా పండు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 90 గ్రామాలకు విజయవాడ దుర్గా మల్లేశ్వరస్వామి ప్రచార రథయాత్ర

### ఆలయ ఇఒడి భ్రమరాంబ

**రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 90 గ్రామాల్లో ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి ప్రచార రథయాత్ర జరుగుతున్నట్లు ఎగ్జిగ్యూటివ్ ఆఫీసరు డి.బ్రమరాంబ అన్నారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో ప్రచార రథయాత్ర సాగింది. సోమవారం కూడా యాత్ర జరుగనున్నది. మండలంలో గ్రామగ్రామాన అమ్మవారి రథానికి ముందు జలాలను వారిధిగా పోసి , డప్పులు, కోలాట నృత్యాలతో ప్రతీ ఊరులో ఊరేగింపు, దుర్గాఅమ్మవారు తమ గ్రామం వచ్చిందని భక్తితత్వంతో హారతులు ఇచ్చి పూజలు చేయడం జరిగింది. వేదపండితులు ఉమాకాంతశర్మ, శ్రీదర్‌శర్మ, నాగరాజుశాస్త్రి, గంగాధరశాస్త్రి భక్తులను ఆశీర్వదించారు. జెడ్డంగిలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, గురుభవానీలు తోట సూరిబాబు, మాడెం కళ్యాణం, వూర వీర్రాజులు రథానికి స్వాగతం పలికారు. ఎగ్యిగ్యూటివ్ ఆఫీసరు బ్రమరాంబ మాట్లాడుతూ ఈనెల 24 తేదీన విజయవాడలో బయలుదేరిన ప్రచార రథం తాడేపల్లి గూడెం, తణుకు, పెనుగొండ, మండపేట, కోరుమిల్లి మీదుగా అల్లూరి జిల్లాకు రథం చేరిందన్నారు.

వచ్చే నెల నాలుగో తేదీ నాటికి పూర్వపు జిల్లాలు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో ప్రచారరథం యాత్ర కొనసాగుతుందని తెలిపారు. వచ్చే నెల 15 తేదీ నుండి 19తేదీ వరకూ చండీయాగం విజయవాడలో జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో శింగిరెడ్డి రామకృష్ణ, గురుభవానీలు తోట సూరిబాబు, మాడెం కళ్యాణం, వూర వీర్రాజు, నానాజీ, గణజాల తాతారావు, బదిరెడ్డి శ్రీధర్, నాగు, భారీ ఎత్తున భక్తులు, భవానీలు పాల్గొన్నారు.

## జనసేన కాదు స్వామీ, ఇది విప్లవ సేన, ఫ్యాడలిస్టిక్ కోటలు బద్దలు కొడతాం: పవన్ కల్యాణ్

- ప్రభుత్వ అవినీతి వల్లే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది
- లస్కర్ రామయ్య వందల మంది ప్రాణాలు కాపాడారు

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:**అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్పాలంటే తాను సరిపోతానని,ఇందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వరకు వెళ్ళాల్సి పనలేదన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన ఇసుక తవ్వకాల వల్లె అన్నమయ్య ప్రాజెక్ట డ్యామ్ కొట్టుకుని పోయిందని జెఎస్పీ అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు.ఈ ప్రమాదంలో వందలాది పశువులు ప్రాణాలు కోల్పోయన్నారు.ఆ రోజున లష్కర్ రామయ్య అనే ఉద్యోగి అక్కడ లేకపోతే మరింత ప్రాణనష్టం జరిగి ఉండేదన్నారు.దాదాపు 200మంది ప్రాణాలను ఆయన కాపాడారని చెప్పారు.ఆయన చేసిన కృషిని మనస్పూర్తిగా అభినందిస్తోందన్నారు.ఇప్పటంలో అమాయకుల,తనకు మీటింగ్‌కు స్థలాలు ఇచ్చిన వారి ఇళ్ళను నిర్దాక్షిణ్యం కూల్చివేసారని ఆయన పునరుద్ఘాటించారు.అన్నమయ్య ప్రాజెక్ట్ ముంపు బాధితులతో మంగళగిరిలోని పార్టీట కేంద్ర కార్యాలయంలో పవన్ కల్యాణ్ బేటీ అయ్యారు.విపత్తు నిర్వహణ సంస్థ చేయాల్సిన పనిని రామయ్య చేసారని కొనియాడారు.సజ్జల రామకృష్ణారెడ్డి ఉగ్రవాద పార్టీకి సలహాదారుగా ఉన్నారన్నారన్నారు.రాయలసీమకు ఆయన చెడ్డపేరు తీసుకొస్తున్నారన్నారని ఆరోపించారు. వైకాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో చెట్లను విపరీతంగా నరికేస్తున్నారన్నారు. ఇటువంటి మహానుభావులంతా గరుడ పురాణం చదవాలని పవన్ వ్యాఖ్యానించారు. వైకాంగ్రెస్‌పార్టీ బాధ్యతా రాహిత్యం వల్లే డ్యామ్ కొట్టుకుపోయందన్నారు. జనసేన కాదన్నారు. విప్లవ సేన అని పవన్ పేర్కొన్నారు,.అన్నమయ్య డ్యామ్ బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనా ఒనరు.మరో వైపు వంశీకృష్ణ అనే జాతీయ స్థాయి క్రీడాకారుడు నష్టపోతుంటే ప్రభుత్వం పట్టించుకోలేదని పవన్ కల్యాణ్ విమర్శించారు. ఆయన మార్షల్ ఆర్ట్స్ నేర్చు కునేందుకు ఆర్థిక సాయం చేసా_మన్నారు. కులా లను తాను ఎప్పుడు తాను ద్వేషించనన్నారు. తానేప్పుడు మాట్లాడినా తన కులంలో పుట్టిన నేతలతో తిట్టిస్తారన్నారు.ఎలాంటి వికృత భావం లేకపోతే వాళ్ళతోనే ఎందుకు తిట్టిస్తారని ప్రశ్నించారు. విభజించి పాలించిన బ్రిటిష్‌వారు దేశం నుంచి వెళ్ళిపోయినా ఆ గుణగణాలు వీరిలో ఉన్నాయన్నారు. ఆ పరిస్థితి మారాలన్నారు. కులాలన్ని దేహీ అనే వైఖరి నుంచి బయటకు రావాలన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ రాజకీయా పార్టీనా ? ఉగ్రవాద సంస్థా? మా వాళ్ళను బెదిరిస్తారా? మాకు ఎవ్వరు అండగా ఉండకూడదా? రాజకీయం మీరే చేయాలా ఝ మేం చేయలేమా? చేసి చూపిస్తామన్నారు.ఫ్యాడలిస్టిక్ కోటలు బద్దలు కొట్టి తీరతామన్నారు.ఇప్పటం బాధితులకు ఒక్కొక్కరికి రూ.లక్షను అందించామన్నారు.ఇప్పటం వాసులకు తాము అన్ని వేళలా అండగా ఉంటామన్నారు.



## విజయవాడలో డిసెంబరు 8న జర్నలిస్టుల మానసిక ఒత్తిడిపై అవగావాన సదస్సు

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి నివారణ తదితరంశాలపై వారికి అవగాహన కల్పించాలని సి,రాఘవాచారి ఏపీ ప్రెస్ అకాడమీ నిర్ణయించింది.డిసెంబరు 8న ఉదయం 11గంటలకు ఈ సదస్సు విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరుగుతుంది.ప్రముఖ మానసిక చికిత్సా నిపుణులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి ఈ సదస్సులోు జర్నలిస్టులకు మానసిక ఒత్తిడిలు" అనే అంశంపై కీలక ప్రసంగం చేస్తారు.దీంతో పాటుగా జర్నలిస్టులకు మానసిక సమస్యలప సలహాలు,సూచనలు,చికిత్సా పద్ధతులు వివరిస్తారు.ఈ సదస్సుకు సభాధ్యక్షులుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ముఖ్యఅతిధిగా ఏపీప్రభుత్వ సలహా దారులు(కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్ పాల్గొంటారని ప్రెస్ అకాడమీ కార్యదర్శి మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ తెలిపారు. వర్తమాన సామాజికంశాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలు,వాటిని వేగంగా వార్తలుగా మలిచే క్రమంలో జర్నలిస్టులపై వత్తిడి పెరిగిందన్నారు.ఈ క్రమంలో వారికి కొన్ని అంశాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ఈ సదస్సు ఏర్పాటు చేసామన్నారు.

## అన్నమయ్యమార్గంలో జగ్గిరెడ్డి పాదయాత్ర

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రభవిష్యత్తు బాగుండాలని, ప్రజలకు మంచిజరగాలని ఆకాంక్షిస్తూ వైసిపి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తిరుమల నుంచి శ్రీశైలానికి పాదయాత్ర ప్రారంభించారు. ఆదివారం ఉదయం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామిని అనుచరులతో కలసి దర్శించుకున్న ఆయన అన్నమయ్యమార్గంలో కాలినడకన తిరుపతి కుక్కలదొడ్డి మీదుగా శ్రీశైలం వరకు పాదయాత్ర చేపడతామన్నారు.

ఈ యాత్ర సంపూర్ణం కావాలని,

శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నానని తెలిపారు.

## ఉమ్మడి పశ్చిమలో ఈ నెల 30 నుంచి చంద్రబాబు పర్యటన



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఈ నెల 30 నుంచి డిసెంబరు 3వ తేది వరకు మూడ్రోజుల పాటు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం వెల్లడించింది. ఏలూరు జిల్లాలో ఈ నెల 30వ తేదిన కలపర్రు నుంచి చంద్రబాబు పర్యటన ప్రారంభమవుతుందన్నారు. డిసెంబరు 2వ తేది వరకు దెందులూరు, చింతలపూడి, పోలవరం, కొవ్వూరు, నిడదవోలు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో పర్యటన సందర్భంగా పలు కూడలి ప్రాంతాల్లో చంద్రబాబు బహిరంగ సభల్లో చంద్రబాబు ప్రసంగించడంతో పాటు మహిళ, రైతులతో సమావేశం కానున్నారు. 2వ తేది రాత్రి 9 గంటలకు తాడేపల్లిగూడెం నుంచి గన్నవరం బయల్దేరి వెళ్తారన్నారు. చంద్రబాబు పర్యటనలో పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## భక్తులకు అందుబాటులో 2023 టిటిడి డైరీలు, క్యాలండర్లు



- ఆన్‌లైన్‌లో బుకింగ్‌కు అవకాశం

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:**దేవదేవుడు... కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రాలతో రూపొందించిన 2023 ఆంగ్ల సంవత్సరం క్యాలండర్లు, డైరీలను తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు అందుబాటులో ఉంచింది. వీటన్నిటినీ ఇప్పుడు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే సదుపాయాన్ని కూడా టిటిడి కల్పించింది. ఇందుకు భక్తులు తమకు అవసరమైన వాటిని ముందుగానే బుక్‌చేసుకుని పొందాలని విజ్ఞప్తి చేస్తోంది. గత సెప్టెంబర్ 25వతేదీ తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి టిటిడి ముద్రించిన డైరీలు, క్యాలండర్లను విడుదల చేసిన విషయం విదితమే. ఆ తరువాత వారంరోజుల నుంచి 2023 సంవత్సరానికి సంబంధించిన ఇవన్నీ కూడా తిరుమల, తిరుపతిలో అందుబాటులోకి వచ్చాయి. తిరుమలలో వెంకన్న ఆలయానికి ఎదురుగా కౌంటర్లు, లేపాక్షి ఎదురు, అన్నదాన భవనంలోని పుస్తక విక్రయశాల, తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం వద్దఉన్న ధ్యానమందిరం, విష్ణునివాసం, శ్రీనివాసం, రైల్వేస్టేషన్, రాములవారి గుడి, టిటిడి పరిపాలన భవనం ఎదురుగా పుస్తక విక్రయశాల, తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం వద్ద, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, దేవుని కడపలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయాలతో బాటు నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలు, నంద్యాల, హనుమకొండలోని టిటిడి కల్యాణమండపాల్లో 2023 క్యాలండర్లు, డైరీలుఅందుబాటులో ఉంచారు. దేశవ్యాప్తంగా విజయవాడ,విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, న్యూఢిల్లీ ,ముంబైలోని టిటిడి సమాచార కేంద్రాల్లో భక్తులకు విక్రయాలు జరుగుతున్నాయి. 12పేజీల రంగురంగుల క్యాలండర్ ధర 130రూపాయలు, డీలక్స్‌డైరీ 150 రూపాయలు, చిన్నడైరీ 120 రూపాయలు, టేబుల్ టాప్ క్యాలండర్ 75రూపాయలు, శ్రీవారి ,శ్రీపద్మావతి అమ్మవారి పెద్దక్యాలండర్ 20రూపాయలు, శ్రీవారుపద్మావతి అమ్మవారు ఉన్న క్యాలండర్ 15రూపాయలు, తెలుగుపంచాంగ క్యాలండర్ 30రూపాయలు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకుని పొందవచ్చు. టిటిడి క్యాలండర్లు, డైరీలను ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే భక్తులు "ఎతిరుపతిబాలాజీ.ఎపి,జిఒవి.ఇన్ "వెబ్‌సైట్‌లో పబ్లికేషన్స్‌ను క్లిక్‌చేసి డెబిట్‌కార్డు, క్రెడిట్‌కార్డు ద్వారా ఆర్డర్ చేసుకోవాలి. ఇవన్నీ తపాలశాఖ ద్వారా ఇంటి వద్దకే చేర్చుతారు.

## తిరుమలలో ఆక్రమణలకు పరిష్కారమేదీ!?

## కేటాయించినస్థలం ఉల్లంఘించరాదన్న టిటిడి !

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అనాదికాలం నుంచి స్థానికులుగా ఉంటున్న వందలాది కుటుంబాలతోబాటు బయటి ప్రాంతాల నుంచి తిరుమలకు వచ్చి స్థిరపడిన వాళ్ళంతా బ్రతుకుతెరువు కోసం పలుచోట్ల చేసుకుంటున్న రకరకాల వ్యాపారాలకు కేటాయించిన స్థలాలను అధిగమించి దుకాణాలు నడుపుకుంటుండటం నిబంధనలకు విరుద్ధంగా తయారైంది. కొన్ని ఏళ్ళ తరబడి ఇలా దుకాణాలను అదనపు స్థలాల్లో నడుపుకుంటేనే తమకు గిట్టుబాటవుతుందనేది కొండపై పలువురు వ్యాపారుల మాట. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం మాత్రం ఖచ్చితంగా నిబంధనలు పాటించి కేటాయించిన స్థలాల్లోనే వ్యాపారాలు చేసుకోవాలనేది చెబుతున్న ఆదేశాలు. ఇలా అధిగమించి భక్తులు నడిచే స్థలాలను, టిటిడికి సంబంధించిన కొంతస్థలాన్ని ఆక్రమించుకుంటే తరచూ విజిలెన్స్,రెవెన్యూ,ఎస్టేట్ అధికారులు దాడులు చేసి విలువైన వస్తువులు, పరికరాలు వంటివి స్వాధీనం చేసుకోవడం,తరలించడం జరుగుతోంది. ఈ ఆక్రమణలకు దశాబ్దాలుగా శాశ్వత పరిష్కారం మాట మాత్రం దేవుడెరుగు అన్నట్లు ఉన్నా ఆకస్మికంగా మెరుపు దాడులు జరిగినపుడు వ్యాపారులు గగ్గోలుపెడుతున్నారు. అంతేగాక లైసెన్స్ కలిగిన వ్యాపారులు తమకుకేటాయించిన స్థలాల్లోనే వ్యాపారాలు చేసుకోవాలనే ఆంక్షలు టిటిడి చెబుతున్న నిబంధనలు. గత రెండు సంవత్సరాల కరోనా దెబ్బకు కొండపై అనేక రకాల వ్యాపారులందరూ ఆర్థికంగా నష్టపోయారు. ఆ రెండేళ్ళు నెలవారీ అద్దెలు చెల్లించుకోలేక కొందరు ఏకంగా తమ ఇళ్ళను, ఇతరత్రా బంగారు ఆభర ణాలను తాకట్టుపెట్టేసిన వాళ్ళు లేకపోలేదు. ఇప్పుడు గత ఏడెనిమిది నెలలుగా తిరుమ లకు వస్తున్న వెంకన్న భక్తుల సంఖ్య రెట్టింపవడం, కొండపై వ్యాపారాలు అంతంత మాత్రం గానే నడుస్తున్నాయి. ఇప్పటికీ చాలావరకు తిరుమలలో హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు నడుపుకుంటున్న యజమానులు, వ్యాపారులు భక్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. తిరుమలలో రద్దీ తగ్గితే ఆ ప్రభావం స్థానిక వ్యాపారాలపై పడుతుంది. ఇప్పటికే టిటిడి సర్వదర్శన టైమ్‌స్లాట్, 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు , ప్రత్యేక దర్శనాలు,చివరకు అంగప్రదక్షణ టోకెన్లు కూడా ఆన్‌లైన్ చేసేయడంతో భక్తులు సకాలంలో తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకుని తిరుగుప్రయాణమవుతున్నారు. దీనివల్ల హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ల వ్యాపారాలు ఆశించిన స్థాయిలో జరగడంలేదనే అంతర్మథనంలో వ్యాపారులు ఉన్నారు. ఇంకా కొందరు వ్యాపారులు తమ ప్రతిష్టకు ధీటుగా లైసెన్స్‌లను కొనుగోలుచేసి వ్యాపారాలు చేసుకొంటున్న వారు ఉన్నారు. అలాంటి వారి పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. తిరుమల పుణ్యక్షేత్రం...యాత్రాస్థలం కావడంతో పూర్తిగా భక్తుల రాకపైనే ఆధారపడి వ్యాపారాలు నడుస్తున్నాయి. గతంలో కరోనా ప్రభావానికి ముందు 2019 అక్టోబర్ వరకు కొండపై రోజువారీగా లక్షమందికిపై భక్తులు సాధారణ సర్వదర్శనంలో భారీగా వచ్చేవారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ ఉన్నంతలో గదిని అద్దెకు తీసుకోవడం, స్థానికంగా ఉన్న హోటళ్ళపై ఆధారపడి అల్పాహారం, భోజనం స్వీకరించేవారు. దీనివల్ల వ్యాపారాలు లాభసాటిగా జరిగేవి.



కరోనా తరువాత హోటళ్ళలో భోజనం చేయడానికి కూడా కొందరు భక్తులు సుముఖత చూపడంలేదు. పైగా టిటిడి ఉచిత అన్నప్రసాదాలు, అల్పాహారం రుచిగా శుచిగా అందిస్తుండటంతో వాటిని స్వీకరిస్తూ వెంకన్న దర్శనం ముగించుకుంటున్నారు.

ఒకప్పుడు తిరుమలలో చిన్నపాటి ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో కూడా రోజుకు 30వేల రూపాయల వరకు వ్యాపారం జరిగేదంటే భక్తుల తాకిడి ఎలా ఉండేదో అర్థమవుతుంది. ఇప్పుడు భక్తులను ఆకట్టుకోవడానికి తిరుమలలో ప్రధానంగా ఎస్వీ షాపింగ్‌కాంప్లెక్స్, డిఎంబి సెంటర్, కల్యాణకట్ట, మినీషాపింగ్ కాంప్లెక్స్, సిఆర్ఓ సమీపం పరిసర ప్రాంతాల్లో దుకాణాలు, హోటళ్ళు,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వ్యాపారాలు ఉన్నట్లు కొంత వెలుపలకు కనిపించేలా ఉంటే తప్ప అరకొర వ్యాపారాలు జరగడం లేదనేది వ్యాపారుల వాదన. నిబంధనలకు అనుగుణంగానే కేటాయించిన స్థలాలకే పరిమితమై వ్యాపారాలు నడుపుకోవాలనేది టిటిడి అధికారుల స్పష్టత. ఈ నేపథ్యంలో తిరుమలలో వ్యాపారుల పరిస్థితిని ఆలోచన చేయాలని పలువురు కోరుతున్నారు.

# రాజ్యమేలుతున్న ల్యాండ్ మాఫియా

≫ వృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి నిధులు మంజూరు చేయగా వైఎస్సార్సీ ప్రభుత్వం రాష్ట్ర వాటాగా భూములు, నిధులు కేటాయించకపోవడంతో కార్యక్రమాలు కుంటుపడ్డాయన్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం క్రింద 90 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా 70 లక్షల మంది రైతులకు కిసాన్ వికాస యోజన క్రింద పెట్టుబడి సహాయాన్ని నేరుగా వారి ఖాతాలకే అందజేస్తున్నామన్నారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజలు మోడీ అవలంభిస్తున్న విధానాల వల్ల భారతీయులమని గర్వంగా చెప్పుకుంటున్నారన్నారు. కనీస ఆహార భద్రత లేకుండా అనేక దేశాలు విలపిస్తుంటే దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు చూపుతో దేశ ఆర్థిక వ్యవస్థ గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా వృద్ధి చేస్తూ భారతదేశాన్ని ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుపుతున్నారన్నారు. 2016వ సంవత్సరం నుండి 2019వ సంవత్సరం వరకు బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం రూ.50,372 వేల కోట్లు వివిధ అభివృద్ధి పనుల క్రింద నిధులు మంజూరు చేసిందన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ప్రజలకు ఇల్లు నిర్మించేందుకు 2022-2023 సంవత్సరానికి బిజెపి ప్రభుత్వం రూ.31,622 కోట్లు నిధులు వైసిపి ప్రభుత్వానికి మంజూరు చేస్తే ఇప్పటి వరకు కేవలం 6.20 లక్షల గృహాలు మాత్రమే నిర్మించిందని విమర్శించారు. ప్రజల కష్టాన్ని వైఎస్సార్సీ ప్రభుత్వం దోచుకుంటుందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలకు పెద్దపీట వేస్తుందని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు. దేశంలో 3,600 కులాలు బిసి కులాలుగా వున్నాయని, నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయ్యాక బిసిలకు ఒబిసి కమీషన్‌ను రాజ్యాంగ బద్ధం చేశారన్నారు. రిజర్వేషన్ దక్కని జాతులకు త్వరలో రోహిణి కమీషన్ రాబోతుందన్నారు. క్రిమిలేయర్ 12 లక్షలకు పెరగబోతుందని, బిసి సామాజిక వర్గానికి నెహ్రూ, ఇందిరాగాంధీ, రాహుల్‌గాంధీలు వ్యతిరేకమని విమర్శించారు. రూ.20 వేల కోట్లు మత్స్యకారులకు కేటాయించారని, బిసి గణాంకాల వివరాలను రాష్ట్రం ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాలు బిసి వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయన్నారు. 45 కేంద్ర సంస్థల్లో నలుగురు బిసిలు ప్రొఫెసర్లుగా వుండగా నేడు పిఎం మోడీ వల్ల 4 వేల మంది ప్రొఫెసర్లు అయ్యారని వివరించారు. వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనపై ప్రజలను సంఘటితం చేస్తామని, జనాభాలో 50 శాతానికి పైబడి వున్న బిసిలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి బిజెపి పార్టీ అధికార పగ్గాలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వేటుకూరి సూర్యనారాయణరాజు, బిట్ర శివన్నారాయణ, వర్మ, శరణాల మాలతీరాణి, సుధాకర శర్మ, జోనల్ ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులు, ఇతర విభాగాల నేతలు పాల్గొన్నారు.

**బిసిలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు : సోమువీర్రాజు**

స్వాతంత్ర్యం వచ్చిననాటినుండి బిసిలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు అన్నారు. ఆదివారం ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో జరిగిన బిసి సామాజిక చైతన్య సభకు ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ బిసిలను సాధనగా చేసుకుని అధికారంలోకి వచ్చి దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి రావడానికి సహకరించిన కెఈ.కృష్ణమూర్తిని చంద్రబాబు ప్రక్కన పెట్టారని విమర్శించారు. రాజధానిలేని అవినీతి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని మార్చారన్నారు. ఏపిలో బిసిల అభివృద్ధికి రాజకీయంగా బిజెపి కృషి చేస్తుందన్నారు. కుటుంబ రాజకీయాల వల్ల ఏపిలో గతిమతిలేని పరిస్థితులు ఏర్పడ్డాయని, రాష్ట్రంలో మొత్తం 56 కార్పొరేషన్లు వుండగా బిజెపి అధికారంలోకి వస్తే 10 వేల కోట్ల కాంట్రాక్టులు వీటికే ఇస్తామని ప్రకటించారు. అలాగే రూ.3 వల కోట్లతో మొక్కలు పెంచే కార్యక్రమాన్ని కూడా బిసి కార్పొరేషన్‌లకే అందిస్తామని వీర్రాజు అన్నారు. ఈ సభలో ఆరు జిల్లాల బిసి నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'దురంతో' బోగీల్లో మంటలు

**కుప్పం, నవంబర్ 27 ప్రభాతవార్త :** బెంగళూరు నుంచి హౌరాల మధ్య తిరిగే దురంతో ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలో ఆదివారం మంటలు చెలరేగాయి. కుప్పంలో రైలు ఆగగానే ప్రయాణీకులు తమ లగేజ్‌లతో పరుగులు తీశారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. దురంతో ఎక్స్‌ప్రెస్ రైలు బెంగళూరునుంచి ఆదివారం హౌరాకు బయలుదేరింది. అయితే రైలులోని ఎస్9 ఎ.సి. కోచ్ బోగీలో ఒక్కసారిగా మంటలు వచ్చి దట్టమైన పొగ కమ్ముకుంది. దీంతో కుప్పంలో రైలును అత్యవసరంగా లోకో పైలట్లు నిలిపేశారు. రైలు ఆగగానే ప్రయాణీకులు ఒక్కసారిగా ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంతో రైలునుంచి బయటకు పరుగులు తీయడం కన్పించింది. అనంతరం రైల్వే అధికారులు సకాలంలో స్పందించి మంటలు అదుపు చేశారు. రైలు చక్రాలవద్ద జరిగిన రాపిడితోనే ఎసి కోచ్‌లో మంటలు చెలరేగాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

# న్యాయవృత్తిలో నైతిక విలువలు కలిగి ఉండాలి

## ఏలూరు సదస్సులో హైకోర్టు న్యాయమూర్తి శేషసాయి



ఏలూరు అవగాహన సదస్సులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆకుల శేషసాయి, సిహెచ్.మానవేంద్రనాథ్ రాయ్, నైనాల జయసూర్య, సత్తి సుబ్బారెడ్డి

**ప్రభాతవార్త-ఏలూరు:** న్యాయవాద వృత్తిలో వున్న వారు నిబద్దతతో నైతిక విలువలు కలిగి వుండాలని అప్పుడే న్యాయ వ్యవస్థలను ఆశ్రయించే ప్రజలకు న్యాయం చేకూరుతుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి అన్నారు. నిరతర అధ్యయనంతోనే న్యాయవాద వృత్తిలో ప్రత్యేక స్థానం పొందగలరని, తద్వారా ప్రజలకు ఉత్తమమైన న్యాయ సేవలు అందించడం కూడ వీలుపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్, ఏలూరు బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలోని బివి రంగారెడ్డి ప్రాంగణంలో ఆదివారం న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు, బార్ కౌన్సిల్ సభ్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, హైకోర్టు న్యాయమూర్తి, పశ్చిమగోదావరి జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ సిహెచ్.మానవేంద్రనాథ్ రాయ్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నైనాల జయసూర్య, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సదస్సుకు ఏపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావు అధ్యక్షత వహించగా జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో వున్న వారు నిబద్ధత, నైతిక విలువలు కలిగి వుండాలన్నారు. వివిధ కేసుల్లో న్యాయమూర్తుల తీర్పులను బాగా చదవాలని అప్పుడే కక్షిదారులకు న్యాయం చేయగలుగుతారన్నారు. ప్రాథమిక హక్కులు, చట్టాన్ని అన్వయించే పద్ధతి, కేసుల విస్తృతి, సీనియర్లు వాదించే పద్ధతిపై అవగాహన కలిగి వుండాలన్నారు. పౌర శిక్షాస్మృతి పరిధిలోని మధ్యంతర పిటిషన్లు, సమగ్ర విచారణ, కేసు తీరు తెన్నులు క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఇందుకు సంబంధించిన అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా యువ న్యాయవాదులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఇటువంటి సదస్సులు జూనియర్ న్యాయవాదులకు, ప్రాక్టీసులో వున్న న్యాయవాదులకు, న్యాయ పరీక్షలు రాసే వారికి ఎంతగానో దోహదపడతాయన్నారు. హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్ నేర శిక్షాస్మృతి, పునశ్చరణ అంశాన్ని విపులీకరించారు. నేర సంబంధిత కేసుల్లో సమగ్ర పరిశీలన ఎంతో అవసరమని వివరించారు. ఈ సందర్భంగా 161 సిఆర్‌పిసికి సంబంధించిన అంశాలను వివరించడమే కాకుండా న్యాయవాదుల సందేహాలను నివృత్తి చేశారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జయసూర్య, సుబ్బారెడ్డిలు న్యాయవాదులకు న్యాయ వృత్తిపై అవగాహన, స్టాండర్స్ తదితర వాటి కోసం వివరించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులను శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి సి.పురుషోత్తమ కుమార్, కేంద్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ఎ.రామిరెడ్డి, ఏపి బార్ కౌన్సిల్ సభ్యుడు బివి.కృష్ణారెడ్డి, ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.శశిధర్‌రెడ్డి, పలువురు న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎంలో ఫ్రెషర్స్ డే వేడుకలు

## విద్యార్థులకు ఘనంగా క్రీడా, సాంస్కృతిక పోటీలు - ఉర్రూతలూగించిన అలోహా డిజే

**మంగళగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఫ్రెషర్స్ డే సంబరాలు అంబరాన్నంటాయి. ఈ ఏడాది ఇంజనీరింగ్, బిబిఏ, బీకాం కోర్సుల్లో కొత్తగా చేరిన ఫస్ట్‌ఇయర్ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఏటా వర్సిటీ యాజమాన్యం ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఈ వేడుకలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా, ప్రొ వైస్ చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావులు ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మొదటి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులకు వివిధ రకాల క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. వేడుకల ముగింపు కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాటల పోటీల్లో ఆదిత్య, ధ్రువ, నిత్యశ్రీలు మొదటి మూడు స్థానాలను కైవశం చేసుకోగా, సంగీత వాయిద్య పోటీల్లో అతుల్‌టామ్, తనూజ్ సర్కార్లు మొదటి రెండు బహుమతులను దక్కించుకున్నారు. టగ్ ఆఫ్ వార్ పోటీల్లో రాయల్ ఛాలెంజ్, బాలయ్య బాయిస్ గ్రూపులు బహుమతులు దక్కించుకున్నాయి. అర్ట్ ఎక్స్‌పో పోటీల్లో లక్ష్మీశరణ్య, రుతికలు బహుమతులు గెల్చుకున్నారు. అలోహ డీజే కార్యక్రమం విద్యార్థులను ఉర్రూతలూగించింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు వేదికపై డ్యాన్స్ చేశారు. గాయనీగాయకులు ఆలాపించిన పలు గేయాలకు విద్యార్థులు కేరింతలు కొట్టారు.



## బదిర విద్యార్థి చదువు కోసం ఆర్థిక సాయం

**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో 1987-88 విద్యాసంవత్సరంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థుల బృందం ఆదివారం ఒక బదిర విద్యార్థి చదువుకోసం మానవత్వంతో ముందుకు వచ్చి కళాశాల ఫీజుల నిమిత్తం రూ.30 వేలు అందజేశారు. తమ సహచర మిత్రుడి కుమారుడు పేదరికంతో కళాశాల విద్యకు దూరం అవుతున్న పరిస్థితులను గమనించి ఫీజులతోపాటు భవిష్యత్‌లో ల్యాప్‌టాప్‌కూడా ఏర్పాటుచేసేందుకు హామీఇచ్చారు. ఈసంవత్సరం జూలై నెలలో తమ మిత్రుని వైద్యం కోసం రూ.1 లక్ష ఏర్పాటుచేసిన స్నేహితులు తిరిగి అతడి కుమారుడి చదువుకోసం వితరణ అందించటం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు మనెన్నపల్లి కృష్ణయ్య, పిడి సావుడానాయక్ ప్రశంశించారు. కాగా ఇదే స్ఫూర్తితో తాము కూడా సహాయం అందిస్తామని 1999-2000 బ్యాచ్ పూర్వవిద్యార్థులు కూడా ముందుకువచ్చారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు వరగాని రవి, బి శ్రీనివాసరావు, జి నాగేశ్వరరావు, గోవిందన్, విద్యార్థి తల్లి లక్ష్మి, సోదరుడు వెంకటేష్ పాల్గొన్నారు.

# 2024లో వైఎస్సార్సీ జెండా ఎగరాల్సిందే

## పనిచేయని ఎమ్మెల్యేలకు ఝలక్ - కొత్తవారికి టిక్కెట్లు - సర్వేల ఆధారంగానే కొలమానం - జగన్ వ్యూహాత్మక ఎత్తుగడ

**ప్రభాతవార్త-విశాఖపట్నం:** రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యం. పనిచేసే వారికి టిక్కెట్లు... వివిధ సర్వేలు ఆధారమే కాదు... నిఘా వర్గాలను పరిగణనలోకి తీసుకుంటాం. ఎమ్మెల్యేలైనా పనితీరు మార్చుకోవాల్సిందే. పనితీరు మార్చుకోలేని ఎమ్మెల్యేలను ఉపక్షేంచేది లేదు. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పిస్తాం అంటూ సీఎం జగన్మోహన్‌రెడ్డి స్పష్టంచేసినట్టు విశ్వసనీయ సమాచారం. పనిచేయని వారిని పీకేసీ కొత్త వారికి ఛాన్స్ ఇస్తామంటున్నారు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి. నిధులు లేవు.. విధులు లేవు.. వీధుల్లోకి వెళ్తే ప్రజలువేస్తున్న ప్రశ్నలకు తమ వద్ద సమాధానాలు లేవు. ఈ విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్ని హెచ్చరికలు పంపినా ఇంతకంటే పనిచేయడం తమ వల్ల కాదని, అసలు సాధ్యమయ్యే పనికాదంటూ కొందరు ఎమ్మెల్యేలు తేల్చి చెబుతున్నారు. కనీసం వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు ఉన్న గౌరవం కూడా ప్రజలు తనకు ఇవ్వడం లేదని వైకాపా ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. తమపై పర్యవేక్షకులను నియమిస్తే అది పార్టీకి అంతిమంగా నష్టం చేకూరుతుందని కొందరు ఎమ్మెల్యేలు బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తుండడం గమనార్హం. 175 సీట్లకు 175 సీట్ల సాధనే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి గత కొంతకాలంగా పార్టీ ఎమ్మెల్యే, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. అందుకు తగ్గట్టుగా ఇప్పటికే తాడేపల్లిలో వర్క్‌షాప్ నిర్వహించి ఆదిశగా కార్యాచరణ ప్రకటించారు. అయితే ఆ దిశగా కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు పనిచేస్తున్నట్టు అధిష్టానం ఇప్పటికే గుర్తించింది. రాష్ట్రంలో ప్రభుత్వం, పార్టీ పరిస్థితిపై ఐప్యాక్ బృందం, మరో వైపు ప్రైవేటు సర్వే సంస్థలు, ఏజెన్సీలు, ప్రభుత్వ నిఘా వర్గాల నుంచి నిత్యం సమాచారాన్ని అధిష్టానం సేకరిస్తోంది. రెండు నెలల క్రితం జరిగిన వర్క్‌షాపు తరువాత జగన్ ఎమ్మెల్యేలకు రెండు నెలల సమయమిచ్చారు. అయినా కొందరిలో కనీసం మార్పు రాకపోవడంతో పార్టీలో ప్రక్షాళన మొదలెట్టారు అధినేత జగన్మోహన్‌రెడ్డి. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాల్లో పార్టీ అధ్యక్షులను మార్చారు. రీజనల్ కో ఆర్డినేటర్లుగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి, కొడాలి నాని, అనిల్ కుమార్ యాదవ్‌లను మార్చేశారు. అయితే వీరిలో కొందరు స్వచ్ఛందంగా పదువులు వుదులుకోగా మరికొందర్ని అధిష్టానమే బలవంతంగా రాజీనామా చేయించినట్టు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు, సంక్షేమం కార్యక్రమాల ప్రచారంలో కొందరు ఎమ్మెల్యేలు ప్రజలకు వివరించడంలో ఘోరంగా విఫలమయ్యారంటూ వస్తున్న ప్రచారంపై సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గత కొన్ని రోజులుగా పార్టీ కీలక నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలతో జగన్మోహన్‌రెడ్డి చర్చిస్తూ పార్టీ అభ్యర్థుల మార్పుపై చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. పనితీరు మార్చుకోక పోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చేది లేదని ఇప్పటికే జగన్ ఎమ్మెల్యేలకు అల్టిమేటమ్ జారీ చేశారు. ఇందులో భాగంగా గత సెప్టెంబర్‌లో జరిగిన వర్క్ షాపులో 27 మంది ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు కూడా. ఈమేరకు గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రీజనల్ కో ఆర్డినేటర్లు నియోజకవర్గాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించి అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల పార్టీ అభ్యర్థుల ప్రకటన చేస్తున్నారు. ఐప్యాక్ బృందం ఇచ్చే నివేదికలతోపాటు, ఇంటెలిజెన్స్ వర్గాలు అందిస్తున్న సమాచారాన్ని క్రూడీకరించి తుది నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. అయితే ఇంత జరుగుతున్నా పనితీరు మార్చుకోని ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో పార్టీ పర్యవేక్షకులను నియమించాలని అధినేత నిర్ణయించుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈనేపథ్యంలో కొన్ని నియోజకవర్గాల్లో కొత్త ముఖాలు తెరపైకి వచ్చే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

# కోర్టులో దొంగతనం డ్రామాగా తేలింది

## హైకోర్టుకి నివేదించిన జిల్లా జడ్జి యామిని - ఫోర్జరీ మంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డిని భర్తరఫ్ చేయాలి- వైఎస్సార్సీ నేతలకు గులాంగిరి చేస్తున్న ఎస్పీ: ఆనం వెంకటరమణారెడ్డి

**నెల్లూరు నవంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రంలోని సంచలనం రేకెత్తించిన మంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డి ఫోర్జరీ కేసుకు సంబంధించిన ఫైళ్ళు కోర్టులో చోరీ కావడం, హైకోర్టుకు జిల్లా జడ్జి సి.యామిని ఇచ్చిన నివేదికతో అంతా డ్రామాగా తేలిపోయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం.వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ 2016లో ఎమ్మెల్యేగా ఉన్న కాకాణి ఆనాటి మంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డిపై అనేక తప్పుడు ఆరోపణలు చేశాడని ఆరోపించారు. చంద్రమోహన్‌రెడ్డికి సింగపూర్, మలేషియా దేశాల్లో పలు ఇళ్ళు, బ్యాంక్ ఖాతాలు ఆ ఖాతాల్లో భారీగా నగదు ఉందంటూ కాకాణి ఆరోపించారన్నారు. అంతే కాకుండా అందుకు సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లను కూడా విడుదల చేశాడన్నారు. ఫెర నిబంధనలను ఉల్లఘించి కోట్లాది రూపాయల నగదును బ్యాంకుల్లో ఉందని, దానితోపాటు రెండు పాస్‌పోర్టులు కలిగిన ఉన్నారని ఆ పాస్‌పోర్టులను కూడా విడుదల చేశాడన్నారు. చంద్రమోహన్‌రెడ్డిపై ఇంతటి భయంకరమైన ఆరోపణలు చేయడంతో తనతోపాటు రాష్ట్ర ప్రజలు కూడా నిజమేనని భ్రమపడ్డామన్నారు. దీనిపై ఆవేదనతో చంద్రమోహన్‌రెడ్డి నెల్లూరు రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. అప్పటి ఈ జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని విచారణ చేసి చిత్తూరులో ఈ దొంగ డాక్యుమెంట్లను తయారు చేసిన వ్యక్తిని అరెస్టు చేసి ల్యాప్‌టాప్, సెల్‌పోన్లు, స్టాంపులు, సిమ్‌కార్డులు, దొంగ పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకన్నారన్నారు. ఆ ముఠా ద్వారా దొంగ డాక్యుమెంట్లు చేయించిన కాకాణిపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఆ కేసు విచారణకు వస్తున్న నేపథ్యంలో అనుకోకుండా ఆనాటి దోషి కాకాణి రాష్ట్రమంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. బాధ్యతలు చేపట్టిన రెండోరోజే నెల్లూరు కోర్టులో దొంగతనం జరిగిందని ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్లు, స్టాంపులు, సిమ్‌కార్డులు, రికార్డులు, దొంగలు ఎత్తుకెళ్ళినట్లు ఇప్పటి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేశారని వెల్లడించారు. ఈ విషయమై అనుమానం వచ్చిన జిల్లా జడ్డి సి.యామిని విచారణ చేపట్టిందన్నారు. విచారణలో ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్లు, సిమ్‌కార్డులు, స్టాంపులు కోర్టులో లేవని పోలీసుస్టేషన్‌లోనే ఉన్నాయని ఆమె తేల్చారన్నారు. కోర్టులో దొంగతనం జరిగితే పోలీసులు ఫింగర్ ప్రింట్లు, పాదముద్రలు తీసుకోలేదని, డాగ్ స్క్వాడ్‌ని ఎందుకు పంపలేదని ఈ వ్యవహారంలో పోలీసుల పాత్రపై అనుమానం ఉందని, హైకోర్టుకు నివేదికను పంపడమే కాకుండా పోలసులు మీద నమ్మకం లేదని మరొక ఎజెన్సీతో విచారణ చేయించాలని హైకోర్టును యామిని కోరిందన్నారు. జిల్లా జడ్జి నేరుగా పోలీసుల మీద నివేదిక పంపిందంటే పోలీసులకు ఇంతకంటే అవమానం ఉంటుందాని డిఐజిని సూటిగా ఆనం ప్రశ్నించారు. హైకోర్టు జోక్యంతో విచారణకు ఇకనైనా డిఐజీ సహకరించాలని హితవు పలికారు. వెంటనే కాకాణి బెయిల్ రద్దు చేసి ఆయనను అరెస్టు చేసి పోలీసులు న్యాయానికి కట్టుబడి ఉండాలన్నారు. అదేవిధంగా జగ్గభాయ్ అంతర్జాతీయ మాఫియాలో సభ్యుడుగా ఉన్న మంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డిని, మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశాడు. నిజాయితీగా విచారణ చేసిన జడ్జి యామినికి పాథాభివందనమని ఆయన తెలిపారు.



## లిక్కర్ అవినీతిలో హాస్తం ఎవరిది ?

### రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ

**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని పెనుగంచిప్రోలు గ్రామంలోని ప్రభుత్వ మద్యం దుకాణంలో రూ.32 లక్షల విలువైన లిక్కర్ గోల్‌మాల్ వెనుక ఎవరి హస్తం ఉందో విచారణలో తేట తెల్లం కావాలని, భారీగా అవకతవకలు జరిగినట్లు ఎక్సైజ్ అధి కారులు చెప్పున్న మాటల ప్రకారం నిజాలు నిగ్గుతేల్చాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ డిమాండ్‌చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఒక్క లిక్కర్ దుకాణంలోనే రూ.32 లక్షల అవినీతి జరిగితే నియోజక వర్గ పరిధిలోని 40 దుకాణాల పరిస్థితి ఏమిటనే అనుమానం అందరికీ వస్తుందన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగంచేసేది ఎంతటివారైనా ఉపేక్షించకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.




## ప్రభుత్వం కాంట్రాక్టు లెక్చరర్లు, టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

**విజయవాడ, నవంబరు 27, ప్రభాతవార్త :** ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్స్ మరియు ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్స్ మరియు ఉపాధ్యాయుల ఫెడరేషన్ ఆదివారం విజయవాడ ఎంబి భవన్‌లో ఫెడరేషన్ నాయకులు బిజె గాంధీ, బిఎస్ఆర్ శర్మ అధ్యక్షతన జరిగిన సదస్సులో పిడిఎఫ్ సాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యావ్యవస్థలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ మరియు ఉపాధ్యాయుల కృషి గణనీయమైనదని, ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ లెక్చరర్స్ మరియు ఉపాధ్యాయులను యాక్ట్2/1994ను సవరించి క్రమబద్ధీకరించాలని, తక్షణం 12 నెలలు కొనసాగింపు, 62 సం॥లు వరకు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు.

# అనంతపురం అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో జెఎల్ మురళీ ప్యానల్ ఘన విజయం

## ఫలితాలపై ఆరు నెలలుగా కొనసాగుతున్న ఉత్కంఠ - మే 31న అర్బన్ ఎన్నికలు ఫలితాలపై కోర్టు స్టే ! - కోర్టు తాజా ఆదేశాలతో ఎన్నికల కౌంటింగ్ 12 డైరెక్టర్ స్థానాల్లో విజయం సాధించిన జెఎల్ మురళీ

**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్తబ్యూరో :** ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో అనంతపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో జెఎల్ మురళీ ప్యానల్ ఘన విజయంసాధించింది. ముందుగా ఊహించినట్లుగానే 12 డైరెక్టర్ స్తానాల్లో జెఎల్ మురళీ ప్యానల్ విజయం సాధించడం విశేషం. టిడిపిలో రెండు వర్గాల మధ్య జరిగిన ఎన్నికల్లో జెఎల్ మురళీ ప్యానల్ విజయవం సాధించడం విశేషం. కోర్టు తీర్పు ఆధారంగా ఓట్ల లెక్కింపు జరిగింది. ఎన్నికల్లో గెలిచిన జెఎల్ మురళీ ప్యానల్ నగరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. 12 డైరెక్టర్‌స్థానాలను జెఎల్ మురళీ ప్యానల్ గెలుచుకోవడంతో నగరంలో సంబరాలు మిన్నంటాయి. ఇందులో ఏడు మంది టిడిపి, ముగ్గురు సిపిఐ, ఒకరు బిజెపి, మరొకరు జనసేన పార్టీకి చెందిన వారు ఉన్నారు. గత మే 31న అర్బన్ బ్యాంకు పాలక వర్గానికి ఎన్నికలు జరిగాయి. మొత్తం 12 డైరెక్టర్ పదవులకు 31 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 6,972 ఓట్లకుగాను 3070 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆరు నెలల క్రితం ఎన్నికలు జరిగినా కోర్టులో స్టే ఉన్న కారణంగా ఫలితాలు వాయిదా పడ్డాయి. చివరకు కోర్టు ఫలితాలు ప్రకటించ వచ్చని చెప్పడంతో ఆదివారం నేషనల్ సాయిబాబా కళాశాలలో కౌంటింగ్‌ప్రక్రియ నిర్వహించారు. టీడీపీలోని రెండు వర్గాలు పోటీ పడగా ఒక వర్గానికి చెందిన జెఎల్ మురళీ ప్యానల్ వారే డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. జెఎల్ మురళీ ప్యానల్‌లో ఉన్న సిపిఐ వారు కూడా ఎన్నిక కావడం విశేషం. ఎన్నికలు జరిగిన అన్ని రౌండ్లలో జెఎల్ మురళీనే విజయవం సాధించింది. ఈ సందర్భంగా మాజీ టౌన్ బ్యాంకు అధ్యక్షులు జెఎల్ మురళీ మాట్లాడుతూ.. గతంలో లాగానే బ్యాంకును మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తానని బ్యాంకుకు ప్రజలు రావడమే కాకుండా ప్రజల వద్దకే బ్యాంకు వెళ్లేలా చూస్తానని వెల్లడించారు. తమ ప్యానల్ గెలుపుకు సహకరించిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికే అనంతపురం అర్బన్ బ్యాంకును తన హయాంలో అన్ని విధాలుగా అభివృద్ది చేశానని, రాబోయే కాలంలో మరింత చొరవ తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతానన్నారు.



విజేతలతో జెఎల్ మురళీ


## చంద్రబాబు లోకేష్‌లకు లభిస్తున్న ప్రజాదరణకు వైఎస్ఆర్‌సిపి ఓర్వలేకపోతోంది

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అస్థవ్యస్తమైన వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక పరిపాలనపట్ల నిరసనలు వ్యక్తమవుతుండటంతోపాటు తమ నాయకులు నారా చంద్రబాబు, లోకేష్‌లకు లభిస్తున్న ప్రజాదరణను అధికార వైఎస్ఆర్‌సిపి ఓర్వలేకపోతోందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ధ్వజమెత్తారు. ఆదివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజగోపాల్ మాట్లాడుతూ రాప్తాడు ఎంఎల్ఏ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు, వైఎస్ఆర్‌సిపి నాయకుడు చంద్రశేఖరరెడ్డి చేసిన వ్యాఖ్యలు అనుచితమంటూ ఆయన ఖండించారు. చంద్రబాబును చంపుతామని బెదిరించిన వారిపై, ఎటువంటి రాజకీయ హత్యలు జరిగినా అది లోకేష్‌తోనే మొదలుపెడతామని వ్యాఖ్యలు చేసిన వారిపై ప్రభుత్వం, పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

## పోతిరెడ్డిపాలెంలో కారు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతి

**యలమంచిలి, నవంబర్ 27 ప్రభాతవార్త :** యలమంచిలి మండలంలో రేగుపాలెం పురుషోత్తపు, పోతిరెడ్డిపాలెం దగ్గర జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనపై సిఐ షేక్ గఫూర్ అందించిన వివరాల ప్రకారం కిర్లంపూడికి చెందిన మొల్లేటి శివాజీ (40), భీశెట్టి కుమారి (38)లు పిసినికాడ తమ బంధువుల ఇంటికి ఒక కార్యక్రమానికి హాజరై ఆదివారం సాయంత్రం పిసినికాడ నుంచి కిర్లంపూడికి తిరుగు ప్రయాణమవ్వగా యలమంచిలి మండలం రేగుపాలెం జంక్షన్ దాటిన తర్వాత పోతిరెడ్డిపాలెం సమీపంలో పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు పక్కన నడుస్తూ ఉండగా అదే విధంగా పిఎన్ఆర్ పేటకు చెందిన ఎడ్ల గోవిండ్ (50) తన వ్యక్తిగత పనులపై యలమంచిలి వచ్చి స్కూటీపై తన స్వగ్రామమైన పీఎన్ఆర్‌పేటకి వెళ్తుండగా వైజాగ్ నుంచి శ్రీహరిపురం వెళ్తున్న కారు పక్కన గల వాహనాన్ని తప్పించేప్రయత్నంలో ముందుగా స్కూటీని ఢీకొట్టి తర్వాత పాదచారులిద్దరినీ ఢీకొట్టింది.



ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడ మృతి చెందినట్టు తెలియజేశారు. పలుమార్లు మృతుల బంధువులు తమకు న్యాయం జరగాలని, కార్ డ్రైవర్‌ను తమకు అప్పజెప్పాలని నిరసిస్తూ జాతీయ రహదారిని పలుమార్లు దిగ్బంధం చేయడంతో పోలీసులు వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.

## నందమూరి వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీపై...





గోవాలో తాజాగా 53వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో భాగంగా దర్శకుడు బోయపాటి మాటలతో నందమూరి వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీపై కొంత క్లారిటీ వచ్చినట్టు అయ్యింది. ఆ సమయంలో బాలకృష్ణ కూడ బోయపాటి పక్కనే ఉన్నారు.. మోక్షజ్ఞను మీరే లాంచ్ చేస్తారా? అని ప్రశ్నించగా, బోయపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ మోక్షజ్ఞను ఎపుడు ఎలా లాంచ్ చేయాలనేది ఆ ఫ్యామిలీకి ఓ ప్లాన్ ఉంటుందని, అతనికి ఏ దర్శకుడు సెట్ అవుతారు? అతని ఇమేజ్‌కు, బాడీ లాంగ్వేజ్‌కి ఎలాంటి కథ సెట్ అయితే అతనే లాంచ్ చేస్తారు. నేనే లాంచ్ చేస్తానని గట్టిగా చెప్పలేనని అన్నారు.. ఆ టైమ్ వచ్చినపుడు ఎంట్రీ అలా జరిగిపోతుంది.. అంతా దైవేఛ్ఛ...ఆ దేవుడి అనుగ్రహం లేనిదే ఏం జరగదు.. ఆ సమయం రావాలి.. అప్పటి వరకు మనమంతా వెయిట్ చేయాలి..అంటూ మోక్షజ్ఞ ఎంట్రీపై ఒకింత క్లారిటీ ఇచ్చారు. ఈసందర్భంలో బాలయ్య పెదాలపై చిరునవ్వులు కన్పించాయి..

## మెగా పవర్‌స్టార్ ఫొటోలకు ఫ్యాన్స్ ఫిదా



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, క్రేజీ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రాబోతున్న పాన్‌ఇండియా కొత్త షెడ్యూల్ కోసం యూనిట్ న్యూజిలాండ్‌కు చేరిన సంగతి విదితమే.. రీసెంట్‌గా రామ్‌చరణ్ 'ఆర్‌సి 15' మూవీ నుంచి చరణ్, హీరోయిన్ కియారా అద్వానీ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజగా చరణ్ సూపర్‌స్టైలిష్ లుక్ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.. బ్లాక్ కలర్ ఔట్‌ఫిట్, గోధమరంగు జాకెట్ వేసుకుని చరణ్ కెమెరా కు ఫోజిచ్చారు. చరణ్ పిక్స్‌కు మెగా అభిమా నులు ఫిదా అవుతున్నారు. న్యూజిలాండ్ షెడ్యూల్‌లో చరణ్, కియారా అద్వానీపై లవ్‌సీన్స్ షూట్ చేస్తున్నారు. ఈ షెడ్యూల్ లోనే పాటల సన్నివేశాలు కూడ చిత్రీకరిస్తున్నారు. రామ్‌చరణ్ తన కెరీర్‌లోనే బెస్ట్‌లుక్‌లో కన్పించబోతున్నారు. ఈచిత్రంలో ఆయన ద్విపాత్రాభినయం చేయటం మరో విశేషం.. వీటిలో ఒక పాత్రలో గ్రామీణ యువకుడిగా, మరో పాత్రలో సూపర్‌స్టైలిష్‌గా కన్పించనున్నారని తెలిసింది. చరణ్ లుక్ కోసం బాలీవుడ్ హెయిర్ స్టైలిస్ట్ ఆలీమ్ హకీమ్ వర్క్‌చేస్తున్నారు.

## 'ఆరెంజ్' రీరిలీజ్ సన్నాహాలు...



అప్పట్లో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ నటించిన హిట్ చిత్రాల్లో 'ఆరెంజ్' ఒకటి.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించారు. అనూహ్యంగా ఆడియెన్స్‌లో ఈచిత్రానికి క్రేజ్ పెరిగి మంచి క్లాసిక్‌గా నిలిచిం ది.. ఇప్పటికీ ఫ్రెష్‌గా ఉండే పాటలు, చరణ్ జెనీలియాల కెమిస్ట్రీ సిమిలో ప్రేమకథ వంటివి మంచి హైలైట్‌గా నిలి చాయి.. కాగా ఈచిత్రం రిలీజ్ అయి తాజాగా 12 సంవత్స రాలు పూర్తిచేసుకుంది.. దీంతో నిర్మాత నాగ బాబు ఈసినిమాను ఇపుడు ఉన్న స్పందనతో ఆనందం వ్యక్తంచేస్తూ ఈసినిమాను కూడ రీరిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో రిలీజ్ చేస్తామని ఫ్యాన్స్‌కు శుభవార్త అందించారు.

## ఓటిటి కబుర్లు: 'లవ్ టుడే' రిలీజ్ డేట్



కోలీవుడ్, టాలీవుడ్‌లో వచ్చి సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే'. తమిళనాట ఆల్‌రెడీ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది చిత్రం.. తెలుగులో కూడ మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. హీరోగా, ఈచిత్రానికి దర్శకుడిగా ఫిల్మ్‌మేకర్ ప్రదీప్ ఈచిత్రానికి పనిచేశారు. ఇవానా హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రం ప్రస్తుతం థియేటర్లలో మంచి రన్‌తో కొనసాగుతోంది..కాగా ఈచిత్రం స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న నెట్‌ఫ్లిక్స్ లో తమిళ, తెలుగు భాషల స్ట్రీమింగ్ తేదీలు ఫైనల్ అయినట్టు తెలుస్తోంది. తమిళ్‌లో ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్2 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రాబోతుండగా, తెలుగు భాషకు సంబంధించి డిసెంబర్ 25 నుంచి స్ట్రీమింగ్‌కు రానున్నట్టు సమాచారం..

## ప్రముఖుల సమక్షంలో 'శాసనసభ' ట్రైలర్

ఇంద్రసేన, ఐశ్వర్య రాజ్ జంటగా సీనియర్ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, సోనియా అగర్వాల్, పృధ్వీరాజ్ ముఖ్యపాత్రల్లో... తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో తెరకెక్కుతున్న పాన్‌ఇండియా చిత్రం 'శాసన సభ'.. వేణు మడికంటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, సాబ్రో ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్నారు. డిసెంబర్ 16న గ్రాండ్‌గా ఈచిత్రం థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఈ సందర్భంగా ఆదివారం యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది.. ఈ వేడుకలో తెలుగు ట్రైలర్‌ను ఎపి మంత్రి ఆర్‌కె రోజా, కన్నడ ట్రైలర్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాధరి కిశోర్‌కుమార్, మలయాళ ట్రైలర్‌ను దర్శకుడు, నటుడు చిన్నికృష్ణ, తమిళ ట్రైలర్‌ను 'నాంది' సతీష్ విడుదల



చేశారు.. టైటిల్ సాంగ్‌ను వైజాగ్ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ విడుదల చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ట్రైలర్ విడుదల అనంతరం ఎపి మంత్రి ఆర్ కె రోజా మాట్లాడారు.. శాసన సభ అనే టైటిల్ వినగానే చాలా ఇంట్రెస్టింగ్‌గా అన్పించిందన్నారు. సినిమాల్లో పొలిటికల్ సీన్స్ వచ్చినపుడు శాసన సభను చూపిస్తారని, కానీ ఈసినిమాకే శాసనసభ అని టైటిల్ పెట్టటం చాలా ఆసక్తికరంగా ఉందన్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందులో మంచి ఆర్టిస్టులు ఉన్నారని, మా అందరికీ లక్కీహీరో రాజేంద్రప్రసాద్ గారు అన్నారు.. ఆయన ఎంత మంచి నటుడో అందరికీ తెలిసిందే అన్నారు. డిసెంబర్ 16న వస్తున్న ఈసినిమా సూపర్‌డూపర్ హిట్ కావాలన్నారు. మంచి మంచి సినిమాలు తీయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెబుతూ యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత సురేష్ వర్మ, దర్శకుడు, నటుడు అనీష్ కురివిల్లా, రాఘవేంద్రరెడ్డి, చిత్ర దర్శకుడు వేణు మడికంటి, సంగీత దర్శకుడు రవి బస్రూర్, నిర్మాతల్లో ఒకరైన తులసీరామ్, మరో నిర్మాత షణ్ముఖం, హీరో ఇంద్రసేన, నాగార్జున యాదవ్, విరాట్ రాజ్, హీరోయిన్ ఐశ్వర్య రాజ్ మాట్లాడారు.

## నాన్నగారు మనమధ్యనే ఉంటారు: మహేష్‌బాబు

సూపర్‌స్టార్ కృష్ణ సంస్మరణ కార్యక్రమాన్ని ఆదివారం కుటుంబ సభ్యులు నిర్వహించారు. పెద్దకర్మకు భారీఎత్తున అభిమా నులు హాజరయ్యారు. ఈసందర్భంగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు మాట్లాడారు.. 'నాన్నగారు నాకు చాలా ఇచ్చారు.. నాన్నగారు ఇచ్చిన దాంటోల అన్నిటికంటే గొప్పది మీ అభిమానం.. ఆయనకి ఎపుడూ రుణపడి ఉంటాను.. నాన్నగారు ఎల్లపుడూ నా గుండెల్లో ఉంటారు. మీ గుండెల్లో ఉంటారు. మన మధ్యే ఉంటారు. మీరందరూ ఇక్కడకు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది.. మీ అభిమానం, ఆశీస్సులు నాపై ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..' అని అన్నారు.






న్యూ ఫొటోలుక్ రకుల్ ప్రీత్‌సింగ్

## 'చెప్పాలని ఉంది' నుంచి 'నీకోసం..'



ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్‌బి చౌదరి సమర్పణలో రూపొం దిన 94వ చిత్రం 'చెప్పాలని ఉంది'.. యష్ పూరి , స్టెఫీ పటేల్ ప్రధానపాత్రల్లో అరుణ్‌భారతి ఎల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రాన్ని వాకాడ అంజన్‌ఉమార్ , యోగేష్ కుమార్ నిర్మించారు.. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం నుంచి నీ కోసం..అనే పాటను విడుదల చేశారు. అస్లాంకీ ఈ పాటను హార్ట్ టచింగ్ మెలొడీగా స్వరపరిచారు.. కాశ్మీర్‌మంచు కొండల్లో విజువల్ వండర్‌గా చిత్రీకరించిన ఈపాటను విన్న వెంటనే మనసుని హత్తు కుంది.. పాటలో యష్ పూరి, స్టెఫీ పటేల్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది.. ప్రేమికుల ఎడబాటుని కృష్ణచైతన్య అందించిన సాహిత్యం హృద్యంగా ఆవిష్కరించింది. గాయకుడు హరిచరణ్ తన వాయిస్‌తో మెస్మరైజ్ చేశారు. ఈచిత్రంలో సునీల్, సత్య, పృధ్వీ, మురళీశర్మ, తనికెళ్ల భరణి కీలకపాత్రల్లో నటించారు. డిసెంబర్ 9న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.

## 'అధర్వ' అద్భుతంగా వచ్చింది: సుభాష్ నూతలపాటి




పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యంగ్ హీరో కార్తీక్‌రాజు ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న కొత్త సినిమా అధర్వ... క్రైమ్ థ్రిల్లర్ మూవీగా డిఫరెంట్ కాన్సెప్ట్ టచ్ చేస్తూ రాబోతోంది. మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుభాష్ నూతలపాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో రాబోతున్న ఈచిత్రా నికి విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ఎంతో గ్రాండ్‌గా రూపొందుతున్న ఈసినిమా యూనిట్ తాజాగా మీడియా ముందుకు వచ్చింది. సినిమా షూటింగ్ పూర్తయిందని ప్రకటిస్తూ, చిత్రయూనిట్ ఎన్నో ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది.. సుభాష్ నూతలపాటి మాట్లాడుతూ, అధర్వ నాకు ఓ ప్రత్యేకమైన అనుభూతి నిచ్చిందన్నారు. ఈచిత్రం ఎంతో అద్భుతంగా వచ్చిందని తెలిపారు.

## సూపర్‌స్టార్‌పై ఆసక్తికర పోస్ట్!



సీనియర్ సూపర్‌స్టార్ కృష్ణ మరణం ఆ కుటుంబానికి తీరని విషాదం మిగిల్చిన సంఘటన విదితమే..కొన్ని రోజుల క్రితమే మహేష్ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.. ఇపుడు మహేష్ భార్య నమ్రత ఓ ఆసక్తికరమైన పోస్ట్‌తో కృష్ణకు ఘననివాళులర్పించారు. సినీ ప్రస్థానంలో ఎన్నో ఫస్ట్‌లు పరిచయం చేసిన మాకు ఎన్నో గొప్ప విషయాలు తెలియజేశారన్నారు. మీ లెగసీని మేం ముందుకు తీసుకెళ్తా మని, ఎప్పటికీ మిమ్మల్ని ప్రేమిస్తూనే ఉంటాం మామయ్య గారూ..అంటూ ఎమోషనల్ పోస్ట్‌పెట్టారామె.. ఈ వీడియోలో సూపర్‌స్టార్ చేసిన ఎన్నో ఐకానిక్ పాత్రలు సినిమాలో ఆయన పరిచయం చేసిన టెక్నాలజీలను గొప్పగా చెబుతూ అద్భుతమైన నివాళలర్పించారు. ఈ పోస్ట్ వైరల్‌గా మారిందిపుడు.

## ప్రభాస్ స్టైలిష్ ఫొటో వైరల్!



పాన్‌ఇండియా స్టార్‌హీరో యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్‌ఇపుడు వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన తదుపరి పాన్‌ఇండియా మూవీ 'ఆదిపురుష్' వచ్చేఏడాది జూన్ 13న విడుదల కానుంది.. ఇందులో ఆయన్ని లార్డ్ రామ్‌గా చూసేందుకు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఈచిత్రం తర్వాత ప్రభాస్ ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'లో కన్పించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 28న విడుదలకు లాక్ చేశారు. కాగా ఆదివారం నుంచి ఇండియన్ ఫిల్మ్ ఇండ్స్ట్రీలో బిగ్గెస్ట్ హిట్ ఆయన 'బాహుబలి' చిత్రం నుంచి నిర్మాతలు ప్రభాస్ స్టైలిష్ ఫొటోను విడుదల చేశారు. ఈఫొటోలో ప్రభాస్ చాలా అందంగా కన్పిస్తున్నారు. ఈసినిమా నుంచి మరికొన్ని రిలీజ్ చేయని ఫొటోలను విడుదల చేయండి..అంటూ ఫ్యాన్స్ అభ్యర్థిస్తున్నారు.. ఇపుడు ఈ ఫొటో తెగ వైరల్ అవుతోంది.

## 'ధర్మచక్రం' ఫస్ట్‌లుక్ రిలీజ్



సంకేత్ తిరుమనీడి, మౌనిక చౌహాన్ జంటగా పద్మ నారాయణ ప్రొడక్షన్ బ్యానర్‌లో నాగ్ ముంతా దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న సినిమా ధర్మచక్రం.. సందేశాత్మక కథతో ఈసినిమాను తెరకెక్కి స్తున్నారు.. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.. తాజాగా ఈచిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. దీనికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.. ఆనంద్ మరుకుర్తి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ప్రణయ్ రాజపూటి సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు నాగ్ ముంతా మాట్లాడుతూ, ధర్మచక్రం మెసేజ్ ఓరియెంటెడ్‌గా తెరకెక్కుతోందన్నారు. సమాజంలో ఆడవాళ్లపై జరుగుతున్న అఘాయిత్యాలు, అకృత్యాల నేపథ్యంలోనే ఈచిత్రం కథ ఉంటుందన్నారు.. అమ్మాయిల స్వీయ రక్షణ ఎలా ఉండాలో ఈసినిమాలో చూపిస్తున్నామన్నారు.హీరోయిన్ మోనిక చౌహాన్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈసినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసి త్వరలోనే ఈచిత్రం విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

## 'విజయానంద్' డిసెంబర్ 9న పాన్‌ఇండియా రేంజ్‌లో రిలీజ్

ఎంటైర్ ఇండియాలో అతిపెద్దదైన కమర్షియల్ వెహికల్స్ కంపెనీ విఆర్‌ఎల్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత విజయ్ శంకేశ్వర్ బయోపిక్ 'విజయానంద్'.. విఆర్‌ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డాక్టర్ ఆనంద్ శంకేశ్వర్ నిర్మిస్తున్నారు. విజయానంద్ చిత్రంలో టైటిల్ పాత్రను నిహాల్ రాజ్‌పుత్ పోషించారు. విజయ్ శంకేశ్వర్ తండ్రి పాత్ర బిజి శంకేశ్వర్‌గా ప్రముఖ నటుడు అనంతనాగ్ నటిస్తున్నారు.. రిషికా శర్మ దర్శకత్వం వహించారు. ఈసినిమాను పాన్‌ఇండియా మూవీగా డిసెంబర్ 9న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా ఆదివారం యూనిట్ హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.. హీరో నిహాల్ మాట్లాడుతూ, కన్నడలో మొదటి బయోపిక్ సినిమా చేయాలని అనుకున్నానని, అపుడు నా మైండ్లఓకి విజయ్ శంకేశ్వర్ పేరు వచ్చిందన్నారు. ఓ ఆరెనెలలు పగలు రాత్రి అనే తేడా లేకుండా విజయ్ శంకేశ్వర్ గారి గురించి రీసెర్చ్ చేశామన్నారు. ఆ తర్వాత విజయ్ శంకేశ్వర్ గారిని అప్రోచ్ అయ్యామన్నారు. మీ మీద ఓ సినిమా తీయాలని అనకుంటున్నామని చెప్పానని, నేనేమీ సాధించలేదు.. నా మీద ఎందుకు అని ఆయన అన్నారన్నారు పదిహేను నిమిషాలు టైం అడిగితే.. ఏడెనిమిది గంటలపాటు మాతో మాట్లాడారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులంతా కలిసి మాకు 150 గంటలపాటుగా ఎన్నో విషయాలు చెప్పారన్నారు. ఈసినిమాను 98 రోజులుపాటు షూటింగ్ చేశామని తెలిపారు. 75 రోజులు అవుట్ డోర్‌లో చేశామన్నారు. మాకు విజయానంద్ ఒక సినిమా కాదు..ఎమోషన్ అని అన్నారు. ఆనంద్ శంకేశ్వర్ మాట్లాడుతూ, మా నాన్న



విజయ్ శంకేశ్వర్ గారి జర్నీ 1950లో మొదలైందన్నారు. మా తాత గారికి పబ్లికేషన్ ప్రెస్ ఉందని, మా అంకుల్స్ ఇంకా దాన్ని నడిపిస్తున్నారని అన్నారు. అందరం ఇదే వ్యాపారం చేయటం ఎందుకు అనే ఆలోచన మా నాన్నకు వచ్చిందన్నారు. అందుకే ఈ ట్రాన్స్‌పోర్ట్ ఇండస్ట్రీలోకి వచ్చారన్నారు. 1976 లో ఒక ట్రక్కుతో ప్రయాణం మొదలైందని, ఇపుడు ఐదు వేలకు పైగా చేరిందన్నారు. ఇంకో పరహారు వందల ట్రక్కులను కూడ మేం ఆర్డర్ చేశామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ మా బ్రాంచిలు ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా పదిహేను వందల బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. ఆయనదొక ఇన్‌స్పిరేషన్ జర్నీ అన్నారు. రిషిక, నిహాల్ మా నాన్నను ఓ అరగంట టై అడిగారని, కాన ఎనిమిది, తొమ్మిది గంటలపాటు ఆ మీటింగ్ సాగిందన్నారు. ఆతర్వాత మా నాన్న నాకు ఫోన్‌చేసి సినిమా గురించి అభిప్రాయం అడిగారన్నారు. సరే చేద్దామని అన్నారని, అలా మా వీఆర్‌ఎల్ ప్రొడక్షన్స్ ను ప్రారంభించటం జరిగిందన్నారు. ఇక ముందు కూడ చిత్రాలను నిర్మిస్తూనే ఉంటామన్నారు. రెండున్నర గంటల్లో ఈ కథను ఇంత అద్భుతంగా చూపించినందుకు రిషిక గారికి థాంక్స్ అన్నారు. నిహాల్‌గారు అద్భుతంగా నటించారన్నారు. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబ్ 9న రిలీజ్ కానుం దన్నారు. కార్యక్రమంలో అనీష్ కురివిల్లా, యూఎఫ్ఓ లక్ష్మణ్, భరత్, రిషికా శర్మ, హీరోయిన్ సిరి ప్రహ్లాదా తదితరులు మాట్లాడారు.

# ఎవరో ఏదో అనుకుంటారని కూర్చోవద్దు..



నలభయ్యో పడిలోకి అడుగు పెట్టగానే పెద్దరికం వచ్చేస్తుంది. ఏం చేయాలన్నా 'ఎవరేమనుకుంటారో' అని వెనకడుగు వేసేవారే ఎక్కువ. డాక్టర్ ఓగిరాల వెంకట ఇందిర మాత్రం అలా కాదు. యాభై దాటాక చదువులు మొదలు పెట్టారు. 58 ఏళ్ల వయసులో భరతనాట్యం నేర్చుకుని పోటీ పడుతూ ప్రదర్శనలు ఇస్తున్నారు. అభిరుచి ఉంటే చాలు.. సాధించడానికి వయసు అడ్డు కాదంటున్న ఆవిడ ప్రస్థానాన్ని తెలుసుకుందాం..

పుట్టింది కృష్ణాజిల్లా, నందిగామ. మా నాన్న ఆదాయపన్ను అధికారిగా రాజమహేంద్ర వరంలో పనిచేశారు. దీంతో నా చదువంతా అక్కడ, కాకినాడల్లోనే. రంగరాయ మెడికల్ కాలేజ్‌లో వైద్యవిద్య పూర్తిచేసి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అక్కడ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందిస్తున్నా. చిన్నప్పుడు శాస్త్రీయ నృత్యం కొన్నాళ్లు నేర్చుకున్నా. కానీ చదువుకు ఇబ్బందని పక్కన పెట్టేశా. తర్వాత కొనసాగించే వీల్లేక పోయింది. కొన్నేళ్ల క్రితం నాకు ఆర్థరైటిస్‌తో నడకా కష్టమైంది. దీంతో ఫిజియోథెరపీ తప్పనిసరైంది. వ్యాయామం మనసుకీ ఆనందాన్నిస్తే మంచిదని భరతనాట్యం మీద దృష్టిపెట్టా. అప్పటికి నాకు 58 ఏళ్లు. గురువు పెదిరెడ్డ వరలక్ష్మి దగ్గర శిక్షణకు చేరా. కొద్దికాలంలోనే ప్రదర్శనలూ ప్రారంభించా. ఈ నాలుగేళ్లలో మన రెండు రాష్ట్రాల్లో 40కు పైగా ప్రదర్శనలూ ఇచ్చా.

**సమన్వయం తెలికే !...** ఇప్పుడు నాకు 62 ఏళ్లు. తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ ఆర్ఎంఓగా చేస్తున్నా. ఉండేదేమో కోరుకొండ. రోజూ ఫలానా సమయానికే, ఇన్ని గంటలు సాధన.. ఇలా నిబంధనలు పెట్టుకోను. ఎప్పుడు ఖాళీ దొరికితే అప్పుడు సాధన చేస్తుంటా. శిక్షణనీ కొన సాగిస్తున్నా. ఎక్కడికి ప్రదర్శన కోసం వెళ్లినా మావారు లక్ష్మాజీరావు నావెంట ఉండాల్సిందే. ఆయనది రాజమండ్రి. బ్యాంకు మేనేజర్‌గా చేశారు. ఈ వయసులో భలే చేస్తు న్నారిని అందరూ పొగుడుతుంటారు. అందుకున్న పురస్కారాలూ ఎన్నో! జానపద నృత్యోత్సవంలో ఎక్స్‌లెన్స్ అవార్డు, హైదరాబాద్‌లో మహా నంది నాట్య ఉత్సవాల్లో శివనంది, తిరుపతి నృత్యోత్సవంలో నాట్య మంజరి పురస్కారాలు మాత్రం ప్రత్యేకం. ఒకసారి రాజమహేంద్రవరంలో 100 గంటల నిర్విరామ నృత్యోత్సవం నిర్వహించారు. దీనిలో డ్యాన్స్ ఆగకుండా ఒకరి తర్వాత ఒకరు అందుకుంటూ కొన సాగిస్తారు. అందులో నేనో అరగంట నృత్యం చేయడం మర్చిపోలేని అనుభూతి. అప్పటికి నాకు 59 ఏళ్లు !



**వెనకబడొద్దని ...** వయసు అంటూ వెనకడుగు వేస్తాం కానీ.. అదసలు అడ్డే కాదు. మా ఇద్దరు పిల్లలూ వైద్యులే! అమ్మాయి పుట్టాక నాకు మెడిసిన్‌లో సీటొచ్చింది. కోర్సు మధ్యలో బాబు పుట్టాడు. వీళ్లను చూసుకుంటూనే చదువుకున్నా. పిల్లలిద్దరి పిజిలయ్యాక నేనూ మళ్లీ చదువు కొనసాగించా. 52 ఏళ్ల వయసులో ఎండి చేశా. 55 ఏళ్లకు ఎంబిఎ చదివా. మంచి గైనకాల జిస్ట్‌గా నాకు చుట్టుపక్కల పేరుంది. ఏదైనా కష్టమైన కేసులు వచ్చినప్పుడు దాని గురించి మా పిల్లలతోనూ చర్చిస్తుంటా. కాలంతో పరుగులు తీస్తున్న రోజులివి. వాళ్ల ఆధునిక ఆలోచనలకు తగ్గట్టుగా సాగాలంటే అందుకు తగ్గ పరిజ్ఞానం తప్పని సరి. పైగా అప్పటివరకూ వాళ్లకు నేనే మార్గదర్శి, వాళ్లతో సమానంగా సాగాలంటే నేనూ నేర్చుకుంటూనే ఉండాలి. వెనకబడిపోకూడదు అనిపించింది. అందుకోసమే ఎండి చేశా. గతంలో నేర్చుకున్నవన్నీ వైద్యాంశాలే! ఆసుపత్రి నిర్వహణ గురించి తెలుసుకోవాలనిపించి హాస్పిటల్ ఆడ్మినిస్ట్రేషన్‌లో ఎంబిఎ చేశా. భవిష్యత్తులో సొంత ఆసుపత్రి ప్రారంభించే ఆలోచనా ఉంది. కుటుంబ ప్రోత్సాహం వల్లే కోరుకున్నవన్నీ చేయగలుగుతున్నా. మా అమ్మకి 80 ఏళ్లు. నేను సర్టిస్తోంటే చాలా ఆనందిస్తుంది. ఒకే జీవితం మరి.. సాధించాలిగా ! మీరూ.. ఏదైనా చేయాలనిపిస్తే ధైర్యంగా చేసేయండి. ఎవరో ఏదో అనుకుంటారని కూర్చోవద్దు. ఎవరికైనా నేనిచ్చే సలహా ఇదే! ❑



# తక్షణ శక్తికి తాగేయండి !

కాస్త అలసటగా అనిపించినా, తలనొప్పిగా ఉన్నా ఓ కాఫీ తాగేయాలనిపిస్తుంది కదూ! ఆరోగ్యం దృష్ట్యా వ్యాయామాన్ని తప్పనిసరి చేసుకుంటున్న అమ్మాయిలెందరో! ఆ తర్వాతే ఓపికంతా ఆవిరైపోయినట్టు అనిపిస్తుంది. అలా జరగొద్దంటే వ్యాయామానికి ముందు కాఫీ తాగేయాలట!


అయితే దానికి కొన్నింటిని జోడించాలి.

**కాఫీ షేక్..** బాగా పండిన అరటి పండును తీసుకొని దానిక ఇకప్పు పాలు, స్పూను చొప్పున కోకో పౌడర్, ఆల్మండ్ బటర్, కొన్ని చుక్కల వెనీలా ఎసెన్స్ కలిపి మిక్సీ పట్టేయండి. తీపి కావాలనుకుంటే బెల్లం లేదా తేనె కలపొచ్చు. దీన్నో పెద్ద గ్లాసు తీసుకోండి. దీని ద్వారా పొటాషియం, ఫైబర్, ప్రొటీన్‌తోపాటు కావాల్సిన శక్తి అందుతుంది. చక్కెరల స్థాయిల అదుపులో ఉండటమే కాక గుండె ఆరోగ్యానికీ మేలు చేస్తుంది.

**నెయ్యి, కొబ్బరినూనె..** చిక్కని లేదా కొవ్వులేని పాలతో కాఫీ చేసుకోవాలి. దానికి స్పూను చొప్పున కొబ్బరినూనె, నెయ్యి కలిపితే సరి. ఇది శక్తిస్థాయుల్ని పడిపోకుండా చేయడమే కాదు. ఆకలినీ అదుపులో ఉంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిల్నీ అదుపు చేయగలదు. అయితే వ్యాయామం తర్వాత పోషకాలతో కూడిన అల్పాహారాన్ని తీసుకోవడం మర్చిపోవద్దు.

**చాక్లెట్‌తో...** చల్లని బ్లాక్ కాఫీకి తేనె, డార్ , చాక్లెట్ కలిపి మిక్సీ పట్టేస్తే సరి. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం. రక్తపోటును దరిచేరనీయవు. తక్షణ శక్తినీ ఇచ్చి చురుగ్గా ఉండేలానూ చేస్తాయి. డొపమైన్ విడుదలయ్యేలా చేసి, ఆనందంగానూ ఉంచుతాయి. ❑

# బాధ్యతలు నేర్పితేనే బరువు తగ్గేది..



మహిళలే ఎక్కువగా మల్టీటాస్కింగ్ చేస్తుంటారు. ఇటు ఇంట్లో, అటు ఆఫీసులో.. అన్ని పనులూ తలకెతుతకుని చేసే క్రమంలో ఎదురయ్యే ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలంటే ఈ చిట్కాలు పాటించండి.

**ప్రణాళికలో..** రోజూ ఇంట్లో, ఆఫీసులో ఏ పనులు చేయాలో ముందు తెలిసి ఉంటుంది. వాటిని ఎలా పడితే అలా కాకుండా ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయండి. దీనివల్ల సమయం ఆదా అవుతుంది. ఒత్తిడి లేకుండా పనీ పూర్తవుతుంది.

**అన్నీ మీరే వద్దు...** ఇల్లాలిగా అన్ని పనులూ సక్రమంగా జరగాలని కోరుకోవడం సహజమే. కానీ, అన్నీ మీరే చేయాలనుకోవద్దు. ఇతర కుటుంబ సభ్యులకూ కొన్ని బాధ్యతలు అప్పగించండి. ముఖ్యంగా ఎవరి వ్యక్తిగత పనులను వారే చేసుకునేలా చూసుకోండి. అప్పుడే వారికీ అలవాటవుతాయి. మీ పనీ సులవవుతుంది.

**విరామం తీసుకోండి..** పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నా, అసహనం, కోపం, చిరాకు వంటివి వేధిస్తున్నా కొంత విరామం తీసుకోండి. సేద తీరండి. ఉల్లాసం కలిగించే ప్రదేశాలకు వెళ్లండి. స్నేహితుల అనుభవాలు తెలుసుకోండి. సామాజిక మాధ్యమాల్లో ఉడే నెట్‌వర్క్‌ల్లో చేరి. తోటి వారితో అభిప్రాయాలు పంచుకోండి. ఇవన్నీ మీకు కొంత భారాన్ని తగ్గిస్తాయి. తిరిగి కొత్త ఆలోచనలతో మరింత పక్కా ప్రణాళికలతో పనులు చేపట్టండి. అప్పుడే ఒత్తిడి తగ్గుతుంది. ❑

## చెలి చిట్కా



జిడ్డు చర్మతత్వం ఉన్నవారు వేడి నీళ్లతో ముఖం కడుక్కోవడం మంచిది కాదు. చల్లటి నీటితో శుభ్రపరచుకొంటే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది. ❑

# పిల్లలకూ కావాలి వ్యాయామం !

ఈ రోజుల్లో పిల్లలు జంక్‌ఫుడ్ తీసుకోవడం ఎక్కువైంది. శారీరక శ్రమ తక్కువైంది. ఫలితంగానే ఊబకాయం. ఇది ఆత్మన్యూ నతతో పాటు అనారోగ్య సమస్యలకూ మూలం కావొచ్చు. అందుకే క్రమం తప్పక వ్యాయామం చేయాలంటున్నారు నిపుణులు.

- తీసుకున్న ఆహారానికి తగ్గ శ్రమ శరీరానికి ఉండాలి. అందుకే పిల్లల్ని రోజూ ఓ గంట కచ్చితంగా ఆడుకోనివ్వండి. ఉదయమో సాయంత్రమో ఓ గంట ఈత, తాడాట, వాలీబాల్, బాస్కెట్‌బాల్, దాగుడు మూతలు ఇలా ఒకటేమిటి ఒళ్లు అలిసేలా ఏది ఎంచుకున్నా అది చక్కని వ్యాయామమే.
- వ్యాయామం అనగానే బరువు లెత్తడమో, పరుగులు తీయడమో మాత్రమే కాదు. పిల్లలు ఎక్కువ సేపు కూర్చునే ఉండకుండా చూడండి. చిన్నారులు కాసేపు ఆడుకుంటాము అనగానే కొందరు వారి వెనకాలే పడుతూ.. పడిపోతావు, ఎగరకూ, దూకకూ అని ఆంక్షలు పెడుతుంటారు. అలా చేయొద్దు. వారిని స్వేచ్ఛగా చెమటలు పట్టే వరకూ ఆడనివ్వండి. అలానే రోజూ స్కూలు నుంచి వచ్చాక ఓ అరగంట సైకిల్ తొక్కమనండి. తాడాట ఆడించండి. ఇవన్నీ ఒత్తిడినీ తగ్గిస్తాయి. శరీరానికి వ్యాయామాన్ని అందిస్తాయి.



- పెద్దలకే కాదు.. పిల్లలకోసమూ ఇప్పుడు జిమ్‌లు వచ్చేశాయి. ఆసక్తి ఉంటే వాటిలో చేర్చొచ్చు. అలాకాక ఇంట్లోనే కసరత్తులు చేయిస్తాం అంటారా? వారి కోసం ఇండోర్ జిమ్ సెట్స్ వచ్చాయి. జిమ్నాస్టిక్ రింగ్, క్లైంబ్ లేడర్ వంటివెన్నో ఇందులో ఉన్నాయి వాటితో సరదాగానే శారీరక శ్రమ చేయించొచ్చు. సులువుగా బరువు తగ్గుతారు. అయితే, వీటితో పాటు.. ఆహార ప్రణాళిక కూడా పక్కాగా ఉండేలా చూసుకోండి. సమతులాహారం అందించాలి. అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటారు. ❑



# ఈ క్యాండిల్స్‌తో ఆహ్లాదం.. ఆరోగ్యం..

మనసుని ఆహ్లాద పరిచే సువాసనలతో, చూడచక్కని ఆకృతుల్లో ఆకట్టుకుంటాయి సుగంధ కొవ్వొత్తులు (సెంటెడ్ క్యాండిల్స్), వీటి ఉంచి వచ్చే పరిమళాలు ఆరోగ్య ప్రయోజనాల్నీ అందిస్తాయట. మరి అవేంటో చూద్దామా.

**లావెండర్ క్యాండిల్..** ఇది చక్కని సూసన మాత్రమే అందిస్తుందని అనుకుంటాం. కానీ ఈ కొవ్వొత్తుల నుంచి వచ్చే లావెండర్ పరిమళం ఒత్తిడి, కుంగుబాటు, అలసట, తలనొప్పి నుంచి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చక్కని పరిష్కారం చూపుతుందంటారు నిపుణులు. ఇందుకోసం దీన్ని వెలిగించి పడకగదిలో పెట్టుకుంటే చాలు.



**దాల్చిన చెక్క క్యాండిల్...** దాల్చిన చెక్క క్యాండిల్ నుంచి వచ్చే ఘాటైన తియ్యనైన వాస గదిని సువాసభరితం చేస్తుంది. మనసు ఉల్లాసంగా ఉండడంతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంది. దాల్చిన చెక్క వికారానికి చక్కని పరిష్కారం దీన్ని పనిచేసే ప్రదేశంలో వెలిగిస్తే ఒత్తిడి అదుపులో ఉంటుంది.



**మల్లె క్యాండిల్...** దీన్నుంచి వచ్చే సువాసన భావోద్వేగాలను అదుపులో ఉంచి, ఒత్తిడిని తగ్గిస్తుంది. శ్వాసకోశ సంబంధిత సమస్యల్ని అదుపు చేయడంలోనూ ఈ కొవ్వొత్తి ఎంతో మేలు చేస్తుంది.



**గులాబీ క్యాండిల్...** నిద్రలేమి సమస్యతో బాధపడేవారు ఈ గులాబీ సూసనల కొవ్వొత్తుల్ని వెలిగిస్తే మనసు ఆహ్లాదంగా ఉంటుంది. తలనొప్పి అదుపులోకి వస్తుంది. ❑



**పుదీనా క్యాండిల్...** ఈ కొవ్వొత్తుల్ని గదిలో అక్కడక్కడా పెట్టడం వల్ల మెదడు పనితీరు చురుగ్గా ఉంటుంది. పిల్లలు చదువుకునే చోట ఉంచితే మంచిది.



# ముక్కుపై బ్లాక్ హెడ్స్..

ముఖ సౌంద ర్యాన్ని దెబ్బతీసే సమస్యల్లో బ్లాక్ హెడ్స్ ఒకటి. ఇవి ఎక్కువగా ముక్కు మీద కనిపిస్తూ ఉంటాయి. మళ్లీ మళ్లీ వస్తూ ఆందోళన కలిగిస్తాయి. అయితే ఇంట్లో ఉండే వస్తువులతో సహజ సిద్ధంగా వీటిని తొలగించుకోవచ్చు. ఎలాగంటే

- చిటికెడు పసుపును పచ్చి పాలలో కలిపి, ముఖానికి రాసుకోండి. కాసేపటి తరువాత కడిగెయ్యండి.
- ఒక టేబుల్ స్పూన్ బేకింగ్ సోడాను రెండు టేబుల్ స్పూన్ల నీటితో కలపండి. ఆ మిశ్రమాన్ని బ్లాక్ హెడ్స్ ఉన్న చోట పూయం డి. పదిహేను నుంచి ఇరవై నిమిషాల తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేసుకోండి.
- కోడిగుడ్డు లోని తెల్ల సొనను ఒక టేబుల్ స్పూన్ తేనెలో కలపండి. దాన్ని ముఖా నికి రాసుకోండి. పూర్తిగా ఎంపిన తరువాత నీటితో కడగండి.
- ఒక టేబుల్ స్పూన్ గ్రీన్ టీ ఆకులను నీటితో కలిపి చిక్కటి ముద్దలా చెయ్యండి. దాన్ని బ్లాక్ హెడ్స్ ఉన్న ప్రదేశంలో పూసి, ఇరవై నిమిషాలు అలాగే ఉం చండి అనంతరం గోరు వచ్చెని నీటితో ముఖం కడుక్కోండి. ఇలా కొన్ని రోజులు చేస్తే బ్లాక్ హెడ్స్నుఉ పూర్తిగా తొలగించు కోడమే కాదు, మళ్లీ రాకుండా నివారించుకోవచ్చు. ❑



# మినపప్పు నేతి గారెలు



**కావలసినవి:** మినపప్పు-4 కప్పులు, పచ్చిమిర్చి-10, పచ్చికొబ్బరి తురుము-ఒక టీస్పూను, అల్లం ముద్ద- 5 టీస్పున్లు, నెయ్యి-తగినంత, దాల్చినచెక్క-రెండు, లవంగాలు-2, ఉప్పు-తగినంత, నల్ల మిరియాలు- ఒకటీస్పూను, జీలకర్ర: ఒక టేబుల్ స్పూను.

**తయారు చేయువిధానం :**

- ముందుగా మినపప్పును మూడు గంటలపాటు నీళ్లలో నానపెట్టాక, మిక్సీలో వేసి మెత్తగా చేయాలి
- మీక్సిలో నూనె మినహా మిగతా పదార్థాలన్నీ జతచేసి మెత్తగా చేసి, రుబ్బుకున్న మినప్పిండిలో వేసి బాగా కలపాలి. - స్టౌ వెలిగించి పాన్ పెట్టి తగినంత నెయ్యివేసి కాచాలి.
- గారెలు వేసే ముందు ఉప్పు జతచేయాలి
- పిండిని కొద్దికొద్దిగా తీసుకుంటూ, ప్లాస్టిక్ పేపర్‌పై గారెలుగా ఒత్తి, కాగిన నేతిలో వేసి బంగారు వర్ణం వచ్చేంతవరకు వేయించి, పేపర్ మీదకు తీసుకోవాలి. (అల్లం చట్నీతో తింటే రుచిగా ఉండమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మంచిది). ❑

# శివోహం



శివం అంటే శుభం అని అర్థం. శివుడు అంటే శుభాన్ని కలిగించేవాడు. శుభం అంటే సుఖం. శంకరుడు అంటే సుఖాన్ని కలిగించేవాడు. పాలసముద్రం నుంచి హాలాహలం ఆవిర్భవించినప్పుడు లోకాలన్నీ భయకంపితాలై హాహాకారాలు చేస్తుంటే శివుడు ఆ ఘోర విషాన్ని అరచేతిలోకి తీసుకొని ఆనందంగా తాగాడు. తనకు వెలుపల ఉన్న లోకాలకు, తనకు లోపల ఉన్న లోకాలకు ఇబ్బంది కలగకుండా దాన్ని తన కంఠ ప్రదేశంలో నిలుపుకొన్నాడు. ఇతరుల ఇబ్బందిని తొలగించడం మన పని అయినట్లయితే. మనం ఆ పనిని చేసి తీరవలసిందే. వారికి వచ్చిన ఇబ్బందిని తీర్చవలసిందే ఇదీ శివతత్వం!


శివుడు అభిషేక ప్రియుడు. భక్తిప్రపత్తులతో ఒక్క ఉద్ధరిణెడు నీళ్ల తీసుకొని 'హరహర మహాదేవ'! అంటూ శివలింగం మీద పోస్తే చాలు. ఒక్క మారేడు దళాన్ని తీసుకొని 'ఓం నమశ్శివాయ'! అంటూ శివలింగం మీద ఉంచితే చాలు-శివుడు పొంగిపోతాడు. అతగాడి కోరికలనన్నింటినీ తీరుస్తాడు. మనవద్దకు వచ్చిన వ్యక్తి ఎంత విలువైన వస్తువులను తెచ్చాడనేది కాదు. ఎంత ఆప్యాయతతో తెచ్చాడనేది ప్రధానం. మనం చూడవలసింది అర్థాన్ని కాదు. ఆత్మీయతనే. ఇదీ శివతత్వం!

శివుడు రుద్రుడు. అపరిమితమైన అగ్రహం కలవాడు. అదే శివుడు పరమ శాంతమూర్తి కూడా! శివుడి పాలనేత్రంలో భయంకరమైన అగ్ని ఉన్నది. తలమీద చల్లని వెన్నెలను కురిపించే చంద్రుడున్నాడు. మన్మథుడు తన మీద బాణంవేసిన సమయం లో శివుడు కాలాగ్ని రుద్రడ య్యాడు. తన మూడో కంటిమంటతో అతణ్ని భస్మీపటలం చేశాడు. మన్మథుడి భార్య రతి దీనంగా ప్రార్థించగానే చల్లబడ్డాడు. ఆమెకు పతిభిక్ష పెట్టారు. కోపమనేది మనిషికి చాలా సహజ మైన లక్షణం. దీర్ఘక్రోధం పనికిరాదు. ఇరుగుపొరుకు నష్టాన్ని కలిగించే క్రోధం అసలు పనికిరాదు. పశ్చాత్తాపం చెందినవారిని క్షమించే గుణం ఉండాలి. ఇదీ శివతత్వం. ❑

ఆధ్యాత్మికం

# వర్షంతో రెండో వన్డే రద్దు

## కివీస్ వర్సస్ భారత్ జట్టుకు నిరాశే



**ఆక్లాండ్:** భారత్ న్యూజిలాండ్‌జట్లమధ్య జరగాల్సిన రెండో వన్డే వర్షం కారణంగా రద్దయింది. ఎంతకూ వర్షం తగ్గకపోవడం, వర్షం మరింతపెరుగుతుండటంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు. వర్షం ప్రభావంతో మ్యాచ్‌ను కొనసాగించే అవకాశం లేకపోవడంతో ఇరుజట్ల కెప్టెన్లతో అంపైర్లు చర్చలుజరిపిన తర్వాత మ్యాచ్‌ను రద్దుచేయాలనేనిర్ణయానికి వచ్చారు. రెండో వన్డేలో వర్షం కారణంగా టాస్ కొంత ఆలశ్యం అయింది. ఆ తర్వాత న్యూజిలాండ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా భారత్ బ్యాటింగ్‌కు దిగింది. 4.5 ఓవర్ల వద్ద 22/0 పరుగులతో భారత కొనసాగుతున్న సమయంలో వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయింది. ఆ తర్వాత రెండు గంటల నిరీక్షణ తర్వాత వర్షం తగ్గడంతో మ్యాచ్‌ను 20 ఓవర్లకు కుదించి తిరిగి ప్రారంభించారు. మ్యాచ్ తిరిగి ప్రారంభమైన వెంటనే కెప్టెన్ శిఖర్‌ధావన్ మ్యాట్ హెన్రీ బౌలింగ్‌లో లాకీ ఫెర్గుసన్‌కు క్యాచ్ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. దీనితో సూర్యకుమార్‌యాదవ్ మూడోస్థానంలో బ్యాటింగ్‌కువచ్చాడు. ఓపెనర్‌శుభమన్‌గిల్‌తోకలిసి సూర్యకుమార్ మంచి భాగస్వామ్యం ఇస్తున్న క్రమంలో 12.5 ఓవర్లమధ్య మళ్లీ వర్షం మొదలయింది. ఆ తర్వాత ఎంతసేపటికీ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దుచేసారు. 12.5 ఓవర్లలో టీమిండియా 89/1 పరుగులుచేయగా శుభ్‌మన్‌గిల్ 45(42) పూర్యకుమార్ 34(25) బ్యాటింగ్‌లోరాణించారు. వర్షం తగ్గుతుందడేమోనని గంటలకొద్ది ఆటగాళ్లు, అంపైర్లు, ఫ్యాన్స్ వెయిట్‌చేసారు. వర్షం తగ్గిమ్యాచ్‌జరుగుతుందని భావిస్తే మ్యాచ్ రద్దుకావడంతో ఫ్యాన్స్ ఎంతో నిరాశచెందారు. రెండో వన్డే రద్దుకావడంతో టీమిండియా వన్డే సిరీస్ గెలిచే అవకాశాలు లేనే లేకుండాపోయాయి. తొలి వన్డేలో న్యూజిలాండ్ గెలిచి 1:0 ఆధిక్యంలో కొనసాగుతుండటంతో భారత్‌మూడో వన్డేలో గెలిచినా సిరీస్ గెలుచుకునే అవకాశం లేకుండాపోయింది. మూడో వన్డే ఈనెల 30వ తేదీన హాగ్లీ ఓవల్ స్టేడియంలోజరగనుంది. మూడో వన్డేలోనైనా టీమిండియా గెలిచి సిరీస్‌ను సమంచేయాలనిభారత ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అయితే మూడో వన్డేలో గెలిచి సిరీస్‌ను తమ సొంతంచేసుకోవాలనే ప్రయత్నాల్లో న్యూజిలాండ జట్టు ఉంది. దీనితోమూడో వన్డే ఇరుజట్లకు కీలకంగామారింది. కాగా ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలివన్డేలో ఏడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్ విజయం సాధించినసంగతి తెలిసిందే.



## డెన్మార్క్‌పై గెలిచి నాకౌట్ చేరిన ఫ్రాన్స్

**దోహా:** ఫిఫా వరల్డ్‌కప్ నాకౌట్స్‌లో అందరికంటే ముందు ఫ్రాన్స్ ప్రవేశించింది. డెన్మార్క్‌పై 2:1 తేడాతో విజయంసాధించిన డిఫెండింగ్ ఛాంపియన్ ఈ వరల్డ్‌కప్‌లో నాకౌట్స్ చేరిన తొలిజట్టుగా రికార్డు నమోదుచేసింది. గతమ్యాచ్‌లో ఆస్ట్రేలియాను 4:1తో చిత్తుచేసిన ఫ్రాన్స్ డెన్మార్క్‌తో మ్యాచ్‌లోకూడా అదేజోరు కొనసాగించింది. అయితే డెన్మార్క్ కూడా గట్టిపోటీ ఇచ్చింది. కానీ ఫ్రాన్స్ స్టార్ కిలియన్ ఎంబాపే చెలరేగి చివరిలో రెండుగోల్స్ సాధించడంతో డెన్మార్క్‌కు ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్ ఫస్టాఫ్‌లో రెండుజట్లు బంతి పొసెషన్ పంచుకున్నాయి. అయితే ఫ్రాన్స్ 13 సార్లుగోల్‌చేసేందుకు యత్నించింది. అదేసమయంలోడెన్మార్క్‌కు కేవలం రెండుసార్లుమాత్రమే గోల్‌చేసే ఛాన్స్ దక్కింది. కానీ రెండుజట్లు గోల్‌చేయలేదు. దీనితో ఫస్టాఫ్ స్కోరుబోర్డు కదల్లేదు. సెకండాఫ్‌లో ఫ్రాన్స్‌జట్టు ప్రత్యర్థిపై ఒత్తిడిపెంచే ప్రయత్నంచేసింది. చక్కని పాస్‌లతో డెన్మార్క్ గోల్‌పోస్ట్‌వరకూ చేరుకున్న ఫ్రాన్స్ ఆటగాళ్లు పలుమార్లు స్కోరుచేసేందుకు ట్రైచేసారు. చివరకు 61వ నిమిషంలో వారికి గోల్‌లభించింది. ఎంబాపే చేసిన గోల్‌తో ఫ్రాన్స్ ఆధిక్యంలోకి వచ్చింది కానీ డెన్మార్క్ వెంటనే తేరుకుంది. ఏడునిమిషాల వ్యవధిలోనే డెన్మార్క్ కూడా గోల్‌చేసి స్కోర్లు సమంచేసింది. అయితే మ్యాచ్‌మరికాసేపట్లో ముగుస్తుందనడా 86వ నిమిషంలో మరోగోల్‌చేసిన ఎంబాపే తన జట్టును గెలిపించుకున్నాడు. దీనితో ఈగ్రూప్‌నుంచి ఫ్రాన్స్‌జట్టు నేరుగా నాకౌట్‌చేరింది. డెన్మార్క్‌జట్టు తర్వాత మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై నెగ్గితే నాకౌట్స్‌చేరే ఛాన్స్ ఉంటుంది.

## అలా అయితే భారత్ వెళ్లం

### పాక్ క్రికెట్‌బోర్డు ఛైర్మన్ రమీజ్‌రజా



**కరాచి:** వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఆసియాకప్ జరుగుతోంది. ఈ టోర్నీలో టీమిండియా పాల్గొనేందుకు తమ దేశానికి రాకపోతే అదే ఏడాది భారత్‌లో జరిగే వన్డే ప్రపంచకప్‌లో తాము ఆడబోమని పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ఛైర్మన్ రమీజ్‌రాజా తేల్చి చెప్పేసాడు. అంతేకాదు పాకిస్థాన్ ఆడకపోతే ఆటోర్నీ ఇక ఎవరుచూస్తారని వ్యాఖ్యలుచేసాడు. బిలియన్ డాలర్ల ఎకానమీ కలిగిన బోర్డు ఉన్న జట్టును పాక్ నెలలవ్యవధిలోనే రెండుసార్లు ఓడించిందని రమీజ్ రజా అన్నాడు. వన్డే ప్రపంచకప్ 2023టోర్నీకి ముందే ఆసియాకప్ జరగనుంది. పాకిస్థాన్‌లో ఆసియాకప్ ఆడబోమంటూ బిసిసిఐ కార్యదర్శి జైషా కొన్నిరోజుల కిందట అన్నారు.

జైషా వ్యాఖ్యలుపాక్‌లో ప్రకంపనలు సృష్టించాయి. ఈనేపథ్యంలో భారత్‌పై కొంతకాలంగా విమర్శలుచేస్తున్న రమీజ్ తాజాగా మరోసారి ఘాటు వ్యాఖ్యలుచేసాడు. గత కొంతకాలంగా పాక్‌జట్టు క్వాలిటీక్రికెట్ ఆడుతోంది. భారత్‌ను రెండుసార్లు ఓడించామని, మానిర్ణయం చాలా కచ్చితంగా ఉంది. వాళ్లు పాక్‌కు వస్తే మేం ప్రపంచకప్ ఆడేందుకు భారత్‌కువెళతాం. వాళ్లు రాకపోతే మేంకూడా వెళ్లబోమని, పాక్ ఆడకపోతే ఆటోర్నీని ఎవరుచూస్తారని రమీజ్‌రజా అన్నాడు. రజా వ్యాఖ్యలకు భారత్ ఫ్యాన్స్ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. మేం ఆటలో దూకుడు విధానంతో ఉన్నాం మాజట్టు మంచి ప్రదర్శ ఇస్తోంది. జట్టు బాగా ఆడితేనే పాకిస్థాన్‌క్రికెట్ ఆర్థికపరిస్థితి ఇమెరుగుపడుతుంది. గతంలో నేను ఇదే విషయం చెప్పానని రమీజ్‌రజా అన్నాడు.

## బర్త్‌డేపార్టీలో ధోనీ పాండ్యాల డాన్స్!





**దుబాయ్:** టీమిండియా మాజికెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఓ బర్త్‌డేపార్టీలో సందడిచేసాడు. దుబాయ్‌లో తన స్నేహితుడి పుట్టినరోజు వేడుకకు హాజరైన ధోనీ భారత ఆటగాళ్లు హార్ధిక్ పాండ్యా, ఇషాన్‌కిషన్‌తోకలిసి డ్యాన్స్‌చేసాడు. ర్యాపర్ బాద్‌షా పాటపాడుతుంటే హార్ధిక్ పాండ్యా, కిషన్‌తోకలిసి ధోనీ స్టెప్పులు వేసాడు. ఇద్దరూ మంచి స్టైలిష్ లుక్‌లోకనిపించారు. ఈ విడియోను ధోనీ భార్య సాక్షిసింగ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేసింది. దీనితో ఈవ ఇడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌కి కెప్టెన్‌గా వ్యవహరించిన హార్ధిక్ పాండ్యాకు వన్డేసిరీస్‌కు విశ్రాంతి ఇచ్చారు. అదేవిధంగా టి20 సిరీస్‌లో భాగంగా ఉన్న కిషన్‌కు వన్డేజట్టులోకి చోటుదక్కలేదు. ఈ క్రమంలో6 నేరుగా హార్ధిక్ కిషన్‌లు నేరుగా న్యూజిలాండ్‌నుంచి దుబాయ్‌కి చేరుకున్నారు.

## బ్రెజిల్ స్టార్ నెయ్‌మార్ టోర్నీకి దూరం



**దోహా:** ఫిఫా ప్రపంచకప్‌లో ఫేవరేట్‌జట్టుగా బ్రెజిల్‌పేరు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వరుసవిజయాలతో మంచి జోరుమీదున్న ఈజట్టుకు ఖతార్‌వేదికగా జరిగే టోర్నీలోకూడా భోణీ కొట్టింది. జట్టు ఐకానిక్‌ప్లేయర్ నెయ్‌మార్ ఈ టోర్నీనుంచి తప్పుకోవాల్సి వచ్చింది. తొలిమ్యాచ్‌లో గాయం కారణంగా ఆతడు ఈ టోర్నీలో ఇప్పుడే ఆడలేడని తెలుస్తోంది. టోర్నీలో తమ తొలిమ్యాచ్‌లో సెర్బియాను ఎదుర్కొంటున్న బ్రెజిల్ 2:0తేడాతో నెగ్గింది. ఈ మ్యాచ్‌లో నెయ్‌మార్ రికార్డుస్థాయిలో తొమ్మిది ఫౌల్స్‌చేసాడు. తర్వాత నెయ్‌మార్‌ను ప్రత్యర్థి ఆటగాడు బలంగా ట్యాకిల్‌చేసాడు. దీనితో మ్యాచ్80వ నిమిషంలో గాయంతో విలవిల్లాడుతున్న ఆతనిస్థానంలో ఆంటోనీ మైదానంలోకి వచ్చాడు. ఆటముగిసేవరకూ డగౌట్‌లో కూర్చుని ఐస్‌ప్యాక్‌తో చికిత్సచేయించుకున్న నెయ్‌మార్ తమ జట్టుగెలిచిన తర్వాత లోపలికి వెళ్లిపోయాడు. టెస్టుల తర్వాత ఫిజియో విభాగం హోటల్‌లోనే మరికొంత చికిత్స అందించింది. ఆమ్యాచ్‌లో రెండుగోల్స్‌చేసి నెయ్‌మార్ నొప్పినిభరిస్తూ జట్టుకోసం ఆడాడు. రెండోగోల్ సమయానికి ఆతనికాలు విపరీతంగా నొప్పిపెట్టింద.ఇ అయినా మైదానంలోనే ఉండి జట్టుకు విజయాన్ని తెచ్చాడని బ్రెజిల్‌కోచ్ టైట్ వెల్లడించాడు. జట్టుకు దూరం అయినా నాకౌట్‌మ్యాచ్‌ల సమయానికి మళ్లీ తన జట్టుతోకలిసే అవకాశం ఉంది. స్విట్జర్లాండ్, కామెరూన్‌దేశాలతో జరిగేమ్యాచ్‌లకు నెయ్‌మార్ అందుబాటులో ఉండడు. ఆ తర్వాత నాకౌట్ దశలో మళ్లీ జట్టుతోకలుస్తాడని టీమ్‌మేనేజ్‌మెంట్ చెపుతోంది.

# ఈ ఆరు స్టార్టప్‌లతో ఇన్వెస్టర్లకు నష్టాలే !

**ముంబై, నవంబరు 27:** స్టార్టప్‌లు ఇన్వెస్టర్లకు నష్టాలే మిగులుస్తున్నాయి. ఒకటో అరో అంటే తట్టుకోవచ్చు. కానీ సగానికిపైగా సంపదను కరిగించేస్తున్నాయి. యేడాదిగా మార్కెట్లోకి వచ్చిన కొత్త ఐపిఒల ఓవర్ హైప్ లిస్టింగ్ పెట్టుబడిదారులను నిలువునా ముంచేశాయి. ఓ



కంపెనీ పెట్టాలి. వినియోగదారులను ఆకట్టుకునేలా ఆఫర్లు ఉంచాలి. ప్రజల్లోకి ఆ కంపెనీ పేరు తీసుకెళ్లి, ఇక్కడ చాలా తక్కువ ధరల్లోనే దొరుకుతాయన్న నమ్మకాన్ని కలుగచేయాలి. అప్పటికే కంపెనీ చాలా కష్టాల్లో ఉంటుంది. కానీ కంపెనీ బ్రాండ్ విలువ మాత్రం భారీగా ఉంటుంది. ఇలాంటి సమయంలో తమ కంపెనీనీ మార్కెట్లో లిస్టింగ్ చేయాలి. వేల నుంచి లక్షల కోట్ల బ్రాండింగ్ చూపించి ఇన్వెస్టర్లను ఊరించి, కంపెనీ విలువను అమాంతం పెంచేసి మార్కెట్లోకి దించాలి. ఇదే సమయంలో చిన్న తరహా ఇన్వెస్టర్లు దీనికి ఆకర్షితులై తమ సంపాదన, సేవింగ్స్, అవసరమైతే అప్పు తీసుకుని అయినా, అందులో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఈ ఆరు కంపెనీలు ఒక్క యేడాదిలోనే రెండు లక్షల కోట్ల రూపాయల ఇన్వెస్టర్ల సొమ్మును ఆవిరి చేశాయి. నైకా, డెల్హీవరీ, పేటిఎం, పాలసీ బజార్, జొమాటో, కార్‌ట్రేడ్ టెక్ కంపెనీల ఇన్వెస్టర్లు ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు. 30 నుంచి 70శాతం వరకు నష్టాల బాటపట్టాయి. ఈ ఆరు సంస్థలు చిన్న కంపెనీలేం కాదు, ముఖ్యంగా పేటిఎం గురించి వినని వారుండరు. ఆ యాప్‌ని వాడేవారు కోట్లలోనే ఉన్నారు. అయినాగానీ సంస్థకి అత్యంత దారుణంగా నష్టాలొచ్చాయి. పేటిఎం మాతృ సంస్థ వన్-97 కమ్యూనికేషన్స్ పబ్లిక్ ఇష్యూ 2021 నవంబరు 8-10 తేదీల్లో జరిగింది. అదే నెల 18న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదైంది. 2,150 రూపాయల బంపర్ ధరకు మార్కెట్లో లాంచ్ చేశారు. సరిగ్గా యేడాది తిరిగే సరికి పేటిఎం విలువ కేవలం 450 రూపాయలు. షేర్ ధర 75శాతం పడిపోయి అక్షరాలా 66వేల కోట్ల రూపాయలు ఆవిరయ్యాయి. పేటిఎంలో పెట్టుబడి పెట్టిన జపాన్‌కు చెందిన సాఫ్ట్ బ్యాంకు గ్రూప్ ఈ నెల మొదట్లో తన షేర్లలో కొంతభాగాన్ని అమ్మేసింది. దీంతో పేటిఎం విలువ పడుతూ వచ్చింది. ఈనెలలోనే 30శాతం క్షీణించింది. బిలియన్ డాలర్ల మార్కెట్ కేపిటలైజేషన్ కేటగిరీలో పేటిఎం భారత దేశ చరిత్రలోనే అత్యంత దారుణంగా పతనమైన స్టాక్‌గా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా రెండో స్థానంలో నిలిచింది. స్పెయిన్‌కు చెందిన బ్యాంకియా యేడాదిలోనే 82 శాతం క్షీణిస్తే, పేటిఎం 75శాతంతో రెండోస్థానంలో ఉంది. ఇదే బాటలో నైకా కూడా నిలిచింది. ఇ-కామర్స్ సంస్థగా ఉన్న నైకా, కేవలం మహిళల సౌందర్య ఉత్పత్తుల మీద ఆధారపడి మార్కెట్లోకి అడుగు పెట్టింది. యేడాదిలోనే 50శాతం పడిపోయి 50వేల కోట్ల రూపాయలు నష్టపోయింది. ఇక కొరియర్ డెలివరీ సంస్థ డెల్హివరి పరిస్థితి కూడా అంతే అయింది. ఆరు నెలల్లోనే 30శాతం పడిపోయి 12వేల కోట్ల నష్టాల్లోకి వెళ్లింది. పాలసీ బజార్ 70 శాతం క్షీణించింది. ఇక జొమాటో పరిస్థితి కూడా అలాగే ఉంది. 40-50శాతం పడడంతో ఇన్వెస్టర్లు 40వేల కోట్లు నష్టపోయి లబోదిబోమంటున్నారు. అటు కార్‌ట్రేడ్ టెక్ కూడా 66శాతం పడి 4500 కోట్లు ఆవిరయ్యాయి. ఆరు కంపెనీలు 2,12,568 కోట్ల నష్టాన్ని ఇన్వెస్టర్లకు మిగిల్చాయి. అటు షేర్ మార్కెట్ ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుతున్నా, ఈ సంస్థలు మాత్రం నష్టాల్లోనే కొనసాగుతున్నాయి.

## మహీంద్రా నుంచి కొత్త స్మాల్‌కాప్ ఫండ్

**ముంబై, నవంబరు 27:** మహీంద్రా మ్యానులైఫ్ మ్యూచువల్ ఫండ్ మహీంద్రా మాన్యులైఫ్ స్మాల్ క్యాప్ ఫండ్‌ను ప్రారంభించింది. ఈ ఫండ్ ప్రధానంగా స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్. స్మాల్‌క్యాప్ కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సాధనాల్లో కనీసం 65శాతం పెట్టుబడి పెడుతుంది. ఈ ఫండ్‌ను మేనేజర్లుగా అభినవ్ ఖండేల్వాల్, మనీష్ లోధా ఉన్నారు. స్మాల్ క్యాప్ కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీలలో ప్రధానంగా దీర్ఘకాల పెట్టుబడిని పెట్టాలనుకునే వారికి ఈ ఫండ్ అనుకూలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు స్మాల్‌క్యాప్ ఫండ్‌లు అనువైన ఎంపికగా ఉంటాయని చెప్పారు. తమ డైవర్సిఫైడ్ ఫండ్ శ్రేణిలో ఈ కంపెనీలను చూడడంలో మా గత ట్రాక్ రికార్డ్‌ను బట్టి, ఈ ఉత్పత్తిని మార్కెట్లోకి తీసుకురావ డానికి ఇదే సరైన సమయం అని మేము భావిస్తున్నామని మహీంద్రా మాన్యులైఫ్ మ్యూచువల్ ఫండ్ ఎండి అండ్ సిఇఒ అన్నారు. భారత దేశం పరిమాణం పరంగా 7వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థకు ఎగబాకుతున్నందున భారతీయ ఆర్థిక వ్యవస్థలో పాల్గొనడానికి ఇదే సరైన అవకాశమని తెలిపారు. ఈ ఆర్థిక వ్యవస్థ అనేక చిన్న క్యాప్ కంపెనీలు భవిష్యత్తులో మిడ్ క్యాప్ కంపెనీలుగా ఎదగడానికి అవకాశాలను అందిస్తుందన్నారు. సెగ్మెంట్‌గా స్మాల్‌క్యాప్స్ కూడా సెక్టార్ కేటాయింపులో విస్తృత ఎంపికను అనుమతిస్తుందని చెప్పారు. ఈ ఎన్ఎఫ్ఒ ఈ నెల 21న ప్రారంభమైంది. డిసెంబర్ 5న ముగుస్తుంది. డిసెంబర్ 14 నుంచి సాధారణ పెట్టుబడి పెట్టొచ్చు. ఎన్ఎఫ్ఒ కాలంలో ఫండ్ ఎన్ఎవి యూనిట్‌కు రూ.10 ఉంటుంది. ఈ ఫండ్‌లో కనీస మొత్తం వెయ్యి రూపాయలు పెట్టుబడి పెట్టొచ్చు.




## వాణిజ్యం

## కనుమరుగవుతున్న రూపాయి, అర్ధ రూపాయి నాణేలు

**న్యూఢిల్లీ, నవంబరు 27:** మీ దగ్గర పాత రూపాయి, అర్ధ రూపాయి నాణేలు ఉంటే, అవి కాపర్ నికెల్ కాయిన్లు అయితే, ఇక మీదట వ్యవస్థలో కనిపించవు. కొన్ని రకాల కాయిన్లను తిరిగి ఇష్యూ చేయడం లేదంటూ ఐసిఐసిఐ బ్యాంకు ఢిల్లీ శాఖ ఒకటి నోటీసు బోర్డులో పెట్టింది. అంటే ఈ కాయిన్లను కస్టమర్లు డిపాజిట్ చేయొచ్చు. కానీ వాటిని బ్యాంకు తిరిగి మరొకరికి ఇవ్వదు. బ్యాంకు శాఖల నుంచి ఈ కాయిన్లను ఆర్‌బిఐ వెనక్కి తీసుకుంటోంది. అలా అని ఈ కాయిన్లు చెల్లవేమోనన్న భయం అక్కర్లేదు. వీటికున్న చట్టబద్ధతను ఆర్‌బిఐ రద్దు చేయలేదు. 1990, 2000 సంవత్సరాల కాలంలో వ్యవస్థలోకి విడుదల చేసిన కాయిన్లను ఇప్పుడు క్రమంగా ఆర్‌బిఐ వెనక్కి తీసుకుంటోంది. కాప్ నికెల్‌తో చేసిన రూపాయి, 50 పైసలు, 25 పైసలు, స్టెయిన్ లెస్ స్టీల్‌తో చేసిన 10 పైసలకాయిన్లు బ్యాంకులకు చేరగానే, వాటిని ఆర్‌బిఐకి డిపాజిట్ చేస్తున్నాయి. అలాగే అల్యూమినియం కంచుతో తయారు చేసిన 10 పైసలు, అల్యూమినియం 20 పైసలు, అల్యూమినియం 10 పైసలు, అల్యూమినియం 5 పైసల కాయిన్లను కూడా వెనక్కి తీసుకుంటున్నారు. 25 పైసలు, అంతకు లోపు విలువతో కూడిన అన్ని రకాల కాయిన్లను వ్యవస్థ నుంచి వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం లోగడే నిర్ణయించింది.



ఒక్కసారి ఈ కాయిన్లు మొత్తం వెనక్కి వచ్చిన తర్వాత వాటి చట్టబద్ధతను రద్దు చేయనుంది.

## సౌత్ కొరియాలో సెల్ఫ్ డ్రైవింగ్ బస్సు..

**సియోల్, నవంబరు 27:** ఆటో మొబైల్ రంగంలో అద్భుతం ఆవిష్కృతం అయ్యింది. డ్రైవర్ లేని బస్సును దక్షిణ కొరియా ఆవిష్కరించింది. ఆధునిక ప్రపంచంలో ఏదైనా సాధ్యమేనని రుజువు చేస్తోంది దక్షిణ కొరియాకి చెందిన ఈ సెల్ఫ్ డ్రైవింగ్ బస్సు. నిర్ధారిత రూట్‌లో ఈ బస్సుని రెండు రోజుల క్రితమే ఆవిష్కరించారు. బొమ్మ బస్సులా కనిపించే ఈ సెల్ఫ్ డ్రైవింగ్ బస్సు సాధారణ బస్సుల కన్నా ప్రత్యేకంగా ఉంటుంది. డ్రైవర్‌తో పనిలేకుండా తన గమ్యస్థానానికి సేఫ్‌గా చేరుకుంటుంది. ఈ బస్సు కొనలు రౌండ్‌గా ఉండి, పెద్ద పెద్ద విండోస్‌తో ప్రత్యేకంగా ఉంటుంది. ఆటోమొబైల్ దిగ్గజ సంస్థ హుండై కంపెనీ తయారు చేసిన ఈ సెల్ఫ్ డ్రైవింగ్ బస్సు భవిష్యత్తు రవాణా అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. టెక్నాలజీని అత్యంత తక్కువ ధరకు అట్టడుగు వర్గాలకు చేరువ చేయడమే ఈ బస్సు లక్ష్యమని అంటోంది తయారీ కంపెనీ. ప్రస్తుతానికి 3.4 కిలోమీటర్ల దూరం ఈ డ్రైవర్‌లేని బస్సులో ప్రయాణించొచ్చు. దక్షిణ కొరియాలోని సియోల్ డౌన్ టౌన్‌కి 3.4 కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు 20 నిమిషాల సమయం పడుతుంది. భవిష్యత్తులో ట్రక్‌లు, ఇతర వాహనాలను కూడా డ్రైవర్ రహితంగా తయారు చేయాలని భావిస్తోంది ఈ కంపెనీ.



## పోస్టాఫీసుల్లో గ్రామీణ జీవిత బీమా

**ముంబై, నవంబరు 27:** రిస్క్ లేకుండా పొదుపు చేసేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అలాంటి వారి కోసం ఇప్పుడు తపాలా శాఖ గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది. కరోనా తర్వాత ఇన్సూరెన్స్ చాలా మంది ప్రారంభిస్తున్నారు. అయితే తక్కువ ఖర్చులో గ్రామీణులకు అందుబాటులో ఉన్న పోస్టల్ స్కీమ్ సమాచారాన్ని చూద్దాం. ఇందులో రోజుకు కేవలం రూ.95 చెల్లింపుతో ఏకంగా రూ.14 లక్షలను పొందవచ్చు. ఇదొక మనీ బ్యాక్ ప్లాన్ కావడం విశేషం. అందుకే గ్రామీణ ప్రజల్లో ఇది మంచి ఆదరణ పొందుతోంది. ఈ స్కీమ్ ద్వారా మహిళలు ఆర్థిక సహాయం పొందవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు మాత్రమే ఈ పథకంలో పెట్టుబడి పెట్టేందుకు అర్హులు. ఎలాంటి ఇన్సూరెన్స్ స్కీమ్స్ కింద కవరేజ్ పొందని వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. పైగా ప్రజల సొమ్ముకు ప్రభుత్వ హామీ ఉన్నందున్న ఈ పథకంలో పెట్టుబడులు పెట్టడం పూర్తిగా సురక్షితమైనది. స్కీమ్‌లోని అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే పాలసీదారులు మెచ్యూరిటీకి ముందుగా మరణిస్తే నామినీకి హామీ మొత్తం చెల్లించబడుతుంది. ఈ స్కీమ్ కింద పెట్టుబడి పెట్టడానికి 19 నుంచి 40యేళ్ల మధ్య వయస్కులు అర్హులు. ఎవరైనా పాలసీదారు 15యేళ్ల టర్మ్‌తో పాలసీ తీసుకున్నట్లయితే, వారు 6, 9, 12యేళ్ల పాలసీ టర్మ్‌లో 20శాతం చొప్పున డబ్బు తిరిగి పొందుతారు. మిగిలిన 40శాతం డబ్బులు మెచ్యూరిటీ సమయంలో పాలసీదారులు అందుకుంటారు. అదే 20యేళ్ల కాల పరిమితితో పాలసీ తీసుకుంటే, 8, 12, 16యేళ్లలో పాలసీ డబ్బులు 20శాతం, మిగతా 40శాతం డబ్బులు మెచ్యూరిటీ సమయంలో అందుకుంటారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.